APTEL/25/A4660

# ఆంధ్ర జననాడు

తెలుగు దినపత్రిక


ఆంధ్ర జననాడు

ఆంధ్రప్రదేశ్ ,తెలంగాణ తెలుగు రాష్ట్రాలలో జిల్లాల వారీగా,
మండలాల వారిగా విలేఖర్లుగా పని చేయడానికి
అనుభవం కలిగిన లేక కొత్తగా ఆసక్తి కలిగిన వారు

సంప్రదించండి

89195 17176



సంపుటి :01 సంచిక : 118 ఎడిటర్ : ఎం. ఎ. నవీన్ కుమార్ పేజిలు : 08, వెల. 1రూ/ బుధవారం-06 - మే - 2026


## ఏపీకి 'క్యారియర్' కిక్.. రూ.1000 కోట్లతో ఏసీల తయారీ ప్లాంట్




ఏపీకి మరో భారీ విదేశీ పెట్టుబడి

శ్రీసిటీలో ఏసీల తయారీ ప్లాంట్ ఏర్పాటు చేయనున్న క్యారియర్


రూ.1000 కోట్ల పెట్టుబడితో పరిశ్రమ.. 3000 మందికి ఉపాధి

రేపు పరిశ్రమకు శంకుస్థాపన చేయనున్న మంత్రి నారా లోకేశ్

మూడు దశల్లో 2028 నాటికి పూర్తికానున్న ప్రాజెక్ట్

అమరావతి : ఏపీ పారిశ్రామిక రంగంలో మరో కీలక ముందడుగు పడింది. ప్రపంచ ప్రఖ్యాత ఎయిర్ కండిషనర్ (ఏసీ) తయారీ దిగ్గజం 'క్యారియర్' రాష్ట్రంలో భారీ పెట్టుబడి పెట్టేందుకు సిద్ధమైంది. తిరుపతి జిల్లా శ్రీసిటీలో రూ.1000 కోట్ల వ్యయంతో అత్యాధునిక తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేయనుంది. ఈ పరిశ్రమకు రాష్ట్ర ఐటీ, మిగతా..2లో

## అధిక వేడి, ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న తెలంగాణ ప్రజలకు కాస్త ఊరట



క్యుములోనింబస్ మేఘాల ప్రభావంతో ఒక డిగ్రీ మేర తగ్గిన ఉష్ణోగ్రతలు

రెండు మూడు రోజుల్లో మూడు డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు తగ్గే అవకాశం

పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి వర్షాలు

హైదరాబాద్: తెలంగాణలో అధిక ఉష్ణోగ్రతలతో ప్రజలు అల్లాడుతున్నారు. సాయంత్రం దాకా ఎండ, ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఉదయం ఏడు గంటలకే ఎండ తీక్షణంగా కాస్తోంది. కాగా, క్యాములోనింబస్ మేఘాల ప్రభావంతో తెలంగాణలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు ఒక డిగ్రీ మేర తగ్గాయి. రానున్న రెండు మూడు రోజుల్లో ఉష్ణోగ్రతలు రెండు నుంచి మూడు డిగ్రీలు తగ్గే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఈ నెల 8వ తేదీ నుంచి మళ్లీ క్రమంగా ఉష్ణోగ్రతలు పెరగనున్నట్లు తెలిపారు. ఈరోజు, రేపు, ఎల్లుండి క్యుములోనింబస్ మేఘాల ప్రభావంతో ఉరుములు, మెరుపులతో కూడిన మిగతా..2లో

## ఏపీని గ్లోబల్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నామని మంత్రి లోకేష్



- శ్రీసిటీలో క్యారియర్ సంస్థ చిల్లర్ తయారీ ప్లాంట్‌కు బుధవారం శంకుస్థాపన
- డేటా సెంటర్లకు ఆతిథ్యం ఇవ్వడమే కాక, వాటిని నడిపించే శక్తిగా ఏపీ మారుతుందని స్పష్టం
- గూగుల్, రిలయన్స్ వంటి సంస్థల భారీ పెట్టుబడులతో ఏపీ దూసుకెళ్తోందని వెల్లడి
- దిగుమతులు తగ్గించి, ఎగుమతులు పెంచడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్న లోకేష్

## విశాఖ కేంద్రంగా కొత్త రైల్వేజోన్

# ప్రజల చిరకాల స్వప్నం నెరవేరింది

- విశాఖ రైల్వే జోన్ గెజిట్ విడుదలపై ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం
- ఏపీ విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించి గెజిట్ విడుదల చేసిన ప్రధాని మోదీ, రైల్వేమంత్రి అశ్వినీ వైష్ణవ్ కు సీఎం ధన్యవాదాలు



అమరావతి : సాగర తీర నగరమైన విశాఖ కేంద్రంగా కొత్త రైల్వేజోన్ ఏర్పాటు చేస్తూ కేంద్రం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయడంపై హర్షాతిరేకాలు వ్యక్త మవుతున్నాయి. ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఈ నిర్ణయం ఎంతో దోహదం చేస్తుందని నేతలు సంబరపడుతున్నారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడి తమ బిడ్డల భవిష్యత్ బాగుంటుందని స్థానిక ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. విశాఖ కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటు చేస్తూ కేంద్రం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. మిగతా..2లో

## శస్త్రచికిత్స తర్వాత తొలిసారి

# బయటకొచ్చిన పవన్ కల్యాణ్

- ★ దివంగత మాజీ సీఎం నాదెండ్ల భాస్కరరావుకు నివాళి
- ★ హైదరాబాద్‌లో నాదెండ్ల చిత్రపటానికి పుష్పాంజలి
- ★ మంత్రి నాదెండ్ల మనోహర్, కుటుంబ సభ్యులకు పరామర్శ
- ★ గత నెలలో అనారోగ్యం కారణంగా రాలేకపోయిన పవన్



అమరావతి : ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, శస్త్రచికిత్స అనంతరం పూర్తిస్థాయిలో కోలుకున్నాక తొలిసారిగా మంగళవారం బయటకు వచ్చారు. ఇటీవల దివంగతులైన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కరరావుకు ఆయన నివాళులర్పించారు. హైదరాబాద్‌లోని నాదెండ్ల నివాసానికి వెళ్లిన పవన్, భాస్కరరావు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. గత నెల 22న నాదెండ్ల భాస్కరరావు కన్నుమూసిన సంగతి తెలిసిందే. మిగతా..2లో

## బంగాల్ పరిశీలకుడిగా అమిత్‌షా

# అసోంకు జేపీ నడ్డా



- శాసనసభాపక్ష నేతల ఎన్నికపై బీజేపీ అధిష్ఠానం దృష్టి సారింపు
- అసోం పరిశీలకుడిగా కేంద్రమంత్రి జేపీ నడ్డా
- సహపరిశీలకుడిగా హరియాణా ముఖ్యమంత్రి నాయబ్ సింగ్ సైనీ

ఢిల్లి : బంగాల్, అసోం, పుదుచ్చేరిలో విజయం సాధించటంతో శాసనసభాపక్ష నేతల ఎన్నికపై

## సీఎం పదవికి రాజీనామా

# చేసే ప్రసక్తే లేదు

### మమత సంచలన కామెంట్స్

- మేం ఓడిపోలేదు- మా గెలుపును దొంగలించారు
- అధికారం లేకపోయినా పోరాటం చేస్తాం
- కేంద్రబలగాలు ఈసీతో కుమ్మక్కయ్యాయి- ఇంత దారుణంగా నిర్వహించిన ఎన్నికలను ఎప్పుడూ చూడలేదు- మమతాబెనర్జీ




ఢిల్లి : బంగాల్ ఎన్నికల నిర్వహణపై ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఘాటు విమర్శలు చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో తాము ప్రజా తీర్పు వల్ల ఓడిపోలేదని, కుట్రతో పరాజయం పాలైనట్లు పేర్కొన్నారు. అందుకే తాను ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసే ప్రసక్తేలేదని ఆమె తేల్చి చెప్పారు. బంగాల్ ఎన్నికల ఫలితాల తర్వాత తనకు సంఘీభావం తెలిపేందుకు కాంగ్రెస్ అధినేత్రి సోనియా, అగ్రనేత రాహుల్ గాంధీ ఫోన్ చేశారని

## అంగ, బంగ, కళింగ' కల నిజమైన వేళ

# తూర్పు తీరం బీజేపీ వశం

- 'అంగ, బంగ, కళింగ'లలో కమలదళం పాగా
- 2024లోనే ఒడిశా అధికార పీఠంపైకి బీజేపీ
- 2026 ఏప్రిల్ 15నే తొలిసారిగా బిహార్ సీఎం సీటు కైవసం




ఢిల్లి : కేంద్ర హోం మంత్రి అమిత్ షా చెప్పినట్టే ఈ అసెంబ్లీ ఎన్నికల్లో రాజకీయ సునామీ వచ్చింది. 2026 ఏప్రిల్ 24న ఆయన చెప్పిన విధంగానే భారతదేశ తూర్పు తీరం బీజేపీ వశమైంది. 'అంగ, బంగ, కళింగ'లలో అధికారాన్ని కైవసం చేసుకోవాలనే కమలదళం కల ఎట్టకేలకు నిజమైంది. ప్రాచీన అంగ రాజ్యంలో తూర్పు బిహార్‌తో పాటు బంగాల్‌లోని కొన్ని ప్రాంతాలు ఉండేవి. ఇక బంగ రాజ్యంలో ఆనాటి యావత్ బంగాల్ ప్రాంతం ఉండేది. కళింగ రాజ్యంలో ఒడిశాతో పాటు ఆంధ్రప్రదేశ్‌లోని ఈశాన్య ప్రాంతాలు, ఛత్తీస్‌గఢ్‌లోని దక్షిణ ప్రాంతాలు ఉండేవి. తొలిసారిగా 2024లో ఒడిశా అధికార పీఠాన్ని బీజేపీ కైవసం చేసుకుంది.

## కాళేశ్వరంపై సీబీఐ విచారణ ఎందుకు ఆలస్యం అవుతుందో చెప్పాలి



- కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంలో అవినీతిపై సీబీఐ విచారణ ఎందుకు ఆలస్యం అవుతుందో సమాధానం చెప్పాలని
- తెలంగాణకు చెందిన కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డిలను టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ డిమాండ్ చేశారు.

హైదరాబాద్, మే 05: కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంలో అవినీతిపై సీబీఐ విచారణ ఎందుకు ఆలస్యం అవుతుందో సమాధానం చెప్పాలని తెలంగాణకు చెందిన కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డిలను

## మూడు, నాలుగు రోజుల్లో

# రైతుల సమస్యలు పరిష్కరిస్తాం

- హనుమకొండలో రాష్ట్రస్థాయి మెగా రైతు మేళాను ప్రారంభించిన మంత్రులు
- రైతులకు ఎకరానికి రూ.12 వేలతో పాటు వ్యవసాయ పరికరాలు ఇస్తున్నామన్న పొంగులేటి
- రైతును రాజు చేసే వరకు విశ్రమించబోమని వ్యాఖ్య



హైదరాబాద్: సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రైతుల పక్షపాతి ప్రభుత్వం నడుస్తోందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. రూ.లక్ష రుణమాఫీ చేసేందుకు గత ప్రభుత్వానికి పదేళ్లు పట్టిందని ఆయన ఎద్దేవా చేశారు. వారు(బీఆర్ఎస్) రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టినా రైతులకు రూ.21 వేల కోట్లు చెల్లించామన్న ఆయన వరి వేసిన రైతులకు మద్దతు ధరతో పాటు సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇస్తున్నట్లు తెలిపారు. హనుమకొండలో ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన రాష్ట్రస్థాయి మెగా రైతు మేళాను ప్రారంభించిన సందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ, పలువురు ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. నాలుగు రోజుల్లో రైతుల సమస్యలు పరిష్కరిస్తాం : గత ప్రభుత్వ హయాంలో వరి వేస్తే ఉరి అన్నారని, తాము మాత్రం రైతును రాజు చేసే వరకు విశ్రమించబోమని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. రైతులకు ఎకరానికి రూ.12 వేలతో పాటు మిగతా..2లో

## ఢిల్లీకి వెళుతున్న రేవంత్ రెడ్డి

మెట్రో ఫేజ్-2 ప్రాజెక్టు అనుమతులపై దృష్టి సారించనున్న సీఎం

కాంగ్రెస్ పెద్దలను కలవనున్న రేవంత్

కేరళలో యూడీఎఫ్ విజయం నేపథ్యంలో రేవంత్ పర్యటనకు మరింత ప్రాధాన్యత



హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేపు ఉదయం ఢిల్లీ పర్యటనకు వెళ్లనున్నారు. ఈ పర్యటనలో ప్రధానంగా హైదరాబాద్ మెట్రో ఫేజ్-2 ప్రాజెక్టుకు అవసరమైన కేంద్ర అనుమతులపై ఆయన దృష్టి సారించనున్నట్టు సమాచారం. ఢిల్లీలో పలువురు కేంద్ర మంత్రులతో భేటీ అయి, రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన పెండింగ్ ప్రాజెక్టులు, సంక్షేమ పథకాలకు అందాల్సిన నిధులపై విజ్ఞప్తులు చేయనున్నారు. పాలనాపరమైన అంశాలతో పాటు, ఏఐసీసీ అగ్రనేతలతో కూడా ముఖ్యమంత్రి సమావేశం కాబోతున్నారు. కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ సాధించిన అఖండ విజయం ఈ పర్యటనకు మరింత ప్రాధాన్యతను చేకూర్చింది. కేరళ ఎన్నికల ప్రచారంలో రేవంత్ రెడ్డి కీలక పాత్ర పోషించి, కూటమి విజయంలో తనవంతు కృషి చేశారు. ప్రస్తుతం కేరళ ముఖ్యమంత్రి ఎవరనే ఉత్కంఠ కొనసాగుతుండగా, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ పేరు రేసులో బలంగా వినిపిస్తోంది. మిగతా..2లో

మొదటి పేజీ తరువాయి

# శస్త్రచికిత్స తర్వాత తొలిసారి బయటకొచ్చిన పవన్ కల్యాణ్

ఆ సమయంలో పవన్ కల్యాణ్ సైనస్ సమస్యకు శస్త్రచికిత్స చేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్నారు. దీంతో ఆయన అంత్యక్రియలకు హాజరుకాలేకపోయారు. అయితే, వార్త తెలిసిన వెంటనే భాస్కరరావు కుమారుడు, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌కు ఫోన్‌లో పరామర్శించారు. తాజాగా ఆరోగ్యం కుదుటపడటంతో వైద్యుల సూచన మేరకు మంగళవారం ఆయన నేరుగా సహచర మంత్రి నాదెండ్ల మనోహర్‌ను, ఆయన కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి ధైర్యం చెప్పారు. చాలా రోజుల తర్వాత పవన్ కల్యాణ్ మళ్లీ సాధారణ స్థితిలో కనిపించడంతో జనసేన కార్యకర్తలు, ఆయన అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# మూడు, నాలుగు రోజుల్లో రైతుల సమస్యలు పరిష్కరిస్తాం

వ్యవసాయ పరికరాలు ఇస్తూ, కేంద్ర ప్రభుత్వ మ్యాచింగ్ గ్రాంటుకు రూ.1200 కోట్లు చెల్లిస్తున్నామన్నారు. మూడు, నాలుగు రోజుల్లో రైతుల సమస్యలు పరిష్కరిస్తామని, ఆ బాధ్యత ఇన్‌ఛార్జ్ మంత్రులు తీసుకుంటారని తెలిపారు. " సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతుల పక్షపాతంగా పనిచేస్తున్న సంగతి మీకు తెలియంది కాదు. ఆనాటి ప్రభుత్వం ఏవైతే అరకొర పనులు చేస్తే వాటన్నింటిని కొనసాగిస్తునే ఉన్నాం. గత ప్రభుత్వ హయాంలో లక్ష రూపాయల రుణమాఫీ చేయడానికి పదేళ్లు పడితే ఈ ప్రజాప్రభుత్వంలో రైతులకు ఇచ్చిన మాట ప్రకారం 25 లక్షల రైతన్నలకు రూ.21 వేల కోట్లు ప్రభుత్వం వచ్చిన తొమ్మిది నెలల్లోనే మాఫీ చేశాం" -పొంగులేటి శ్రీనివాస రెడ్డి, రెవెన్యూశాఖ మంత్రి ధాన్యం కొనుగోళ్లలో జాప్యంపై రైతన్నల ఆగ్రహం : ధాన్యం కొనుగోలులో జాప్యం చేస్తూ ప్రభుత్వం రైతులను అరిగోసలు పెడుతుందని కేంద్ర హోంశాఖ సహాయ శాఖ మంత్రి బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రాలు ప్రారంభమై నెల రోజులు గడుస్తున్నా తూకాలు వేయడం లేదని మండిపడ్డారు. కరీంనగర్ జిల్లా ఖాజీపూర్ వద్ద కొనుగోలు కేంద్రానికి వెళ్లిన బండి సంజయ్ రైతుల బాధలను అడిగి తెలుసుకున్నారు. 90 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు వస్తే ఇప్పటివరకు 15 లక్షల మెట్రిక్ టన్నులే కొన్నారని తెలిపారు. తాలు, తరుగు, తేమ పేరుతో రైతులను అడ్డగోలుగా దోచుకుంటున్నారని ధ్వజమెత్తారు. కల్లాల్లో వడ్లు పోసి కళ్లల్లో ఒత్తులేసుకొని చూస్తున్న రైతుల గోడును పట్టించుకొని కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. సిద్ధిపేట జిల్లాలో రైతుల ధర్నా : సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండలం పెద్దచెప్యాల కూడలిలో ధాన్యం కొనుగోలు చేయడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని రైతులు ధర్నా చేశారు. కలెక్టర్ తీసుకుంటున్న నిర్ణయాల వల్ల అటు రైతులు, ఇటు క్షేత్రస్థాయి అధికారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి మండిపడ్డారు. కింది స్థాయి నుంచి ఉన్నత పదవికి ఎదిగిన కలెక్టర్‌కు క్షేత్రస్థాయిలో రైతులు పడుతున్న అవస్థలు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగకపోతే కర్షకులతో కలిసి కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని ప్రభాకర్ రెడ్డి హెచ్చరించారు. అధికారులకు సరైన దిశా నిర్దేశం చేయడంలో కలెక్టర్ పూర్తిగా విఫలమయ్యారని ఆయన విమర్శించారు. రైతన్నల కష్టార్జితానికి గిట్టుబాటు ధర లభించే వరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు.

# ఢిల్లీకి వెళుతున్న రేవంత్ రెడ్డి

రేవంత్ రెడ్డికి, వేణుగోపాల్‌తో ఉన్న సన్నిహిత సంబంధాల నేపథ్యంలో, ఈ ఢిల్లీ పర్యటనలో కేరళ రాజకీయ సమీకరణాలపై కూడా చర్చ జరిగే అవకాశం ఉంది.

# అధిక వేడి, ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న తెలంగాణ ప్రజలకు కాస్త ఊరట

తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించారు. ఉమ్మడి ఖమ్మం, నల్గొండ, మహబూబ్ నగర్ జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు.

# ఏపీకి 'క్యారియర్' కిక్.. రూ.1000 కోట్లతో ఏసీల తయారీ ప్లాంట్

విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ రేపు (బుధవారం) శంకుస్థాపన చేయనున్నారు. ఈ ప్లాంట్ ఏర్పాటు ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా దాదాపు 3,000 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.

## మూడు దశల్లో నిర్మాణం.. 3000 మందికి ఉపాధి

సత్యవేడు నియోజకవర్గ పరిధిలోని శ్రీసిటీ పారిశ్రామికవాడలో 39 ఎకరాల విస్తీర్ణంలో క్యారియర్ తన నూతన ప్లాంట్‌ను నిర్మించనుంది. మొత్తం రూ.1000 కోట్ల పెట్టుబడిని 2028 నాటికి మూడు దశల్లో పెట్టనుంది. దేశంలో ఏసీలతో పాటు హీటింగ్, వెంటిలేషన్, ఎయిర్ కండిషనింగ్ ఉత్పత్తులకు పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చడమే లక్ష్యంగా ఈ యూనిట్‌ను స్థాపిస్తోంది. అత్యాధునిక మౌలిక వసతులు, స్మార్ట్ తయారీ టెక్నాలజీతో ఈ ప్లాంట్‌ను తీర్చిదిద్దనున్నారు. దీనివల్ల ఉత్పత్తి సామర్థ్యం గణనీయంగా పెరగడంతో పాటు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఉత్పత్తులు ఇక్కడ తయారవుతాయి.

## భారత్‌లో కార్యకలాపాల విస్తరణ

అమెరికాకు చెందిన క్యారియర్ సంస్థకు భారత్‌లో ఐదు దశాబ్దాలకు పైగా సుదీర్ఘ అనుభవం ఉంది. ఇప్పటికే హర్యానాలోని గుర్‌గ్రామ్‌లో ఒక తయారీ యూనిట్‌తో పాటు హైదరాబాద్‌లో గ్లోబల్ సెంటర్ ఫర్ ఎక్సలెన్స్‌ను ఈ సంస్థ నిర్వహిస్తోంది. తాజాగా శ్రీసిటీలో ఏర్పాటు చేయనున్న ఈ యూనిట్, దేశంలో సంస్థ కార్యకలాపాలను మరింత విస్తరించేందుకు దోహదపడనుంది. వ్యూహాత్మకంగా శ్రీసిటీని ఎంచుకోవడం ద్వారా దక్షిణాది రాష్ట్రాల మార్కెట్‌తో పాటు ఎగుమతులకు కూడా అనుకూలంగా ఉంటుందని కంపెనీ భావిస్తోంది. ఈ భారీ పరిశ్రమ రాకతో తిరుపతి జిల్లా పారిశ్రామిక ముఖచిత్రం మరింత మారనుందని, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని నిపుణులు అంచనా వేస్తున్నారు.

# టీవీకే పార్టీ శాసనసభాపక్ష నేతగా విజయ్ ఏకగ్రీవంగా ఎన్నిక

**తమిళనాడులో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే దిశగా టీవీకే అడుగులు!**

**ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు అవకాశం ఇవ్వాలని కోరుతూ గవర్నర్‌కు విజయ్ లేఖ**

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో అతిపెద్ద పార్టీగా అవతరించిన టీవీకే పార్టీ శాసనసభాపక్ష నేతగా విజయ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. విజయ్‌ను శాసనసభాపక్ష నేతగా టీవీకే ఎమ్మెల్యేలు ఎన్నుకున్నారు. తమిళనాడులో ప్రభుత్వ ఏర్పాటుకు ఎఖ సన్నాహాలు ముమ్మరం చేసింది. ఈ మేరకు తన ఇంటి నుంచి పార్టీ కార్యాలయానికి చేరుకున్న విజయ్, ఎఖ ఎమ్మెల్యేలతో సమావేశమయ్యారు. ప్రభుత్వ ఏర్పాటుపై ఆయన శాసనసభ్యులతో చర్చించారు. ఈ నేపథ్యంలోనే విజయ్‌ను శాసనసభాపక్ష నేతగా ఎన్నుకుంటూ ఎమ్మెల్యేలు నిర్ణయం తీసుకున్నారు.

రెండు వారాల సమయం కావాలని గవర్నర్‌ను కోరిన విజయ్

మరోవైపు, తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో మ్యాజిక్ ఫిగర్‌ను అందుకోనప్పటికీ, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు అవకాశం ఇవ్వాలని కోరుతూ తమిళనాడు గవర్నర్‌కు విజయ్ లేఖ రాసినట్లు అధికారిక వర్గాలు తెలిపాయి. తమిళనాడు ఎన్నికల్లో టీవీకే అతిపెద్ద పార్టీగా అవతరించిన నేపథ్యంలో అసెంబ్లీలో తమ బలాన్ని నిరూపించుకోవడానికి రెండు వారాల సమయం కావాలని గవర్నర్‌ను విజయ్ కోరినట్లు తెలుస్తోంది. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు తమ విజయ ధ్రువీకరణ పత్రాలను పార్టీ అధినేతకు సమర్పిస్తారని, అలాగే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు అవసరమైన వ్యూహాలపై చర్చిస్తారని ఎఖ నాయకుడు నంజిల్ సంపత్ తెలిపారు. "సానుకూల ఫలితం వస్తుందన్న పూర్తి నమ్మకం నాకు ఉంది, త్వరలోనే ఒక శుభవార్తను ఆశించవచ్చు" అని అన్నారు.

## పెరంబూర్ నియోజకవర్గం వైపే విజయ్ మొగ్గు!

ఇదిలా ఉండగా పెరంబూర్, తిరుచ్చి ఈస్ట్ నియోజకవర్గాల నుంచి పోటీ చేసి రెండు స్థానాల్లోనూ విజయ్ గెలవడంతో నిబంధనల ప్రకారం ఒక సీటును వదులుకోవాల్సి ఉంటుంది. అయితే పెరంబూర్ నియోజకవర్గాన్నే విజయ్ అట్టిపెట్టుకోవాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. అటు విజయ్ ఇంటి వద్ద, టీవీకే కార్యాలయం వద్ద భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. విజయ్ కోసం పోలీసులు వీఐపీ కాన్వాయ్‌ను సిద్ధం చేశారు. పోలీసు భద్రత మధ్య విజయ్ పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు. విజయ్ అక్కడికి చేరుకోగానే ఆయనకు స్వాగతం పలకడానికి భారీ సంఖ్యలో అభిమానులు, మద్దతుదారులు గుమిగూడారు. పార్టీ ప్రధాన కార్యదర్శి ఆధవ్ అర్జున్‌తో సహా పలువురు సీనియర్ ఎఖ నాయకులు హాజరయ్యారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు పార్టీ సిద్ధాంతకర్తలకు ఎఖ అధినేత విజయ్ నివాళులు అర్పించారు. పార్టీ ప్రధాన కార్యాలయంలో పెరియార్ ఈ.వి. రామస్వామి, బి.ఆర్. అంబేద్కర్, కె. కామరాజ్, వేలు నాచియార్, అంజలై అమ్మల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. తమిళనాడులో 234 అసెంబ్లీ స్థానాలకు జరిగిన ఎన్నికల్లో డీఎంకే పార్టీ 59 సీట్లకే పరిమితమైంది. 108 స్థానాల్లో గెలుపొంది విజయ్ నేతృత్వంలోని టీవీకే అతిపెద్ద పార్టీగా అవతరించింది. అయితే, టీవీకే అతిపెద్ద పార్టీగా అవతరించినప్పటికీ ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన మెజార్టీకి ఇంకా 10 స్థానాల దూరంలోనే ఉండిపోయింది. ఈ నేపథ్యంలో ఎవరి పొత్తు తీసుకోవాలనే అంశంపై విజయ్ దృష్టి పెట్టినట్లు సమాచారం. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి కాంగ్రెస్,ూవీఖ, వామపక్ష పార్టీలు, ఎజఖ వంటి చిన్న పార్టీల మద్దతును కోరే అవకాశం ఉందని తెలుస్తోంది. కాగా, ఈ అసెంబ్లీ ఎన్నికల్లో ఎఖ 34.92 శాతం ఓట్లను సాధించగా, వీఖ స్టాలిన్ నేతృత్వంలోని అధికార ఐవీఖ 24.19 శాతం ఓట్లు సంపాదించింది. ఇక ూ×ూణవీఖ 21.21 శాతం ఓట్లను సంపాదించి 47 స్థానాల్లో విజయం సాధించింది. ఐవీఖ కూటమిలో భాగంగా పోటీ చేసిన పార్టీల్లో కాంగ్రెస్ 5 స్థానాల్లో గెలిచింది. ×ఖమీూ, వీసీకే 2, సీపీఐ 2, సీపీఎం 2, డీఎండీకే 1 సీట్లు సాధించాయి. ఎన్డీయే కూటమిలో పీఎంకే 4, ఏఎంఎంకే, భారతీయ జనతా పార్టీ (దీజీూ) ఒక్కొక్కటి 1 స్థానాన్ని గెలుచుకున్నాయి.

# విశాఖ కేంద్రంగా కొత్త రైల్వేజోన్ - ప్రజల చిరకాల స్వప్నం నెరవేరింది

మొదటి పేజీ తరువాయి

రాష్ట్ర ప్రజల చిరకాల స్వప్నం నెరవేరిందన్నారు. ఏపీ విజ్ఞప్తిని మన్నించి చరిత్రాత్మక గెజిట్ విడుదలకు సహకరించిన ప్రధాని మోదీ, రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ ఏడాది జూన్ 1 నుంచి జోన్ అధికారిక కార్యకలాపాలు ప్రారంభం అవుతాయన్నారు. ఉత్తరాంధ్ర పారిశ్రామిక వృద్ధికి దోహదం: వాల్తేరు డివిజన్ పునర్వ్యవస్థీకరణలో భాగంగా పలాస-ఇచ్ఛాపురం వంటి కీలక సెక్షన్లను విశాఖ డివిజన్‌లో విలీనం చేయడం ఉత్తరాంధ్ర రవాణా రంగ ముఖచిత్రాన్ని మారుస్తుందని అభిప్రాయపడ్డారు. నూతనంగా ఏర్పాటైన విశాఖ డివిజన్, రాయగడ డివిజన్‌ల మధ్య సమన్వయంతో రైల్వే వ్యవస్థ మరింత బలోపేతమవుతుందని వెల్లడించారు. రాష్ట్ర అభివృద్ధికి, ప్రత్యేకించి ఉత్తరాంధ్ర పారిశ్రామిక వృద్ధికి ఈ జోన్ దోహదపడుతుందని చంద్రబాబు ఆశాభావం వ్యక్తం చేశారు. విశాఖ డివిజన్ లో విలీనం: గుంతకల్లు డివిజన్ నుంచి "రాయచూర్ - వాడి సెక్షన్" సికింద్రాబాద్ డివిజన్‌కు బదిలీ అయింది. రాయగడ నుంచి కొన్ని సెక్షన్లను విశాఖ డివిజన్ లో కలుపుతూ ఉత్తర్వులు విడుదల



చేసింది. తాజా ఉత్తర్వులతో రాయగడ డివిజన్ లో ఇంతకు ముందున్న పలాస-ఇచ్ఛాపురం రైల్వే లైన్, ఇచ్ఛాపురం-దువ్వాడ-విజయనగరం లైన్ ను విశాఖ డివిజన్ లో చేరాయి. అదే విధంగా నౌపడ -పర్లాకిమిడి, బొబ్బిలి-సాలూరు లైన్ లు సింహాచలం-వడ్లపూడి, విశాఖ-జగ్గయ్యపాలెం రైల్వేలైన్లను విశాఖ డివిజన్ లో విలీనం చేశారు. కోరాపుట్-కిరండోల్ లైన్ ను విశాఖ, రాయగడ డివిజన్లకు సంయుక్తంగా కేటాయించింది. ఈ మార్పులన్నీ జూన్ 1, 2026 నుంచి అమల్లోకి వస్తాయని నోటిఫికేషన్‌లో రైల్వే బోర్డు స్పష్టం చేసింది. ఇవే గీటురాళ్లు: ఉత్తరాంధ్ర అభివృద్ధికి విశాఖ రైల్వే జోన్ గ్రోత్ ఇంజిన్‌లా మారుతుందని నేతలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. రైళ్ల సంఖ్య పెరిగి కనెక్టివిటీ మెరుగుపడుతుందని చెప్పారు. ఇచ్ఛాపురం, పలాస సెక్షన్‌ను విశాఖ డివిజన్‌కు బదిలీ చెయ్యడంలో ప్రభుత్వం చూపిన చొరవ అభినందనీయమని కొనియాడారు. ఇటీవల అమరావతికి చట్టబద్ధత, నేడు విశాఖ రైల్వే జోన్‌కు గెజిట్ వచ్చిందని టీడీపీ నేత ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. డబుల్ ఇంజిన్ సర్కార్ వేగవంతమైన పాలనకు ఇవే గీటురాళ్లని ఆయన అన్నారు. రాష్ట్రాన్ని లాజిస్టిక్స్ హబ్ చేయాలన్న సీఎం ఆలోచనకు తొలి అడుగు పడిందన్నారు. వచ్చే నెల 1 నుంచి విశాఖ రైల్వే జోన్ అమల్లోకి వస్తుందన్న ప్రత్తిపాటి ఈ జోన్‌తో పారిశ్రామిక అభివృద్ధికి మార్గం సుగమమవుతుందన్నారు. కొత్త రైల్వే జోన్ పరిధిలో 74 స్టేషన్ల ఆధునికీకరణ, 1,039 కి.మీ. మేర కొత్త లైన్ ఏర్పాటు జరుగుతుందని పేర్కొన్నారు. ప్రధాన పోర్టులు, పారిశ్రామిక హబ్‌లు కలుపుతూ రైల్వే లైన్ వస్తుందని ప్రత్తిపాటి వివరించారు. రైల్వే జోన్ గెజిట్ నోటిఫికేషన్ విడుదలపై ఉత్తరాంధ్ర ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. తమ బిడ్డలకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఏపీని గ్లోబల్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నామని మంత్రి లోకేష్

మొదటి పేజీ తరువాయి

అమరావతి : నెక్స్ట్ జనరేషన్ మాన్యుఫ్యాక్చరింగ్, డిజిటల్ మౌలిక సదుపాయాలకు ఆంధ్రప్రదేశ్‌ను గ్లోబల్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నామని రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేష్ తెలిపారు. కేవలం డేటా సెంటర్లకు ఆతిథ్యం ఇవ్వడమే కాకుండా, వాటిని నడిపించే కీలక భాగాల తయారీ కేంద్రంగా ఏపీని మార్చడమే తమ లక్ష్యమని ఆయన మంగళవారం స్పష్టం చేశారు. ఇందులో భాగంగా శ్రీసిటీలో క్యారియర్ గ్లోబల్ కార్పొరేషన్ ఏర్పాటు చేయనున్న చిల్లర్ తయారీ యూనిట్‌కు బుధవారం శంకుస్థాపన చేయనున్నట్లు మంత్రి ప్రకటించారు. "డేటా సెంటర్లకు కేవలం ఆతిథ్యం ఇవ్వడంతోనే ఏపీ సరిపెట్టుకోదు. వాటిని నడిపించే ఇంజిన్‌గా మారాలని మేము నిశ్చయించుకున్నాం. శ్రీసిటీలో క్యారియర్ ప్లాంట్ ఏర్పాటు మా ప్రయాణంలో ఒక చారిత్రాత్మక ఘట్టం" అని లోకేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శ్రీసిటీ వంటి ప్రపంచ స్థాయి పారిశ్రామిక ప్రాంతాలు, బలమైన విధానాల మద్దతుతో ఈ లక్ష్యాన్ని సాధిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ ఇప్పటికే డేటా సెంటర్ల ఏర్పాటులో దేశంలోనే కీలక గమ్యస్థానంగా ఎదుగుతోందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఇటీవల విశాఖపట్నంలో 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో గూగుల్ ఏఐ డేటా సెంటర్ హబ్‌కు శంకుస్థాపన జరిగింది. దీనికి తోడు, రిలయన్స్ ఇండస్ట్రీస్ నుంచి రూ.1.6 లక్షల కోట్ల పెట్టుబడి ప్రతిపాదనలు కూడా ఉన్నాయి. మొత్తంగా సుమారు రూ.6 లక్షల కోట్ల పెట్టుబడుల పైప్‌లైన్‌తో రాష్ట్రం ముందుకు సాగుతోంది. డేటా సెంటర్ల మౌలిక సదుపాయాల నుంచి వాటికి అవసరమైన కూలింగ్ సిస్టమ్స్, పవర్ మేనేజ్‌మెంట్ సొల్యూషన్స్, ఎలక్ట్రానిక్స్ వంటి భాగాల తయారీ వరకు పూర్తిస్థాయి వ్యవస్థను రాష్ట్రంలో నిర్మించడంపై ప్రభుత్వం దృష్టి సారించింది. తద్వారా దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించి, ఎగుమతులను ప్రోత్సహించడంతో పాటు, డేటా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ తయారీలో



భారతదేశాన్ని ప్రపంచ లీడర్‌గా నిలబెట్టాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ వ్యూహంలో భాగంగా ఇప్పటికే శ్రీసిటీ ఏసీ, కూలింగ్ తయారీ రంగంలో రూ.12,000 కోట్ల పెట్టుబడులను ఆకర్షించింది.

# కాళేశ్వరంపై సీబీఐ విచారణ ఎందుకు ఆలస్యం అవుతుందో చెప్పాలి

మొదటి పేజీ తరువాయి

టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ డిమాండ్ చేశారు. మే 10వ తేదీన ప్రధాని మోదీ తెలంగాణలో పర్యటించనున్నారని.. ఆ లోపు దీనిపై స్పష్టత ఇవ్వాలని ఆయన పేర్కొన్నారు. మంగళవారం హైదరాబాద్ గాంధీ భవన్‌లో టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ విలేకర్లతో మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో సీబీఐ దర్యాప్తుపై ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదన్నారు. దీనిపై కేంద్ర మంత్రి బండి సంజయ్ సమాధానం చెప్పాలని పేర్కొన్నారు. బండి సంజయ్ కేంద్ర మంత్రి అనే ఫీలింగే రావటం లేదని చెప్పారు. గత ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో రూ. వేల కోట్ల అవినీతికి పాల్పడిందని విమర్శించారు. అలాగే రూ. వేల కోట్ల ప్రజాధనం దుర్వినియోగం అయిందని ఆరోపించారు. గతంలో బీఆర్ఎస్ అవినీతిపై కిషన్ రెడ్డి, బండి సంజయ్ పలుమార్లు ఆరోపణలు చేశారని.. అలాగే సీబీఐ విచారణను కోరారని గుర్తు చేశారు. ఈ అంశంపై అసెంబ్లీలో చర్చ పెట్టి 8 నెలల క్రితం ఈ కేసును సీబీఐకు బదిలీ చేశామని పేర్కొన్నారు. బండి సంజయ్.. చేతిలోని తుపాకీ కాల్చకుండా కాంగ్రెస్ పార్టీని



విమర్శిస్తే లాభం ఏమిటి? అంటూ టీపీసీసీ చీఫ్ సూటిగా ప్రశ్నించారు. బండి సంజయ్ లోపాయికారీ ఒప్పందంలో ఉండి ఈ దర్యాప్తునకు అడ్డుపడుతున్నారని మండిపడ్డారు. ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ మద్దతు లేకుండానే బీజేపీకి ఓట్లు పడ్డాయా? అంటూ సందేహం వ్యక్తం చేశారు. ఎంపీ సీట్లకి కృతజ్ఞతగా 8 నెలలుగా జరగాల్సిన సీబీఐ దర్యాప్తును అడ్డుకుంటున్నారని తెలిపారు. ఈ కేసు విచారణ ఆలస్యం ఎందుకు అవుతుందో కేంద్ర మంత్రులు సమాధానం చెప్పాలని టీపీసీసీ చీఫ్ డిమాండ్ చేశారు. రైతుల విషయంలో బీజేపీ, బీఆర్ఎస్ గతంలో అన్న మాటలు ప్రజలు మర్చిపోలేదన్నారు. రైతులు, పేద ప్రజలకు లాభం చేసిన ప్రభుత్వం తమదే అని చెప్పారు. ధాన్యం కొనుగోలు చెల్లింపులు వేగంగా జరుగుతున్నాయని వివరించారు. పంటల దిగుబడులు కూడా పెరుగుతున్నాయని చెప్పారు. రాష్ట్రంలో ఎక్కడా రైతులకి ఇబ్బంది లేకుండా అన్ని చర్యలతో కాంగ్రెస్ ముందుకు పోతుందన్నారు.

## ఓట్ల చోరీ వల్లే బీజేపీ గెలిచింది..

బెంగాల్‌లో బీజేపీకి అనుకూల పరిస్థితులు లేవన్నారు. అక్కడ బీజేపీ గెలిచిందంటే.. అది ఓట్ల చోరీ వల్ల మాత్రమే అని టీపీసీసీ చీఫ్ కుండబద్దలు కొట్టారు. బెంగాల్‌లో ఓటు చోరీ జరిగిందని ఆరోపించారు. తెలంగాణలో కూడా అదే పరిస్థితి జరగొచ్చు అంటూ ఆందోళన వ్యక్తం చేశారు. ఓటు హక్కు కాపాడుకోవాలంటూ తెలంగాణ పౌరులకు ఈ సందర్భంగా టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. అయినా తెలంగాణలో అలాంటి ఆటలు సాగవు అని పేర్కొన్నారు. సర్ పేరిట ఓట్లు దొంగలించడం హేయమైన చర్యగా ఆయన అభివర్ణించారు.

# అంగ, బంగ, కళింగ' కల నిజమైన వేళ - తూర్పు తీరం బీజేపీ వశం

మొదటి పేజీ తరువాయి

2026 ఏప్రిల్ 15నే మొట్టమొదటి సారిగా బిహార్ సీఎం సీటులో తమ పార్టీ నేత (సమ్రాట్ చౌధరీ)ను కూర్చోబెట్టింది. తాజాగా బంగాల్‌లోనూ ఏకైక అతిపెద్ద పార్టీగా అవతరించిన బీజేపీ, సర్కారు ఏర్పాటుకు సిద్ధమవుతోంది. ఈ లెక్కన బీజేపీ 'అంగ, బంగ, కళింగ' మిషన్ విజయవంతమైంది. ఇంతకీ ఇదెలా సాధ్యమైంది? ఈ కథనంలో తెలుసుకుందాం.

బంగాల్ : సున్నా నుంచి 207 దాకా

బీజేపీకి పూర్వ రూపమైన భారతీయ జనసంఘ్‌కు బంగాల్‌తో విడదీయలేని సంబంధం ఉంది. బీజేపీ వ్యవస్థాపకుడు శ్యామా ప్రసాద్ ముఖర్జీ బంగాల్‌కు చెందినవారే. 1952లో జరిగిన మొదటి అసెంబ్లీ ఎన్నికల్లో జనసంఘ్ బంగాల్‌లో 9 సీట్లు గెలుచుకుంది. కానీ బీజేపీగా అవతరించిన తర్వాత అధికారం దక్కించుకోవడానికి దశాబ్దాల కాలం పట్టింది. 2011 బంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి వచ్చిన సీట్ల సంఖ్య సున్నా(0). ఆ పోల్స్‌లో మమతా బెనర్జీ నేతృత్వంలోని తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ), లెఫ్ట్ ఫ్రంట్ పాలనకు ముగింపు పలికింది. 2014 లోక్‌సభ ఎన్నికల్లో దేశవ్యాప్తంగా మోదీ వేవ్ వీచినా, ఈ రాష్ట్రంలో మాత్రం బీజేపీకి 2 లోక్‌సభ సీట్లే వచ్చాయి. 2016 బంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో తొలిసారిగా కమలదళం 3 సీట్లను కైవసం చేసుకుంది. ఇక 2021 అసెంబ్లీ పోల్స్‌లో కీలక పరిణామం జరిగింది. బీజేపీ 77 సీట్లను గెల్చుకొని రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షంగా అవతరించింది. 2024 లోక్‌సభ ఎన్నికల్లోనూ బంగాల్‌లో టీఎంసీకి 29 సీట్లు రాగా, బీజేపీకి 12 సీట్లు వచ్చాయి. తాజాగా జరిగిన 2026 అసెంబ్లీ ఎన్నికల్లో టీఎంసీ 80 సీట్లకు పరిమితం కాగా, బీజేపీ 207 సీట్లను గెల్చుకొని ప్రభంజనం సృష్టించింది.

మమతకు బీజేపీ భారీ షాక్‌లు

బంగాల్‌ను వరుసగా 15 ఏళ్ల పాటు (2011 - 2026) పాలించిన టీఎంసీకి చెక్ పెట్టడంతో పాటు ఆ పార్టీ అధినేత్రి మమతా బెనర్జీని కూడా బీజేపీ ఈసారి ఓడించింది. మమతను తన సిట్టింగ్ అసెంబ్లీ స్థానం భవానీపుర్‌లో 15,105 ఓట్ల తేడాతో బీజేపీ అభ్యర్థి సువేందు అధికారి ఓడించారు. 2021 ఎన్నికల్లోనూ నందిగ్రామ్ అసెంబ్లీ స్థానంలో మమతను సువేందు అధికారి ఓడించి సంచలనం సృష్టించారు. ఈ ఎన్నికల ఫలితాలతో పాటు భవానీపుర్ ఓటమి అనేది దీదీకి పెద్ద షాకింగ్ విషయం. ఒక్క ఓటు తేడాతోనైనా భవానీపుర్‌లో గెలిచి తీరుతానని ఎన్నికల ప్రచారం వేళ మమత విశ్వాసం వ్యక్తం చేశారు. అయితే ఏకంగా 15,105 ఓట్ల తేడాతో ఆమెకు ఓటమి ఎదురవడం గమనార్హం.

20 రోజుల క్రితమే బిహార్‌లో పాగా

బీజేపీకి పూర్వ రూపమైన భారతీయ జనసంఘ్ 1952 నుంచే బిహార్‌లో ఉనికిలో ఉంది. 1952 ఎన్నికల్లో జనసంఘ్ 11 స్థానాలను గెలుచుకుంది. 1990వ దశకం నుంచి బీజేపీ అక్కడ బలమైన రాజకీయ శక్తిగా ఎదిగింది. ముఖ్యంగా సమతా పార్టీ (తర్వాత జేడీయూ)తో కలిసి బిహార్ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించింది. 2010 అసెంబ్లీ ఎన్నికల్లో ఈ రాష్ట్రంలో బీజేపీకి 91 సీట్లు వచ్చాయి. 2015 ఎన్నికల్లో 53, 2020 పోల్స్‌లో 74 అసెంబ్లీ సీట్లకు కమలదళం పరిమితమైంది. ఇక 2025 ఎన్నికల్లో 89 సీట్లను గెల్చుకొని రాష్ట్రంలో ఏకైక అతిపెద్ద పార్టీగా బీజేపీ అవతరించింది. నీతీశ్ కుమార్‌కు చెందిన జేడీయూ పార్టీ 85 సీట్లతో రెండో స్థానంలో నిలిచింది. బిహార్‌లో అతిపెద్ద పార్టీగా బీజేపీ పలుమార్లు అవతరించినా సీఎం సీటు దాకా చేరలేకపోయింది. ఎందుకంటే రాష్ట్రంలో ప్రభుత్వ ఏర్పాటు కోసం బీజేపీకి మద్దతు ఇచ్చిన ప్రతిసారీ సీఎం సీటును నీతీశ్ కుమారే (జేడీయూ అధినేత) పొందుతూ వచ్చారు. బిహార్ రాజకీయ చరిత్రలో తొలిసారిగా 2026 ఏప్రిల్ 15నే బీజేపీకి చెందిన నాయకుడు(సమ్రాట్ చౌధరీ) ముఖ్యమంత్రి పదవిని చేపట్టారు.నీతీశ్ కుమార్ అనూహ్యంగా రాజ్యసభకు వెళ్లిపోయారు.

రెండేళ్ల క్రితమే ఒడిశా కైవసం

ఒడిశాలో బీజేపీ బలోపేతం అనేది 1990వ దశకం నుంచే మొదలైంది. తొలిసారిగా 1995 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ 9 సీట్లను గెల్చుకుంది. 2000 నుంచి 2009 సంవత్సరం వరకు బిజూ జనతా దళ్ (బీజేడీ) సారథ్యంలోని సంకీర్ణ ప్రభుత్వ భాగస్వామిగా కమలదళం వ్యవహరించింది. ఆ సమయంలో నవీన్ పట్నాయక్ ముఖ్యమంత్రిగా వ్యవహరించారు. కాలక్రమంలో బిజూ జనతా దళ్ బలహీనపడటంతో, క్షేత్రస్థాయిలో బీజేపీకి తిరుగులేకుండా పోయింది. కేంద్రం, రాష్ట్రంలో ఒకే పార్టీ ఉండటం వల్ల డబుల్ ఇంజిన్ సర్కారుతో అభివృద్ధి వేగవంతం అవుతుందనే నినాదం 2024 ఒడిశా అసెంబ్లీ ఎన్నికల్లో పనిచేసింది. దీని ఫలితంగా రాష్ట్రంలోని 147 అసెంబ్లీ స్థానాలకుగానూ 78 సీట్లను బీజేపీ ఒంటరిగా గెల్చుకొని స్పష్టమైన మెజారిటీతో తొలిసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. బీజేడీ 51 సీట్లకు పరిమితమైంది. ఒడిశా తొలి బీజేపీ ముఖ్యమంత్రిగా మోహన్ చరణ్ మాఝీ బాధ్యతలు చేపట్టారు.దీంతో 24 ఏళ్ల నవీన్ పట్నాయక్ పాలనకు తెరపడింది. 2024 లోక్‌సభ ఎన్నికల్లో బిజూ జనతా దళ్‌కు ఒక్క పార్లమెంటు సీటు కూడా రాలేదు. 20 లోక్‌సభ సీట్లు బీజేపీకి దక్కగా, మిగతా ఒక్కసీటు కాంగ్రెస్ కైవసం చేసుకుంది.

అంగ, బంగ మిషన్‌లు : ఈ ఏడాదే పూర్తి

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సారథ్యంలోని కమలదళం 2024లోనే కళింగ (ఒడిశా)ను కైవసం చేసుకుంది. అయితే అంగ(బిహార్), బంగ (బంగాల్)లలో ఈ ఏడాదే పాగా వేసింది. 2026 ఏప్రిల్ 15నే బిహార్ సీఎం సీటుపై తొలిసారిగా ఒక బీజేపీ నేత కూర్చున్నారు. తాజాగా బంగాల్ ఎన్నికల్లో విజయఢంకా మోగించిన బీజేపీ, అతి త్వరలోనే అక్కడా తమ నేతను ముఖ్యమంత్రి చేయబోతోంది. ఒడిశా(కళింగ), బిహార్ (అంగ)లతో ముడిపడిన బీజేపీ రాజకీయ మిషన్ ఇప్పటికే విజయవంతమైన నేపథ్యంలో బంగాల్ మిషన్ కూడా పూర్తవుతుందనే ఆత్మవిశ్వాసంతో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఇటీవలె 'అంగ, బంగ, కళింగ' వ్యాఖ్య చేశారు. ఆయన అన్నట్టుగానే గత రెండేళ్ల వ్యవధిలో తూర్పు భారతదేశంలోని రాష్ట్రాలపై బీజేపీ పట్టు గణనీయంగా పెరిగింది.

# సీఎం పదవికి రాజీనామా చేసే ప్రసక్తే లేదు

మొదటి పేజీ తరువాయి

చెప్పారు. ఇకపై తాను ఇండియా కూటమిని బలోపేతం చేయడానికి కృషి చేస్తానని వ్యాఖ్యానించారు. "బంగాల్ సీఎం పదవికి రాజీనామా చేయను. లోక్‌భవన్‌కు వెళ్లను. గవర్నర్‌కు రాజీనామా ఇవ్వను. ఎందుకంటే, లెక్కింపు ప్రక్రియలో భారీ స్థాయిలో అవకతవకలు జరిగాయి. దాదాపు 100 స్థానాల్లో ప్రజా తీర్పును దోచుకున్నారు. పార్టీ మనోధైర్యాన్ని దెబ్బతీయడానికి ఉద్దేశపూర్వకంగా కౌంటింగ్ ను నెమ్మదింపజేశారు. ఇకపై అధికారం లేకపోయినా పోరాటం చేస్తాం. ఇంత దారుణంగా నిర్వహించిన ఎన్నికలను ఎప్పుడూ చూడలేదు. ఎన్నికల నిర్వహణలో ఎన్నికల సంఘం పక్షపాతంగా వ్యవహరించింది. కేంద్రం నియంత్రణలో ఈసీ పనిచేసింది."

- మమత బెనర్జీ, బంగాల్ ముఖ్యమంత్రి

'బంగాల్ లో బీజేపీతో కాకుండా ఈసీతో పోరాడాం'

అయితే, ఈ ఎన్నికల్లో టీఎంసీ పోటీ బీజేపీకి వ్యతిరేకంగా కాదని, ఆ పార్టీ కోసం పనిచేసిన ఎన్నికల సంఘానికి వ్యతిరేకంగానేనని మమత ఆరోపించారు. ఇకపై ఈసీపై ఎలా పోరాడాలో పార్టీలో చర్చించి, ముందుకెళ్తామని చెప్పారు. అదే సమయంలో అసెంబ్లీ ఎన్నికల్లో పౌరుల ప్రజాస్వామ్య హక్కులను, ఈవీఎంలను లూటీ చేయడానికి సీఈసీ విలన్‌గా మారారని మమత ఆరోపించారు. ఓటింగ్ పూర్తయిన తర్వాత కూడా ఈవీఎంలలో 80-90 శాతం ఛార్జింగ్ ఎలా ఉంటుంది? ఇది ఎలా సాధ్యమని ప్రశ్నించారు. మెదటి రౌండ్ కౌంటింగ్ పూర్తయ్యాక బీజేపీకి 195-200 సీట్లు రాబోతున్నాయని ఎలా చెప్పారన్నారు. అదేవిధంగా, కౌంటింగ్ కేంద్రాల వద్ద నెలకొన్న గందరగోళాన్ని కూడా మమత వివరించారు. ఐదు రౌండ్లు మిగిలి ఉండగా తాను 30,000 ఓట్ల ఆధిక్యంలో ఉన్నప్పుడు, బీజేపీ అభ్యర్థులు 200 మంది సీఆర్పీఎఫ్ సిబ్బంది, 200 మంది బయటి గూండాలతో ప్రాంగణంలోకి ప్రవేశించారని ఆమె పేర్కొన్నారు. వెంటనే బీజేపీ నాయకులు కౌంటింగ్ కేంద్రాల్లోకి వెళ్లి కౌంటింగ్ ఏజెంట్లను కొట్టడం ప్రారంభించారని ఆమె చెప్పారు. తాను కొన్ని నిమిషాలు కౌంటింగ్ కేంద్రంలో ఉన్నానని, ఆ సమయంలో కడుపు, వెనక భాగంలో కొట్టారని ఆరోపించారు. అంతేకాదు, తన పట్ల దురుసుగా ప్రవర్తించారన్నారు. అయితే, ఆ సమయంలో సీసీటీవీని ఆఫ్ చేశారని తెలిపారు. మరోవైపు, ఎన్నికల సమయంలో బంగాల్ పోలీసులు అచేతనంగా ఉండిపోయారని ఆమె వ్యాఖ్యానించారు. కేంద్రబలగాలు కూడా ఈసీతో కుమ్మక్కై కౌంటింగ్ కేంద్రాల్లో తమ అభ్యర్థులను భయభ్రాంతులకు గురిచేశారని ఆరోపించారు. మహిళనైన తనతోనే అనుచితంగా ప్రవర్తించారని మండిపడ్డారు. ఎన్నికల ఫలితాల అనంతరం, తమ పార్టీ కార్యాలయాలపైనా దాడులు చేస్తున్నారని మమత తెలిపారు. అయితే, హింసతో ప్రభావితమైన ప్రాంతాలను సందర్శించి, క్షేత్రస్థాయి పరిస్థితిని అంచనా వేయడానికి 10 మంది సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటు చేస్తామని మమత పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, బంగాల్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో బీజేపీ 206 స్థానాలు గెలుచుకుని, రాష్ట్రంలో చారిత్రాత్మక విజయాన్ని నమోదు చేసుకుంది. అంతేకాదు, 2021 అసెంబ్లీ ఎన్నికల్లో గెలుచుకున్న 77 స్థానాల సంఖ్యను ఆ పార్టీ అధిగమించింది. మరోవైపు, గత అసెంబ్లీ ఎన్నికల్లో 212 సీట్లు గెలుచుకుని ఘనవిజయం సాధించిన తృణమూల్ కాంగ్రెస్, ఈసారి 80 సీట్లతో వెనుకబడి రెండో స్థానానికి పరిమితమైంది.

బంగాల్ పరిశీలకుడిగా అమిత్‌షా- అసోంకు జేపీ నడ్డా

బీజేపీ అధిష్ఠానం దృష్టిసారించింది. ముఖ్యంగా దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన బంగాల్ లో ఎన్నికల్లో హ్యాట్రిక్ సాధించిన బీజేపీ ఆ రాష్ట్రంలో కేంద్ర పరిశీలకులను నియమించింది. ఈ సందర్భంగా బంగాల్ పరిశీలకుడిగా కేంద్ర హోంమంత్రి అమిత్‌షా,

# సంపాదకీయం

## ఇరాన్‌కు అంతటి శక్తి ఎక్కడిది?


ఇరాన్ అమెరికాల మధ్య జరుగుతున్న యుద్ధం తాలూకు ఆర్థిక ప్రభావం ప్రపంచం మీద పెరుగుతోంది. ఈ రెండు దేశాల మధ్య ఒక శాంతి సయోధ్య ఎప్పుడు కుదురుతుందా అని ప్రపంచ దేశాలన్నీ వేయి కళ్ళతో ఎదురుచూస్తున్నాయి. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ యుద్ధాన్ని గెలిచేశానని ప్రకటించుకుంటూ, హోర్ముజ్ జలసంధికి వెయ్యి కిలోమీటర్ల దూరంలో నిల్చుని డాంబికాలు పలుకుతున్నాడు. కానీ వాస్తవం వేరేలా ఉంది. అత్యంత ధనిక దేశమూ, సైనికంగా శక్తిమంతమైన దేశమై ఉండి కూడా అమెరికా గగనతలం నుంచి ఇరాన్‌పై బాంబులు, టాంహాక్ క్షిపణులు వేయడం తప్ప ఇరాన్ నేల మీద కాలు పెట్టే సాహసం చేయడం లేదు. ఈ హోర్ముజ్ దిగ్బంధం ఇంకా ఇలా ఎన్నాళ్ళు కొనసాగుతుందో ఎవరికీ అంచనాకు చిక్కటం లేదు. అమెరికా నుంచి ఇండియా వరకు చమురు గ్యాస్ ధరల మంటలు ప్రజల్ని తాకుతున్నాయి. ఎవరు ముందు తలొగ్గుతారు, నష్టాన్ని సుదీర్ఘ కాలం భరించే శక్తి ఎవరికుందీ అన్న బలాబలాల పరీక్షగా ఇది కొనసాగుతున్నది. అందరూ ఇరాన్ తలొగ్గుతుందని ఎదురుచూస్తున్నారు. కానీ వాస్తవానికి ఒకప్పటికీ ఇప్పటికీ భౌగోళిక రాజకీయాలు చాలా మారిపోయాయి. ఇరాన్ నేడు ఒక శక్తిమంతమైన దేశంగా పునరుత్థానం పొందింది. 1971 నాటికి మధ్య ఆసియాలో చమురు ఉన్న దేశాలు, తక్కిన దేశాలు అన్నీ అమెరికా సమర్థక దేశాలుగా మారిపోయి ఉన్నాయి. కానీ ఇరాన్ మాత్రం లొంగలేదు. ఇరాన్‌లో అమెరికా తెచ్చిపెట్టిన పాలకుడు రెజా పహ్లవి షా పట్ల క్రమంగా వ్యతిరేకత మొదలైంది. పాశ్చాత్య సంస్కృతి పట్ల, ముఖ్యంగా స్త్రీలు పాశ్చాత్య దుస్తులు వేసుకోవడం పట్ల కింది వర్గం పురుషుల నుంచి ఒక పితృస్వామ్య భావజాలంతో కూడిన ప్రతిఘటన మొదలైంది. ఇస్లామిక్ విలువలు ధ్వంసం అవుతున్నాయని సనాతనవాదుల నుంచి వ్యతిరేకత మొదలైంది. వియత్నాంలో అమెరికా యుద్ధం, అల్జీరియాలో ఫ్రాన్స్ ఘాతుకం, పాలస్తీనాపై ఇజ్రాయెల్ దురాక్రమణ వంటి పరిణామాల తర్వాత అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ఇరాన్‌లో ప్రజాభిప్రాయం గట్టిగా నాటుకుంది. ఖొమైనీ, అతని సమర్థకులు ఇరాన్‌ను ఒక ఇస్లామిక్ గణతంత్ర రాజ్యంగా ప్రకటించారు. 'ఇస్లామిక్ విప్లవ రక్షణ సమితి' అనే ఒక సాయుధ మిలిటరీ అనుబంధ సంస్థను స్థాపించారు. 1979లో దేశంలో అన్ని వ్యవస్థలనూ స్వాధీనం చేసుకుని ఒక ఇస్లామిక్ రాజ్యానికి స్థాపన చేశారు. ఎమర్జెన్సీ డిక్లేర్ చేసి వామపక్షవాదుల్ని, రెజా పహ్లవీ షా సమర్థకులందరినీ జైల్లో వేశారు. ఇస్లామిక్ కౌన్సిల్ నిర్ణయించిన పరిధిలో ప్రజాస్వామ్యం అమలు అయ్యే వ్యవస్థను తయారు చేశారు. పేద వర్గాల కనీస అవసరాలను ఫ్రీ రేషన్ ద్వారా తీరుస్తూ ప్రజాదరణ పొందారు. అమెరికాను ప్రపంచ శత్రువుగా ప్రకటించి, 'అమెరికా చావు రావాలి' అని నినాదాలు ఇచ్చి, ప్రచార మాధ్యమాల్లో రోజూ అమెరికాని అవమానించే ప్రకటనలు చేసేవారు. 1979 విప్లవం జరిగిన కొన్ని నెలలకు ఒక రోజు వందమంది విద్యార్థులు అమెరికా రాయబార కార్యాలయంలోకి వెళ్లి, 64 మంది దౌత్య సిబ్బందిని బందీలుగా పట్టుకున్నారు. వారిని విడిపించడానికి 'ఆపరేషన్ ఈగిల్ క్లా' పేరుతో అమెరికా కమెండోలను పంపిస్తే వారి హెలికాప్టర్లు ఇరాన్ ఎడారిలో కూలిపోయాయి. చివరికి అమెరికా ఏడాదిపాటు బతిమిలాడి, ఇరాన్‌కి చెందిన 8 బిలియన్ డాలర్లను ఇచ్చిన తర్వాతే బందీలకు విముక్తి లభించింది. ఇది ఇరాన్‌కు అతి పెద్ద విజయం. అమెరికా ప్రెసిడెంట్ జిమ్మీ కార్టర్‌కు అతిపెద్ద అవమానం. అప్పటి నుంచి ఇరాన్‌లో ప్రభుత్వాన్ని మార్చడం దీర్ఘకాలిక లక్ష్యంగా అమెరికా ఎదురు చూస్తూనే ఉంది. 1981లో ఇరాక్ అధ్యక్షుడు సద్దాం హుస్సేన్‌ని ఉసిగొలిపి ఇరాన్‌పై ఒక విఫల యుద్ధం చేయించింది. ఎనిమిదేళ్ళ ఆ యుద్ధంలో ఇరాన్ అజేయంగా నిలవడమే గాక తమ దేశాన్ని ఎలా నిర్మాణం చేయాలో, ఎలా రక్షించుకోవాలో నేర్చుకుంది. ఒక దీర్ఘకాలిక రక్షణ వ్యూహాన్ని కూడా అమలు చేయటం ప్రారంభించింది. పాలస్తీనా అంశాన్ని అన్ని గల్ఫ్ దేశాలూ వదిలేసి, అబ్రహం తీర్మానం అని ఇజ్రాయెల్‌తో వాణిజ్య సంబంధాలు పెట్టుకున్న సందర్భంలో, ఇరాన్ మాత్రం అన్ని నష్టాలనూ భరిస్తూ, పాలస్తీనా ప్రజలకు తన ధర్మంగా మద్దతు ఇచ్చింది. 1984లో లెబనాన్‌లో హిజ్బుల్లా సంస్థను నిర్మించి, లెబనాన్‌ను ఇజ్రాయెల్ ఆక్రమణ నుంచి విముక్తి చేసి కాపాడే శక్తిగా దాన్ని రూపొందించింది. 1991లో సోవియెట్ యూనియన్ పడిపోయిన దశలో సిరియాకు మద్దతు ప్రకటించి ఇజ్రాయెలీ దాడుల నుంచి రక్షించే బాధ్యతను తీసుకుంది. తమపై టెర్రరిస్టు దేశం అనే ముద్రపడినా భయపడకుండా తన నైతిక కోణాన్ని ఇరాన్ స్పష్టంగా అన్ని విధానాల్లో అమలు చేసింది. అమెరికా వ్యతిరేక రాజకీయాల వల్ల ఇరాన్ చాలా నష్టపోయిన మాట వాస్తవం. అమెరికన్ ఆంక్షల వల్ల తన చమురును చవకగా అమ్ముకుని ఆదాయాన్ని కోల్పోవాల్సి వచ్చింది. అయినప్పటికీ, ఇరాన్ తన అంతర్గత అధికారాన్ని నిలబెట్టుకోగలిగింది. ఆత్మ నిర్భరతను నిర్మించుకోవడానికి యూనివర్సిటీల్లో సైన్స్ టెక్నాలజీ విద్యలకు ప్రాధాన్యమిచ్చింది. అణు విద్యుత్, వ్యవసాయ సాంకేతికత, పెట్రో కెమికల్స్, కెమికల్స్ వంటి రంగాల్లో భారీగా అభివృద్ధి సాధించింది. విచిత్రంగా, ఒకపక్క హిజాబ్ వేసుకోవాలని బలవంతపెడుతూనే, స్త్రీలను ఆరోగ్య, విద్య, సాంకేతిక రంగాల్లో విపరీతంగా ప్రోత్సహించింది. ముస్లిం దేశాల్లో అత్యధికమైన మహిళా కార్మికులు గలిగిన ప్రత్యేకమైన దేశంగా ఎదిగింది. రెజా పహ్లవి షా మొదలుపెట్టిన అణు ఇంధన కార్యక్రమాన్ని ఇరాన్ పునరుద్ధరించింది. దీనితో ఆ దేశం అణుబాంబు తయారు చేస్తోందని ఇజ్రాయెల్ పుకార్లు పుట్టించింది, ఇరాన్‌పై అమెరికా ఆర్థిక ఆంక్షలు విధించింది. ఎమర్జెన్సీ మందులు కూడా దిగుమతి చేసుకోనీకుండా అమెరికా నిషేధం విధించింది. ఇరాన్ నుంచి గ్యాస్ దిగుమతికి పైపులైన్ నిర్మాణం

# సంక్షోభంలోనూ స్థిరంగా ముందడుగు

దశాబ్దకాలంగా ప్రపంచం ఒక సంక్షోభం నుంచి మరో సంక్షోభంలోకి పయనిస్తూ వస్తోంది. ఆ క్రమంలోనే ఇరాన్‌పై అమెరికా- ఇజ్రాయెల్ ప్రారంభించిన యుద్ధం మునుపెన్నడూ లేనంతగా చమురు సరఫరాకు షాక్ ఇస్తోంది. ఇలాంటి తరుణంలో, భారత ఆర్థిక వ్యవస్థపై ఈ యుద్ధ ప్రభావం ఎలా ఉంటుంది? పశ్చిమాసియా సంక్షోభాన్ని నిభాయించడానికి ఇండియా తీసుకున్న చర్యలేంటి? మన దేశం ముడిచమురు అవసరాల్లో 90శాతాన్నీ, గ్యాస్(ఎల్ఎన్‌జీ) అవసరాల్లో 50శాతాన్నీ విదేశాల నుంచి వచ్చే దిగుమతుల ద్వారానే తీర్చుకుంటోంది. ఇరాన్ యుద్ధం వల్ల వాటి సరఫరాలకు అంతరాయం కలుగుతున్నా, భారత్ సమర్థంగా తట్టుకోగలుగుతోంది. ద్రవ్యలోటు జీడీపీలో 4.4శాతంగా; కేంద్ర ప్రభుత్వ రుణ-జీడీపీ నిష్పత్తి 56శాతంగా, రాష్ట్రాలతో కలిపితే 81శాతంగా ఉన్నాయి. ఇతర దేశాలతో పోలిస్తే భారత్ తలమీద అప్పుల భారం తక్కువే! విదేశీ రుణాలు-జీడీపీ నిష్పత్తి 19.1శాతమే కాగా, ప్రస్తుత కరెంట్ ఖాతా లోటు సుమారు 1.2శాతం. ప్రభుత్వం పెట్టుబడి వ్యయాన్ని పెంచుతుండటం; బ్యాంకింగ్, ప్రైవేట్ రంగాల పరిస్థితి మెరుగ్గా ఉండటం వంటి సానుకూలతలనూ ఇక్కడ గమనించాలి.

క్రమబద్ధమైన విధానాలు అవసరం

ప్రయాణ సాధనాలు, భారీ రవాణా వాహనాల విక్రయాలు, జీఎస్టీ వసూళ్లు వంటివి వస్తుసేవలకు డిమాండ్ బలంగా ఉన్నట్లు చూపుతున్నాయి. మార్చిలో సరకుల వాణిజ్య లోటు 2,169 కోట్ల డాలర్ల నుంచి 2,067 కోట్ల డాలర్లకు దిగివచ్చింది. దేశం నుంచి ఎగుమతులు మెరుగ్గా ఉండటం వల్ల యుద్ధ ప్రభావాన్ని తగ్గించుకోగలిగామని తెలుస్తోంది. అమెరికా డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ క్షీణించి 94 నుంచి 95కి చేరుకున్న మాట వాస్తవం. భారతీయ స్టాక్ మార్కెట్ నుంచి విదేశీ పోర్ట్‌ఫోలియో పెట్టుబడిదారులు(ఎఫ్‌పీఐలు) నిధులను ఉపసంహరించుకోవడం దీనికి ఒక కారణం. పశ్చిమాసియా పరిస్థితులు సాధారణ స్థితికి వచ్చాక ఎఫ్‌పీఐలు తిరిగి వస్తాయి. 2025-26లో స్థూల ఎఫ్‌డీఐ ప్రవాహం 9 వేల కోట్ల డాలర్లుగా ఉండవచ్చని అంచనా. సంస్కరణలు, సరఫరా గొలుసులలో మార్పు వల్ల 2030 నాటికి వార్షిక ఎఫ్‌డీఐ ప్రవాహాలు పదివేల కోట్ల డాలర్లకు చేరవచ్చు. స్పష్టమైన విధానాలు, సంస్థాగత నిబద్ధత, భారతీయ వ్యవస్థలపై అంతర్జాతీయ పెట్టుబడిదారులకు ఉన్న నమ్మకమే దేశంలో పెట్టుబడులు ఊపందుకోవడానికి కారణమవుతున్నాయి. చురుకైన విధానాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి వల్ల ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, గుజరాత్, మధ్యప్రదేశ్ వంటి రాష్ట్రాలు అగ్రగామి పెట్టుబడి గమ్యస్థానాలుగా ఎదిగాయి. కొవిడ్-19 సమయంతో పోలిస్తే భారత్ ప్రస్తుతం బలమైన వృద్ధి, అదుపులో ఉన్న ద్రవ్యోల్బణంతో పశ్చిమాసియా యుద్ధ షాక్‌ను ఎదుర్కొంటోంది. 2025-26లో జీడీపీ వృద్ధిరేటు 7.6శాతమని అంచనా. 2026-27లో ఇది ఏడు శాతం వరకు ఉండవచ్చు. రిజర్వు బ్యాంకు అంచనాల ప్రకారం, ముడిచమురు ధర పీపాకు 85డాలర్లుగా ఉంటే 2026-27లో వాస్తవ జీడీపీ వృద్ధి 6.9శాతంగా, ద్రవ్యోల్బణం 4.6శాతంగా ఉంటుంది. ఒకవేళ పీపా ధర 95 డాలర్లకు చేరితే, వృద్ధిరేటు 6.7శాతం, ద్రవ్యోల్బణం అయిదు శాతంగా ఉండవచ్చు.



ప్రపంచ ముడిచమురు ధరలు పెరిగినా భారత్ ఆర్థికాభివృద్ధి, ద్రవ్యోల్బణంపై ప్రభావం పరిమితంగానే ఉంటుందంటున్నారు. అయితే, ఈ విశ్లేషణ ఎంతవరకు నిజమవుతుందనేది ఇరాన్ యుద్ధం ఎంతకాలం కొనసాగుతుందనే దానిపైనే ఆధారపడి ఉంటుంది. యుద్ధ సంక్షోభాన్ని ఎదుర్కోవడానికి కేంద్రం ద్రవ్య, వాణిజ్య, సరఫరాల పరంగా పలు చర్యలు తీసుకుంటోంది. మన కరెన్సీ స్థిరత్వాన్ని నిర్ధారించడం, నగదు లభ్యతను పెంచడం, ఎగుమతి రుణాల కాలపరిమితిని పొడిగించడంపై ఆర్‌బీఐ దృష్టి సారించింది. సాధారణ వినియోగదారులపై భారం పడకుండా వంటగ్యాస్ ధరల పెంపును వాణిజ్య రంగానికే పరిమితం చేశారు. విమాన ఇంధన ధరల పెంపును అంతర్జాతీయ ఫ్లైట్లకే వర్తింపజేశారు. ఇంకోవైపు ఇంధన వనరుల వైవిధ్యీకరణ, దీర్ఘకాలంలో ఇంధన సరఫరాకు ఢోకా లేకుండా చూసుకోవడం, తగినన్ని నిల్వలు నిర్వహించడంపైనా దృష్టి సారించారు. చమురు ధరల పెరుగుదల వంటి విఘాతాలను అధిగమించడానికి క్రమబద్ధమైన విధానాలు అవసరమని పశ్చిమాసియా సంక్షోభం నొక్కి చెబుతోంది. మొదట ఇంధనం, ఆహారం, ఎరువులు, లోహాల వంటి కీలక రంగాల్లో నష్ట భయాలను తగ్గించుకోవాలి. వ్యూహాత్మక పెట్రోలియం నిల్వలను పెంచుకోవాలి. తరవాత దిగుమతులపై అతిగా ఆధారపడకుండా చూసుకోవాలి. ఏదిఏమైనా పునరుత్పాదక ఇంధనాలకు వేగంగా మళ్లడం ద్వారా శిలాజ ఇంధనాలపై ఆధారపడటాన్ని తగ్గించుకోవడమే శాశ్వత పరిష్కారం. దేశీయ ఔషధ పరిశ్రమలకు కావాల్సిన ముడిపదార్థాలైన 'యాక్టివ్ ఫార్మాస్యూటికల్ ఇన్‌గ్రెడియంట్స్'లో సుమారు 70-90 శాతం చైనా నుంచే వస్తున్నాయి. అలాగే లిథియం-అయాన్ బ్యాటరీల కోసమూ ఆ దేశంపైనే అతిగా ఆధారపడుతున్నాం. దీన్ని తగ్గించడానికి పకడ్బందీ చర్యలు అవసరం.

నిశితంగా పర్యవేక్షించాలి...

పశ్చిమాసియా యుద్ధం వల్ల కలుగుతున్న ఇంధన షాక్... శిలాజ ఇంధనాలను వదిలి హరిత ఇంధనాలను చేపట్టే ప్రక్రియను వేగవంతం చేస్తుంది. 2070 నాటికి కర్బన ఉద్గారాల తటస్థతను సాధించాలని భారత్ ఇప్పటికే తలపెట్టింది. ఆ దిశగా 2031-35 కాలానికి సంబంధించిన జాతీయ లక్ష్యాల కింద కర్బన ఉద్గారాల తీవ్రతను తగ్గించడం, శిలాజేతర వనరులతో విద్యుదుత్పాదన సామర్థ్యాన్ని పెంచడం వేగంగా జరగాలి. అణుశక్తి విషయంలో ప్రైవేట్ భాగస్వామ్యానికి 'శాంతి చట్టం' అనుకూలమైన వాతావరణాన్ని కల్పిస్తోంది. రవాణా రంగంలో జీవ ఇంధనాలు, ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం చమురుపై ఆధారపడటాన్ని తగ్గిస్తున్నాయి. చమురు గుత్తాధిపత్యం కాలక్రమేణా తగ్గుతుంది. ఈ ఏడాది దేశీయ సేద్య రంగంపై 'ఎల్‌నినో' ప్రభావం ఉండటం ఆందోళన కలిగిస్తున్నా- మెరుగైన నీటి పారుదల వసతులు, నాణ్యమైన విత్తనాలు, పంటల వైవిధ్యీకరణ వల్ల 1970, 80ల నాటి పరిస్థితులు ఇప్పుడు లేవు. అయినప్పటికీ, రైతుల పెట్టుబడి ఖర్చులు, దిగుబడులపై ప్రభావం వంటి అంశాలను నిశితంగా పర్యవేక్షించాల్సి ఉంది. ఏతావాతా పశ్చిమాసియా యుద్ధం దేశార్థికానికి ఆందోళనకరంగా పరిణమిస్తున్నా,

# దేశ చరిత్రను మార్చనున్న.. పశ్చిమ బెంగాల్ ఫలితాలు

కేరళ, తమిళనాడు, పశ్చిమ బెంగాల్, అస్సాం రాష్ట్రాలు, కేంద్ర పరి పాలన ప్రాంతమైన పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల ఫలితాల గురించి దేశ ప్రజలు ఉత్కంఠతతో ఎదురు చూశారు. ఎగ్జిట్ పోల్స్ అంచనాలు తమిళనాడు విషయంలో తలకిందులు అయినాయి. కేరళం, అస్సాం, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల్లో ఎగ్జిట్ పోల్స్ ఊహించిన దాని కంటే ఎక్కువ సీట్లు రావడం ఆశ్చర్యకరం. ఎన్నికల ఫలితాలను విశ్లేషిస్తే, మోడీని నిరంతరం వ్యతిరేకించే డీఎంకే, తృణమూల్, కాంగ్రెస్, కమ్యూనిస్టులు బలహీన పడినట్లు ఈ ఎన్నికల ఫలితాలు తెలియజేస్తున్నాయి.

### బేస్ లేని రాష్ట్రంలో హిందుత్వ గెలుపు!

ఇక పశ్చిమ బెంగాల్ విషయంలో మాత్రం పోల్ సర్వేలు ప్రజలలో గందరగోళాన్ని సృష్టించాయి. బెంగాల్లో హిందు ఓటు పోలరైజ్ అయిందనే విషయాన్ని అందరూ అంగీకరించాల్సిందే! ఒకప్పుడు కాంగ్రెస్, సీపీఎం వైపు ఉన్న హిందూ ఓటరు బీజేపీ వైపు మళ్లాడు. ఇందుకు కారణం లేకపోలేదు. టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ అనేక సందర్భాల్లో హిందువులకు వ్యతిరేకంగా అనేక నిర్ణయాలు తీసుకుంది. శ్రీరామనవమి, దుర్గా పూజ కార్యక్రమాలను అడ్డుకోవాలని చూడడం వంటి చర్యలు హిందూ ఓటరును ఆలోచింపజేసింది.

### బీజేపీ విజయ రహస్యం ఇదే!

ఆర్.జీ. కర్ ఆసుపత్రిలో రేప్ విషయంలో దోషులకు ప్రత్యక్ష, పరోక్ష సహకారాన్ని టీఎంసీ ప్రభుత్వం అందించింది. సందేశ్ కాలీ లైంగిక వేధింపులు, అక్రమ చొరబాటుదారులకు ఓటు హక్కులు కల్పించాలని, సర్‌ను అడ్డుకోవాలని చూడడం వంటి విషయాల్లో రాజ్యాంగ వ్యతిరేక చర్యలకు పాల్పడినట్లు స్పష్టమైంది. ఎన్నికల పరిశీలకులుగా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులను నియమించరాదని మమతా బెనర్జీ చేసిన న్యూసెన్సును సుప్రీంకోర్టు అడ్డుకుంది. ఆర్.జీ. కర్ ఆసుపత్రి రేప్ బాధితురాలి తల్లి రత్నాకర్ దేబ్ నాథ్ పానీహట్ నియోజకవర్గంలో తృణమూల్ అభ్యర్థిని ఓడించడమే గొప్ప విజయం. వాస్తవంగా హిందుత్వ బేస్ లేని రాష్ట్రంలో బిజెపి అనూహ్య విజయం సాధించడం ఆషామాషీ విషయం కాదు. ఒక్క లక్ష 25 వేల హిందుత్వ కార్యకర్తలు వీధి సమావేశాలను నిర్వహించారు. బెంగాల్లో బిజెపి విజయం వెనక దాగి ఉన్న రహస్యం ఇదే!



### ఇది మోడీ చరిష్మా కాదు...

చాలామంది మోడీ చరిష్మా పనిచేసిందని చెప్పుకుంటారు. ఇందులో పూర్తి వాస్తవం లేదు. ఈ క్రెడిట్ అంతా గ్రౌండ్ లెవెల్ లో పనిచేసిన హిందూత్వ కార్యకర్తలదే. 2021 అసెంబ్లీ ఎన్నికల తర్వాత అనేక మంది హిందుత్వ కార్యకర్తల పై టీఎంసీ గూండాలు దాడులకు తెగబడ్డారు. అనేకమంది కార్యకర్తలు ప్రాణ భయంతో ఊర్లు వదిలి పారిపోయారు. ఈ పరిస్థితి అర్థం చేసుకున్న ఎలక్షన్ కమిషన్ ఆ రాష్ట్రంలో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరగడానికి రెండు లక్షల 50 వేల మంది పోలీసు బలగాలను వినియోగించడం ఒక విశేషం. గతంలో బోగస్ ఓట్లతో అధికారాన్ని కైవసం చేసుకున్న టీఎంసీ బోగస్ ఓట్ల తొలగింపుతో అధికారానికి దూరమైంది. మొత్తం మీద జాతీయవాదులు ఆ రాష్ట్రంలో పరిపాలన పగ్గాలు చేతబట్టడం దేశ చరిత్రలో పేను మార్పుకు సంకేతం.

### అధికారాన్ని లాగేసుకున్న విజయ్!

సినిమా హీరోల వెంట తమిళ ఓటరు పరుగెడతాడు అనే విషయం మరోసారి తేటతెల్లమైంది. కరుణానిధి, ఎంజీ రామచంద్రన్, జయలలిత తదితరులు సినీ రంగం నుండి రాజకీయాల్లోకి వచ్చారు. వారిని తమిళ ప్రజలు ఆదరించారు. తమిళ రాజకీయాల్లో తమిళగ వెట్రి కజగం అనూహ్య విజయాన్ని ఏ పోల్ సర్వే ఊహించలేదు. విశ్లేషణ రాసే సమయానికి 106 సీట్లలో ఆ పార్టీ లీడింగ్‌లో ఉంది. నిమ్న వర్గాల ఓట్లను డీఎంకే నుండి టీవీకె అధినేత 'విజయ్' లాగేసుకున్నట్లు ఈ ఎన్నికల ఫలితాలు తెలియజేస్తున్నాయి. తమిళ ఓటరు సైలెంట్‌గా తన పని తాను చేసినట్లు తెలుస్తుంది. ప్రాంతీయ ఉన్మాదాన్ని రెచ్చగొట్టాలని చూసినా స్టాలిన్‌కు తమిళ ఓటరు సరైన బుద్ధి చెప్పినట్లు అర్థమైంది. మోడీని నిరంతరం వ్యతిరేకించే డీఎంకే, తృణమూల్, కాంగ్రెస్, కమ్యూనిస్టులు బలహీన పడినట్లు ఈ ఎన్నికల ఫలితాలు తెలియజేస్తున్నాయి.

# మారుతున్న రాజకీయ ముఖచిత్రం

ఐదు రాష్ట్రాలకు అసెంబ్లీ ఎన్నికలు జరిగితే దేశమంతా ప్రధానంగా పశ్చిమ బెంగాల్ ఎన్నికల ఫలితాలు ఎలా ఉంటాయా? అని ఆసక్తి చూపించింది . తీరా ఫలితాలు వచ్చాక తమిళనాడు ఎన్నికల ఫలితాలు దేశాన్ని ఆశ్చర్యంలో ముంచెత్తాయి. ప్రచారంలో ఊగిపోవడాలు లేవు, గర్జనలూ లేవు. ఎన్నికల ముందు కుటుంబ వివాదాలను రాజకీయం చేసినా తమిళ నటుడు విజయ్ అవేమీ పట్టించుకోకుండా తనకు అవకాశమిస్తే ఏంచేస్తానో బలంగా చెప్పి ప్రజల విశ్వాసాన్ని పొందారు. ఐదు రాష్ట్రాల ఎన్నికలను గమనిస్తే కాంగ్రెస్ పార్టీకి, వామపక్షాలకు కాలం చెల్లిందని స్పష్టమైంది. కేరళలో వామపక్ష కూటమి ఓటమితో దేశ రాజకీయాల్లో వామపక్ష శకం ముగిసినట్టు అయింది. అక్కడో సీటు ఇక్కడో సీటు గెలిచినా వామపక్షాల శకం ముగిసినట్టే. జ్యోతిబసు కాలంలో ప్రధానమంత్రి పదవి చేపట్టే స్థాయికి చేరుకున్న వామపక్షాలు ఇప్పుడు దేశంలో ఒక్క రాష్ట్రంలో కూడా అధికారంలో లేవు. వచ్చే అవకాశాలూ లేవు. కాలం మారిందని గ్రహించలేక వామపక్షాలు కాలగర్భంలో కలిసిపోతున్నాయి. పశ్చిమ బెంగాల్‌లో దశాబ్దాల తరబడి పాతుకుపోయిన కమ్యూనిస్టులను తృణమూల్ కాంగ్రెస్ మట్టికరిపిస్తే..ఈ పార్టీ మూడుసార్లు అధికారంలో ఉండటం వల్ల సహజంగా ఏర్పడే వ్యతిరేకతతో పాటు బీజేపీ హిందుత్వ ప్రభావం ఎన్నికల్లో చూపించింది. బెంగాల్‌లో పార్టీ క్లబ్‌లు ఉంటాయి. ఇల్లు కట్టాలన్నా, ఇంట్లో భార్యాభర్తల 'పంచాయితీ' అయినా ఈ క్లబ్‌లు జోక్యం చేసుకుంటాయి. స్థానికంగా వీరే ప్ర భుతం. కమ్యూనిస్టులు పోయి తృణమూల్ కాంగ్రెస్ వచ్చాక క్లబ్ మీద జెం డా మారింది తప్ప..మనుషులు, వారి దౌర్జన్యాల్లో మార్పు లేదని అక్కడి రాజకీయాల గురించి తెలిసినవారి మాట. తమిళనాడు, బెంగాల్, ఆస్సాం, పాండిచ్చేరి రాష్ట్రాల్లో కాంగ్రెస్ అడ్రస్ లేకుండా పోయింది. కేరళలో కాంగ్రెస్ ఎనిమిది పార్టీల కూటమితో పోటీ చేసి విజయాన్ని దక్కించుకున్నది. ఇదేమీ కాంగ్రెస్ సొంత విజయం కాదు. వామపక్షాల దారిలో కాంగ్రెస్ సైతం కనుమరుగు కాబోతున్న పార్టీ అని ఐదు రాష్ట్రాల ఫలితాలు చాటిచెప్పాయి. కర్ణాటక, తెలంగాణ, హిమాచల్‌ప్రదేశ్.. ఇప్పుడు దేశంలో కాంగ్రెస్‌కు మిగిలినవి మూడు రాష్ట్రాలే. ఎప్పుడు ఎన్నికలు జరిగినా ఈ మూ డు రాష్ట్రాల్లో కాంగ్రెస్ అధికారం వదులుకునే అవకాశాలే ఎక్కువ. తెలంగాణ, కర్ణాటకల్లో అధికారాన్ని కోల్పోవటానికి ఎంతో దూరం లేదు. తెలంగాణవార్తలు



తమిళనాడులో దాదాపు ప్రతి నటుడు రాజకీయ పార్టీ ఏర్పాటు చేశారు. వారిలో అంత చిత్తశుద్ధి లేదు. సినీ దేవుడిగా పూజలందుకునే రజనీకాంత్ సైతం రాజకీయ పార్టీ నడుపలేక చేతులెత్తేశారు. సినిమా గ్లామర్‌ను క్యాష్ చేసుకోవాలనే అత్యాశ తప్ప ప్రజలకు ఏదో చేయాలని కాదు. తెలుగులో చిరంజీవి ఎలాగో.. తమిళనాడులో విజయ్‌కాంత్ అలా చిత్తశుద్ధి లేక పార్టీ పెట్టి సోదిలోకి లేకుండా పో యారు. రజనీకాంత్, కమల్‌హాసన్ లాంటి వారు సీరియస్ రాజకీయాలకు పనికిరారు. విజయ్ మాత్రం అలా కాకుండా ఎన్ని అడ్డంకులు ఎదురైనా జనంలో నిలిచారు. కేవలం సినిమా గ్లామర్ వల్లనే ఆయన విజయం సా ధించారంటే విజయ్ కన్నా ఎక్కువ సినిమా గ్లామర్ ఉన్న రజనీకాంత్, కమల్ హాసన్, విజయ్‌కాంత్ నిలువలేకపోయారు కదా? విజయ్ సొంతంగా పార్టీ ఏర్పాటు చేసి 50 ఏండ్ల వయసులో సినిమాలకు స్వస్తి పలికి పూర్తికాలం రాజకీయాల్లో ఉంటానని చేసిన ప్రకటనను ప్రజలు బలంగా నమ్మారు. 'నువ్వు లేకపోతే నేను' అని డీఎంకే, ఏఐఏడీఎంకే అధికారాన్ని చెరి ఐదేండ్లు పంచుకుంటూ వచ్చాయి. వారి గుత్తాధిపత్యానికి విజయ్ గండికొట్టారు. ఇప్పుడు విజయ్ ఎవరి మద్దతు తీసుకుంటే ఆ పార్టీ ముద్ర పడుతుంది. 'సచివాలయంలో లంకెబిందెలు ఉన్నాయనుకొని హామీలు ఇచ్చాం.. బిందెలు లేవు' అనే తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తరహాలో విజయ్ తప్పించుకోలేరు. విజయ్ వయసు 52 ఏండ్లు. ఎన్టీఆర్, చిరంజీవిలా హీరోగా వయసు అయిపోయిన తరువాత ఆయన పార్టీ పెట్టలేదు. హీరోగా కనీసం ఇంకో దశాబ్దం అవకాశం ఉండగానే సినిమారంగాన్ని వదిలి ప్రజాసేవకు వస్తున్నట్టు ప్రకటించారు. తమిళనాడు ప్రజలు ఆయన నిర్ణయాన్ని విశ్వసించారు, అందుకే విజయం చేకూర్చారు. ఎన్నికల ప్రచారం సందర్భంగా ఒకచోట విజయ్ నిర్వహించిన సభలో తొక్కిసలాట ఘటనతోపాటు భార్యతో విడాకులు, సినీనటి త్రిషతో అనుబంధాన్ని ప్రత్యర్థులు రాజకీయానికి వాడుకున్నా ప్రజలు మాత్రం వీటిని పట్టించుకోకుండా ప్రత్యామ్నాయం విజయ్ పార్టీనే అని నమ్మారు. సినిమా గ్లామర్, క్రైస్తవ సం ఘాల కృషి అని చెప్పటం ద్వారా విజయ్ విజయాన్ని చిన్నచూపు చూసినట్టవుతుంది. తమిళనాడు ఫలితాలు రాగానే ఆంధ్రప్రదేశ్‌లో పవన్ ప్రభావం అంటూ కొందరు జో స్యాలు చెప్పడం మొదలుపెట్టారు. తమిళం లో సూపర్ హిట్ అయిన విజయ్ సినిమాలు కొన్నింటిని తెలుగులో పవన్‌తో తీశారు. ఇద్దరి మధ్య అంతే పోలిక తప్ప మరే పోలిక లేదు. కొన్ని రోజులు చేగువేరా పేరు పవన్ జపించారు. తరువాత సనాతన ధర్మం అని ఊగిపోయారు. మాయావతిని ప్రధాని చేయటమే జీవిత ధ్యేయమని ఆమె కాళ్లు మొక్కా రు. ఆ తరువాత నరేంద్ర మోదీ జపం మొదలెట్టారు. పవన్ కళ్యాణ్ రాజకీయాల్లో సిని మా డైలాగులు తప్ప సీరియస్‌నెస్ లేదు. చం ద్రబాబును గెలిపించడానికి అభిమానులు, ఆయన సామాజికవర్గం ఓట్లు మళ్లించటం వరకు పవన్ రాజకీయం ఉపయోగపడింది.

## ఈనెల 6వ తేదీన కళ్యాణదుర్గం, రాయదుర్గం ప్రాంతాల్లో నూతనంగా ఏర్పాటు చేసిన అదనపు సివిల్ జడ్జి కోర్టుల (జూనియర్ డివిజన్) ప్రారంభం

**డిజిటల్ విధానంలో వర్చువల్ గా ప్రారంభించనున్న హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి**

అనంతపురము, **ఆంధ్రజననాడు,మే 05 :** అనంతపురము జిల్లా కళ్యాణదుర్గం మరియు రాయదుర్గం ప్రాంతాల్లో నూతనంగా ఏర్పాటు చేసిన అదనపు సివిల్ జడ్జి కోర్టులను (జూనియర్ డివిజన్) రేపు 06.05.2026 ఉదయం 10.00 గంటలకు డిజిటల్ విధానంలో వర్చువల్ గా హై కోర్టు ప్రధాన న్యాయమూర్తి చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు అనంతపురము ఉమ్మడి జిల్లా గౌరవ ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ట్ జడ్జి ఈ. భీమా రావు గారు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులు మరియు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు అనుమతి మేరకు ఈ క్రింది మూడు కొత్త కోర్టుల భవనాలు నిర్మించబడిన వాటి వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి:

- 1వ అదనపు సివిల్ జడ్జి కోర్టు (జూనియర్ డివిజన్), కళ్యాణదుర్గం
- 2వ అదనపు సివిల్ జడ్జి కోర్టు (జూనియర్ డివిజన్), కళ్యాణదుర్గం
- అదనపు సివిల్ జడ్జి కోర్టు (జూనియర్ డివిజన్), రాయదుర్గం

ఈ నూతన కోర్టులను ఆయా ప్రాంగణాలలోనే 06 మే 2026న ఉదయం 10.00 గంటలకు డిజిటల్ విధానంలో హై కోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రారంభించనున్నారు. ఈ కోర్టుల స్థాపనతో ప్రజలకు న్యాయ సేవలు మరింత సులభంగా, త్వరితగతిన అందుబాటులోకి రానున్నాయి. కళ్యాణదుర్గం మరియు రాయదుర్గం ప్రాంతాల ప్రజలకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉండనుంది.

## మత్స్యకారులకు ఉపాధి అవకాశాలను మెరుగు పరచాలి

## జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్






అనంతపురం, **ఆంధ్రజననాడు,మే 05 :** మత్స్యకారులకు ఉపాధి అవకాశాలను మరింత మెరుగు పరచాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశించారు. మంగళవారం గుత్తి పట్టణ శివారులోని చెరువు వద్ద మత్స్య సహకార సంఘ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మత్స్యకారుల అభివృద్ధికి, వారి ఆదాయం పెంచడానికి మరియు కొత్త పద్ధతుల ద్వారా చేపల పెంపకాన్ని ఎలా మెరుగుపరచాలనే అంశాలపై దృష్టి పెట్టాలన్నారు. మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని, వారికి అవసరమైన ఉపాధి అవకాశాలను మెరుగుపరచాలన్నారు. మత్స్యకారులు తమకు మెరుగైన ఫిష్ మార్కెట్ సౌకర్యం కావాలని కోరారు. అలాగే రిజర్వాయర్లలో చేపల పెంపకానికి ఉన్న అవకాశాలను పరిశీలించమని కోరగా, ఆ దిశగా తగిన చర్యలు తీసుకుంటామన్నారు. మత్స్యకారుల అవసరాలను బట్టి వారికి తగిన సహకారం అందిస్తే వారి జీవనాధారం మెరుగుపడుతుందని సూచించారు. గుత్తి మత్స్య సహకార సంఘం సాధించిన ప్రగతికి సంబంధించి ఉచితంగా 36,100 చేప పిల్లలను చెరువుల్లో వదలడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా మత్స్య శాఖ డిడి చంద్రశేఖర్ రెడ్డి, తహసిల్దార్ పుణ్యవతి, మత్స్యకారులు పాల్గొన్నారు.

**గుత్తి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ తనిఖీ :**

అనంతరం గుత్తి పట్టణంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హోమియో వైద్యశాల నిర్మాణాన్ని పరిశీలించి వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఆస్పత్రిలో తగిన మౌలిక సదుపాయాలు కల్పన, మరమ్మత్తులను చేపట్టాలని, మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. ఆస్పత్రిలో లైట్లు, కిటికీలు, ఇతర మరమ్మతులకు సంబంధించిన ప్రతిపాదనలు పంపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.ఎల్లప్ప, డాక్టర్లు పవన్ కుమార్, చైతన్య, రాజేష్, వెంకటరమణ, రమ్యశ్రీ, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## స్టాక్ మార్కెట్లపై మళ్లీ యుద్ధం దెబ్బ.. భారీగా నష్టపోతున్న సూచీలు

స్టాక్ మార్కెట్ల పై మళ్లీ యుద్ధం దెబ్బ పడింది. పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్ వేదికగా అమెరికా-ఇరాన్ దేశాల మధ్య జరిగిన చర్చలు విఫలం కావడం దేశీయ స్టాక్ మార్కెట్లపై ప్రభావం చూపింది. చర్చలు విఫలం కావడంవల్ల అంతర్జాతీయంగా బ్రెంట్ క్రూడ్ ఆయిల్ ధర 101 డాలర్లు దాటింది. దాంతో మార్కెట్లపై బేర్ పట్టుబిగించింది. అదేవిధంగా ఇరాన్ పోర్టులను, ఆ పోర్టులకు వచ్చిపోయే నౌకలకు తమ బలగాలు దిగ్బంధిస్తాయని ట్రంప్ హెచ్చరించడం కూడా స్టాక్ మార్కెట్లపై ప్రభావం చూపింది. అదేవిధంగా ఇరాన్‌పై మళ్లీ దాడులకు ఇజ్రాయెల్ సిద్ధమవుతున్నదన్న వార్తలు కూడా స్టాక్ మార్కెట్లను నష్టాల్లో ముంచాయి. దాంతో ఇవాళ్టి ట్రేడింగ్‌లో 76,134 పాయింట్ల వద్ద ప్రారంభమైన బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ సెన్సెక్స్.. ఏకంగా 1,415 పాయింట్లు కోల్పోయింది. అదేవిధంగా నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ నిఫ్టీ సైతం 479 పాయింట్లు కోల్పోయి 23,571 పాయింట్ల వద్ద ట్రేడవుతోంది.

## 8వ వేతన సంఘం నుంచి ఉద్యోగ ప్రకటన! 12 రోజుల పనికి రూ.90 వేలు

8వ వేతన సంఘం పరిశోధన బృందంలో పనిచేయాలనుకుంటున్నారా? సీనియర్ కన్సల్టెంట్, కన్సల్టెంట్, యంగ్ ప్రొఫెషనల్ పోస్టులకు రూ.1.8 లక్షల వరకు జీతంతో ఖాళీలు ప్రకటించింది. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల జీతాలకు సిఫార్సులు చేసే ఈ బృందంలో ఫుల్ టైమ్, పార్ట్‌టైమ్ అవకాశాలున్నాయి. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల జీతాలపై చర్చలు జరుగుతున్న వేళ 8వ వేతన సంఘం నుంచి ఒక ఆసక్తికర ప్రకటన వెలువడింది. జీతాల పెంపు ఎప్పుడు అమలు అవుతుందనే ప్రశ్నల మధ్య, ఈ కమిషన్‌లో పనిచేయాలనుకునే వారికి కన్సల్టెంట్ స్థాయిలో ఉద్యోగ అవకాశాలు ప్రకటించబడటం గమనార్హం. ఈ నియామకాలు ప్రధానంగా పరిశోధన, విశ్లేషణ పనుల కోసం ఉంటాయి. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు, భత్యాలు, పెన్షన్‌లపై సిఫార్సులు రూపొందించడంలో ఈ బృందం కీలక పాత్ర పోషిస్తుంది. ఎంపికైన అభ్యర్థులు సాధారణ కార్యాలయ పనుల కంటే డేటా విశ్లేషణ, విధాన పరిశోధనలపై దృష్టి పెట్టాల్సి ఉంటుంది. ఈ నియామక ప్రక్రియలో భాగంగా సీనియర్ కన్సల్టెంట్, కన్సల్టెంట్, యంగ్ ప్రొఫెషనల్ పోస్టులు అందుబాటులో ఉన్నాయి. సీనియర్ కన్సల్టెంట్ పోస్టుకు 10 సంవత్సరాలకుపైగా అనుభవం అవసరం కాగా, వయోపరిమితి 45 సంవత్సరాలు. కన్సల్టెంట్ పోస్టుకు కనీసం 6 సంవత్సరాల అనుభవం, 40 సంవత్సరాల లోపు వయస్సు అవసరం. యంగ్ ప్రొఫెషనల్ పోస్టుకు 4 సంవత్సరాల అనుభవం, 32 సంవత్సరాల వయోపరిమితి ఉంటుంది. జీతాల విషయానికి వస్తే ఈ అవకాశాలు ఆకర్షణీయంగా ఉన్నాయి. సీనియర్ కన్సల్టెంట్‌కు పూర్తికాలపు ఉద్యోగంలో నెలకు రూ.1.80 లక్షల వరకు వేతనం లభిస్తుంది.

## వేసవి ప్రయాణికులకు ఊరట వివిధ ప్రాంతాల మధ్య స్పెషల్' ట్రైన్స్!

ఈ వేసవిలో ప్రత్యేక రైళ్లను నడుపుతోంది రైల్వే. ఈ ప్రత్యేక రైళ్లలో ప్రయాణికుల సౌకర్యార్థం 2ఏాజ, 3ఏాజ, స్లీపర్, జనరల్ సెకండ్ క్లాస్ కోచ్‌లు అందుబాటులో ఉంటాయి. మీ ప్రయాణాన్ని ముందుగానే ప్లాన్ చేసుకుని టిక్కెట్లు రిజర్వ్ చేసుకోవాల్సిందిగా రైల్వే శాఖ సూచించింది.. వివిధ ప్రాంతాల మధ్య 'సమ్మర్ వీక్లీ స్పెషల్' రైళ్లువేసవి కాలంలో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దక్షిణ మధ్య రైల్వే పలు గమ్యస్థానాల మధ్య ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్లు ప్రకటించింది. ఈ రైళ్లు ఏప్రిల్ నెలలో అందుబాటులో ఉంటాయి. ఈ సమ్మర్ సీజన్‌లో ప్రత్యేక రైళ్ల వల్ల ప్రయాణికులకు ఎంతో ఉపశమనం కలిగించనున్నాయి.

డ్రైవర్ల ఆటో, ట్యాక్సీ లైసెన్స్‌ల రద్దు.. ఆ ప్రభుత్వం కీలక నిర్ణయం.. అసలు మ్యాటర్ ఇదే!

ముఖ్యమైన రైళ్ల వివరాలు:

1. చెన్నై సెంట్రల్ సంత్రాగచ్చి చెన్నై బీచ్: ఏప్రిల్ 16న (గురువారం) ఉదయం 06.55

# పదవ తరగతి సప్లిమెంటరీ పరీక్షల్లో 100 శాతం విద్యార్థులు పాస్ అయ్యేలా చూడాలి

**జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్**

**గుత్తి కోటలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న రెమిడియల్ తరగతులను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్..**




అనంతపురం, **ఆంధ్రజననాడు,మే 05 :** పదవ తరగతి సప్లిమెంటరీ పరీక్షల్లో 100 శాతం విద్యార్థులు పాస్ అయ్యేలా చూడాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గుత్తి మండల కేంద్రంలోని గుత్తి కోటలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం బడి పిలుస్తోంది అవగాహన కార్యక్రమం మరియు సప్లమెంటరీ 10వ తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న రెమిడియల్ తరగతులను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈనెల 4వ తేదీ నుంచి 24వ తేదీ వరకు సప్లమెంటరీ 10వ తరగతి విద్యార్థులకు రెమిడియల్ తరగతులను నిర్వహించడం జరుగుతోంది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 10వ తరగతి పరీక్షలలో




గుత్తి కోటలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉన్న 84 మంది విద్యార్థులకుగాను 60 మంది విద్యార్థులు పాస్ కాగా, 24 మంది ఫెయిల్ కావడం జరిగిందని, అందులో ఒకరు ఒక సబ్జెక్టులో, 23 మంది పలు సబ్జెక్టుల్లో ఫెయిల్ అయ్యారని, ఎందువల్ల ఫెయిల్ అయ్యారని వివరాలు ఆరా తీశారు. వచ్చే సప్లమెంటరీ పరీక్షల్లో అన్ని పాఠశాలల నుంచి 100 శాతం పాస్ అయ్యేటట్లు చూసుకోవాలని ఆదేశించారు. రెమిడియల్ తరగతులకు ఫెయిల్ అయిన విద్యార్థులు పూర్తిగా హాజరయ్యేలా చూడాలని, 24 మందిలో ఎంతమంది విద్యార్థులు వచ్చారని అడగగా, ఎనిమిది మంది రావడం జరిగిందని అధికారులు తెలపగా, అందరు రెమిడియల్ తరగతులకు హాజరుకావాలని, ప్రతిరోజు అటెండెన్స్ తీసుకోవాలన్నారు. మల్టిపుల్ సబ్జెక్టుల్లో ఫెయిల్ అయిన వారికి టైం టేబుల్ పెట్టి చదివించాలని, అందరూ కూడా సప్లమెంటరీ పరీక్షల్లో పాస్ అయ్యేలా దృష్టి పెట్టాలన్నారు. పాఠశాలల్లో ఒక్కరు కూడా పాస్ కాని వారు ఉంటే వారిపై చర్యలు తీసుకుంటామని యాజమాన్యాలకు తెలియజేయాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ బాగా చదువుకొని సప్లమెంటరీ పరీక్షల్లో ప్రతి ఒక్కరూ పాస్ కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డివైఈఓ లక్ష్మన్న, మున్సిపల్ కమిషనర్ జబ్బర్ మియా, తహసిల్దార్ పుణ్యవతి, ఎంఈఓ రవి నాయక్, ఎంఈఓ2 మనోహర్, పాఠశాల హెడ్మాస్టర్ సుభాన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇది సామాన్యుల విజయం!

బెంగాల్, **ఆంధ్రజననాడు,మే 05 :** అరాచకాలు, వేధింపులు మరియు అన్యాయంపై బెంగాల్ ఆడబిడ్డలు సాధించిన చారిత్రాత్మక గెలుపు ఇది. ప్రజాస్వామ్యానికి ఇంతకంటే గొప్ప నిదర్శనం ఏముంటుంది? రేఖా పాత్ర: ఈమె టీఎంసీ (ఎవీజ) గూండాల చేతిలో జరిగిన సందేశ్‌ఖాలీ సామూహిక అత్యాచార బాధితురాలు. ఈమె అదే టీఎంసీ అభ్యర్థిని 5,000కు పైగా ఓట్ల మెజారిటీతో ఓడించారు. రత్న దేబ్‌నాథ్: ఈమె ఆర్జీ కర్ ఆసుపత్రిలో అత్యాచారానికి, హత్యకు గురైన బాధితురాలి తల్లి. నిందితులను రక్షించడానికి టీఎంసీ ప్రభుత్వం శతవిధాలా ప్రయత్నించింది. కానీ, రత్న దేబ్‌నాథ్ టీఎంసీ అభ్యర్థిని 28,000కు పైగా ఓట్ల భారీ మెజారిటీతో ఓడించారు. కలితా మాఝీ: ఈమె తన జీవనం కోసం నాలుగు ఇళ్లలో పనిమనిషిగా పనిచేసే మహిళ. బీజేపీకి మద్దతు ఇస్తున్నందుకు టీఎంసీ కార్యకర్తలు ఈమెను నిరంతరం వేధించేవారు. కానీ, ఆమె టీఎంసీ అభ్యర్థిపై 12,000కు పైగా ఓట్ల తేడాతో విజయం సాధించారు. భారతదేశంలో ప్రజాస్వామ్యం సజీవంగా ఉంది మరియు బలంగా పనిచేస్తోంది. ఈ నిజాన్ని ఎవరైనా అంగీకరించకపోతే, వారు కేవలం ఓడిపోయిన రాజకీయ నాయకుల భజనపరులు (చాటుకార్) మాత్రమే.



# నమ్మకమైన నేస్తం పటిష్టమైన బంధం.. రక్షణ, ఇంధన రంగాల్లో భారత్-రష్యా నూతన అధ్యాయం..!



మారుతున్న ప్రపంచ రాజకీయ ముఖచిత్రంలో భారత్-రష్యా సంబంధాలు కేవలం చారిత్రక బంధం మాత్రమే కాదు, అవి కాలపరీక్షకు నిలబడిన ధృడమైన భాగస్వామ్యమని రష్యా రాయబారి డెనిస్ అలిపోవ్ స్పష్టం చేశారు. ఇటీవల ఆయన ప్రముఖ మీడియాకు ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో రక్షణ, ఇంధనం, వాణిజ్యం, దౌత్యపరమైన అంశాలపై ఆసక్తికర విషయాలను వెల్లడించారు. మారుతున్న ప్రపంచ రాజకీయ ముఖచిత్రంలో భారత్-రష్యా సంబంధాలు కేవలం చారిత్రక బంధం మాత్రమే కాదు, అవి కాలపరీక్షకు నిలబడిన ధృడమైన భాగస్వామ్యమని రష్యా రాయబారి డెనిస్ అలిపోవ్ స్పష్టం చేశారు. ఇటీవల ఆయన ప్రముఖ మీడియాకు ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో రక్షణ, ఇంధనం, వాణిజ్యం, దౌత్యపరమైన అంశాలపై ఆసక్తికర విషయాలను వెల్లడించారు. 2026 సెప్టెంబర్‌లో భారతదేశంలో జరగనున్న బ్రిక్స్ (దీ=×జూ) సదస్సుకు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ హాజరవుతారని అలీపోవ్ ఆశాభావం వ్యక్తం చేశారు. గతంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రష్యా పర్యటన విజయవంతమైన నేపథ్యంలో, ఇప్పుడు పుతిన్ భారత్ పర్యటన కోసం ఇరు దేశాల ఉన్నత స్థాయి అధికారులు చర్చలు జరుపుతున్నారు. ప్రపంచ వేదికపై భారతదేశం పోషిస్తున్న నిర్ణయాత్మక పాత్రకు రష్యా పూర్తి మద్దతు ఉంటుందని ఆయన పునరుద్ఘాటించారు.రక్షణ రంగంలో ఇరు దేశాల మధ్య సహకారం కొత్త పుంతలు తొక్కుతోందని అలీపోవ్ తెలిపారు. మిగిలిన ఎస్-400 క్షిపణి వ్యవస్థను భారత్ త్వరలోనే అందుకోనున్నట్లు ఆయన తెలిపారు. మేక్ ఇన్ ఇండియా సత్తాతో ముడిపడిన బ్రహ్మోస్ క్షిపణులు, ఏకే-203 రైఫిల్‌ల తయారీని రష్యా-భారత్ విజయగాథలుగా ఆయన అభివర్ణించారు. అత్యాధునిక ఎస్‌యు-57 యుద్ధ విమానాలపై భారత్ ఆసక్తి కనబరిచిందని, అయితే భద్రతా కారణాల దృష్ట్యా రక్షణ ఒప్పందాల పూర్తి వివరాలను గోప్యంగా ఉంచుతున్నట్లు అలీపోవ్ తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా భౌగోళిక ఉద్రిక్తతలు ఉన్నప్పటికీ, భారత్‌కు రష్యా ఒక నమ్మకమైన ఇంధన భాగస్వామిగా కొనసాగుతోందన్నారు. ముడి చమురు, ఎల్‌పిజి సరఫరాలను రష్యా నిరంతరం కొనసాగిస్తుందని రాయబారి అలీపోవ్ హామీ ఇచ్చారు. "భారత్-రష్యా మధ్య 100 బిలియన్ డాలర్ల వాణిజ్య లక్ష్యాన్ని నిర్దేశించుకున్నాము. ఇది కొంచెం కష్టమైనా, ఖచ్చితంగా సాధించదగినదే." అని డెనిస్ అలిపోవ్ స్పష్టం చేశారు. ప్రస్తుతం చమురు కొనుగోళ్ల వల్ల వాణిజ్యం రష్యా వైపు మొగ్గు చూపుతోంది. దీనిని సమతుల్యం చేయడానికి వ్యవసాయ ఉత్పత్తులు, యంత్రాల ఎగుమతులను పెంచాలని భారత్‌ను రష్యా కోరుతోంది. ముఖ్యంగా, 95 శాతం వాణిజ్య లావాదేవీలు సొంత కరెన్సీల్లోనే జరుగుతుండటం వల్ల అమెరికా ఆంక్షల ప్రభావం గణనీయంగా తగ్గిందని ఆయన పేర్కొన్నారు. పశ్చిమ ఆసియాలో ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య జరుగుతున్న ఉద్రిక్తతలపై అలీపోవ్ స్పందిస్తూ, అమెరికా ఇజ్రాయెల్ దాడులను ఖండించారు. ఇరాన్‌కు ఆత్మరక్షణ చేసుకునే హక్కు ఉందని, శాంతియుత అణుశక్తిని ఉపయోగించుకునే హక్కును గౌరవించాలని ఆయన పేర్కొన్నారు. పశ్చిమ దేశాల ఒత్తిడిని అధిగమిస్తూ, భారత్-రష్యా సంబంధాలు మరింత పటిష్టంగా ముందుకు సాగుతాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

## హ్యాపీ హోమ్ అనాధ పిల్లలకు

# ఎయిర్ కూలర్ లను వితరణ



పుట్టపర్తి : పుట్టపర్తి మున్సిపాలిటీలోని ఎనుములపల్లి గణేష్ సర్కిల్ బైపాస్ వద్ద ఉన్న హ్యాపీ హోమ్ కి నిర్వాహకులు ఎండలు ఎక్కువగా ఉండడంతో, వేడికి పిల్లలు ఇబ్బంది పడుతున్నారని తెలియజేశారు. మంగళవారం విషయం తెలుసుకున్న జనసేన పార్టీ నాయకులు తోట్ల గంగాధర్ స్పందించి, రెండు ఎయిర్ కూలర్ లను నిర్వాహకులకు ముఖ్య అతిథిగా ఆర్డీవో సువర్ణ హాజరై అందజేశారు. ఈ సందర్భంగా గంగాధర్ మాట్లాడుతూ, భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి దివ్య ఆశీస్సులతో రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో, మానవ సేవే - మాధవ సేవగా, ఈ ఎండా కాలంలో పిల్లలు చాలా ఇబ్బంది పడుతున్నారని తెలుసుకొని, పిల్లలు దేవుడితో సమానంగా భావించి, వారు బాగా చదువుకొని, ఉన్నతి స్థాయిలో ఉండాలి అని, ఇలాంటి సేవా కార్యక్రమాలు జనసేన పార్టీ ఆధ్వర్యంలో ముందుకు తీసుకెళ్తామని తోట్ల గంగాధర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కరుణాకర్, రాము, సూర్య నారాయణ, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన



పుట్టపర్తి : విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వలన, వంటగ్యాస్ వలన లేదా ఇతర కారణాల వలన జరిగే అగ్ని ప్రమాదాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర విపత్తు స్పందన మరియు అగ్నిమాపక సేవల శాఖ సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగరాజు తెలిపారు. మంగళవారం యనమల పల్లి పుట్టపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ఆషాడే సందర్భంగా ఈ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో వైద్యాధికారి డా. గాయత్రి, డా. వైష్ణవి వివిధ జాతీయ ఆరోగ్య కార్యక్రమాల పై సమీక్ష నిర్వహించారు. వడదెబ్బ తగల కుండా తీసుకోవల సిన జాగ్రత్తలు టి.బి.ముక్త భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా అనుమానిత క్షయ లక్షణాలు కలిగిన వారిని వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించి సకాలంలో చికిత్స చేయించాలని సూచించారు. ఈ సమావేశానికి "రాష్ట్ర విపత్తు స్పందన అగ్నిమాపక సేవల శాఖ" హాజరయ్యారు. గృహాల లోని తరచూ షార్ట్ సర్క్యూట్ లేదా ఇతర కారణాల వల్ల జరిగే అగ్ని ప్రమాదాల నుండి ఏ విధంగా కాపాడు కోవాలని వివరించారు. కూలర్లు, ఎ.సి, రెఫ్రిజిరేటర్లు, గ్యాస్ కనెక్షన్లు, గ్యాస్ స్టవ్, విద్యుత్ వైర్లు మొదలగు వాటి వల్ల జరిగే అగ్ని ప్రమాదాలను ఎలా నివారించుకోవాలో ప్రయోగ పూర్వకంగా వివరించారు. పలువురు వైద్య సిబ్బందిచే ప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు నివారణ చర్యలపై ప్రత్యక్షంగా చూపించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ- కె.శివరాం, పీహెచ్ఎన్- యం.రంగమ్మ, హెల్త్ సూపర్ వైజర్ లు బి.వి.రమణ, ఆర్. చంద్రకళ , యస్.టి.యల్.యస్- అబీద్ బాషా, ఎంఎల్ హెచ్పి లు రూరల్ మరియు అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా సూరసింగనపల్లి

## శ్రీశ్రీశ్రీ అంకాలమ్మ ఊరు దేవర మహోత్సవం

### అమ్మవారిని దర్శించుకున్న జనసేన నేత వాసగిరి మణికంఠ





అనంతపురం : అనంతపురం జిల్లా గుంతకల్లు నియోజకవర్గం, గుత్తి మండలం సూరసింగనపల్లి గ్రామంలో 5 సంవత్సరాలకు ఒకసారి జరిగే శ్రీశ్రీశ్రీ అంకాలమ్మ ఊరు దేవర మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా జనసేన పార్టీ గుంతకల్లు ఇంచార్జి వాసగిరి మణికంఠ అమ్మవారిని దర్శించుకున్నారు. గ్రామ ప్రజలు మరియు కూటమి నాయకుల ఆత్మీయ ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా వాసగిరి మణికంఠ పాల్గొన్నారు. అనంతరం ఆయనకు శ్రేయోభిలాషులు శాల్వాలు కప్పి, పూల హారాలు వేసి ఘన స్వాగతం పలికారు. ఈ పవిత్రమైన మహోత్సవం సందర్భంగా శ్రీశ్రీశ్రీ అంకాలమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి, గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకొన్నారు. ఈ కార్యక్రమంలో గుత్తి పట్టణ జనసేన అధ్యక్షుడు మరియు మాముడూరు సింగల్ విండో ప్రెసిడెంట్ పాటిల్ సురేష్ జనసేన పార్టీ సీనియర్ నాయకులు గోరంట్ల నాగయ్య రాయల్, వెంకటపతి నాయుడు జిల్లా కార్యక్రమాల నిర్వహణ కమిటీ సభ్యుడు పవర్ శేఖర్, సుంకర నాగరాజు, అమర్, రవి కూటమి నాయకులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కేంద్రం ఉపాధి హామీ పథకానికి నిధులు కోత విధించి తీవ్ర నష్టాన్ని కలిగిస్తోంది






పుట్టపర్తి : వ్యవసాయ రంగంలో వస్తున్న మార్పులపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుచరిస్తున్న వైఖరి వలన ఉపాధి హామీ పథకం నిధులు లేక నిర్వీర్యం అయిపోతుందని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారాయణ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంగా ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా రెండో మహాసభ పుట్టపర్తి లోని అబ్దుల్ కలాం షాది మహల్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కృష్ణమూర్తి, కార్యదర్శి నారాయణ, సిపిఎం జిల్లా కార్యదర్శి రామకృష్ణ, జిఎల్ నరసింహులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఫిరంగి ప్రవీణ్ కుమార్, జిల్లా అధ్యక్షుడు వెంకటేష్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు హరి, జంగాలపల్లి పెద్దన్న, కార్మిక మహిళ సంఘం నాయకురాలు దిలీషాద్ పాల్గొని ప్రసంగించారు. తోలుత మహాసభలో అమరవీరులకు నివాళు లర్పించారు. సిపిఎం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి బుద్ధదేవ్ భట్టాచార్య, కేరళ మాజీ ముఖ్యమంత్రి సునీత చోప్రా, తెలంగాణ సాయుధ పోరాట నాయకురాలు మల్లు స్వరాజ్యం, జిల్లా నాయకులు పోలా రామాంజనేయులు, బడా సుబ్బిరెడ్డి, రమేష్, సభలో నివాళు లర్పించారు. అనంతరం రాష్ట్ర కార్యదర్శి నారాయణ మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో వస్తున్న మార్పులపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న విధానాలు గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్రలో భాగంగా ఉపాధి హామీ చట్టానికి నిధులు కోత విధించి తీవ్రమైనటువంటి నష్టాన్ని కలిగిస్తుందనీ, దీనిపై రాబోయే కాలంలో కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి ఉపాధి హామీ చట్టాన్ని రక్షించుకోవడానికి ఒక వేదిక కానుందనీ తెలిపారు. అనంతరం ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం కార్యవర్గ సభ్యులు కృష్ణమూర్తి మాట్లాడుతూ వ్యవసాయ కార్మిక సంఘం క్షేత్రస్థాయిలో గ్రామాల్లో విస్తరించాలని మరింత లోతుగా పనిచేయాలని, జిల్లా మండల గ్రామ కమిటీలు ఏర్పాటు చేసి ఐక్యతతో పని చేయాలని, భూ , రైతు సమస్యలపై నిరంతరం పోరాడుతూ ప్రభుత్వ భూములు పేదలకు పంచాల్సింది పోయి పేదల భూములను పెట్టుబడిదారులకు, దారా దత్తం చేస్తున్నారని, కార్మిక శ్రమశక్తి రేటు పెంచకుండా చట్టాన్ని మొత్తం మార్చేందుకు కుట్రలు పన్నారని, కార్మిక వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగట్టాలని అందుకోసం కార్మికులు పోరాటాలు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ వ్యవసాయ కార్మికులకు జిల్లా వ్యాప్తంగా ఎలాంటి సమస్యలు వచ్చిన సిపిఎం పార్టీ అండగా ఉంటుందని, ఈ సమస్యలు తీర్చడానికి పోరాటాలు సైతం చేస్తామని, ముఖ్యంగా వ్యవసాయ కార్మిక సంఘం బోలోపేతానికి కృషి చేయాలని కోరారు. అనంతరం శ్రీ సత్య సాయి జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం నూతన కార్యవర్గాన్ని పదమూడు సభ్యులను ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షునిగా వెంకటేష్, కార్యదర్శిగా ఫిరంగి ప్రవీణ్ కుమార్, సభ్యులుగా నరసింహులు, పెద్దన్న రమాదేవి, స్వర్ణలత, వెంకటేష్, తదితరులను ఎన్నుకున్నారు. వీరు ఎంపికను అందరూ ఆమోదించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి పైపల్లి, గంగాధర్, పెదపల్లి బాబా, మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు లక్ష్మీనారాయణ, బ్యాల అంజి, ఆఫీస్ బేరర్ సిద్దు, జిల్లాలోని కార్మిక సంఘాల ప్రతినిధులు, రైతు కూలీలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పల్లె సింధూర కృషితో త్వరలో త్రాగునీటి పనులు

# ప్రారంభించనున్న జిందాల్ కంపెనీ



పుట్టపర్తి : పుట్టపర్తి నియోజకవర్గ ప్రజల దాహార్తి తీర్చేందుకు కీలకమైన సమగ్ర త్రాగునీటి ప్రాజెక్టుకు పునర్జీవం లభించిందని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తెలిపారు. మంగళవారం ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గతంలో 2017-18 లో అప్పటి పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ప్రత్యేక కృషితో రూ.100 కోట్లతో మంజూరైన ప్రాజెక్టు పనులు ప్రారంభమై మధ్యలోనే ఆగిపోయాయన్నారు. ఈ ప్రాజెక్టును మళ్లీ ప్రారంభించేలా పుట్టపర్తి ఎమ్మెల్యే కృషి ఫలించింది అని తెలిపారు. 2017-18 సంవత్సరంలో అప్పటి రాష్ట్ర మంత్రిగా పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె రఘునాథ్ రెడ్డి ప్రత్యేక చొరవతో రూ.100 కోట్లతో ఈ త్రాగునీటి ప్రాజెక్టు పనులను కొత్తచెరువు నాగలకట్ట సమీపంలోని బుక్కపట్నం చెరువు ప్రాంతంలో ఈ సమగ్ర త్రాగునీటి పథకానికి అప్పటి మంత్రి శంకుస్థాపన చేశారన్నారు. ఈ పనులను అప్పటి ప్రభుత్వంలో మెగా ఇంజనీరింగ్ కంపెనీ ద్వారా 18 శాతం పనులు పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా పుట్టపర్తి ప్రాంతంలోని సుమారు 10 వేల మందికి ఇంటింటికి త్రాగునీరు అందించాలని ఉద్దేశంతో (ఏఐఐబి) ఏషియన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్మెంట్ బ్యాంక్ (ఆసియా మౌలిక సదుపాయాల పెట్టుబడి బ్యాంకు) సహకారంతో అప్పటి టిడిపి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక సహకారంతో రూ 100 కోట్ల సమగ్ర త్రాగునీటి పథకం మంజూర అయిందన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని ప్రాంతాల్లోని ప్రజలకు సుమారు 7 ఓవర్ హెడ్ ట్యాంకులు, 90 లక్షల లీటర్లు సామర్థ్యం కలిగిన ఒక భారీ నీటి సంపు నిర్మాణం చేసేలా సుమారు 15 కిలోమీటర్లు పైపులైను ద్వారా నీటి సరఫరా చేపట్టేలా ఈ ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశం అని తెలిపారు.

వైసిపి నిర్లక్ష్యం వల్ల ఆగిపోయిన సమగ్ర త్రాగునీటి పథకం.

### దీని ఫలితంగా ప్రభుత్వంపై రూ.56 కోట్ల అదనపు భారం .

2014 నుంచి 2019 మధ్య కొనసాగిన టీడీపీ ప్రభుత్వంలో ఈ ప్రాజెక్ట్ 2017 -18 లో మంజూరైన ఈ ప్రాజెక్టు పనులు కొంతవరకు కొనసాగాయన్నారు. ఆ తర్వాత ఏర్పడిన వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా ఈ ప్రాజెక్టును పనులు చేపట్టకుండా మధ్యలోనే గాలికి వదిలేసారన్నారు. దీని ఫలితంగా ప్రజలకు త్రాగునీటి సమస్య మరింత తీవ్రంగా మారిందన్నారు. దీనికి తోడు మంజూరైన 100 కోట్లలో 82 కోట్లు పనులు చేయకపోవడంతో ఆ నిధులు వెనక్కి వెళ్లిపోయాయన్నారు. ఆ పథకం కూడా వైసిపి ప్రభుత్వం రద్దు చేశారని గుర్తు చేశారు. గత వైసిపి ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఈ ప్రాజెక్టు వ్యయంపై సుమారు రూ.56 కోట్ల వరకు అదనంగా పెరిగి, ప్రభుత్వంపై మళ్ళీ అదనపు భారం పడిందన్నారు. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని పుట్టపర్తి ప్రజలకు శాశ్వతంగా త్రాగునీటి పథకాన్ని పునరుద్ధించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి ఎమ్మెల్యే ప్రత్యేకంగా తీసుకెళ్లినట్లు తెలిపారు. ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంతో సానుకూలంగా స్పందించి తిరిగి ప్రాజెక్టును మళ్లీ పునరుద్ధరించేలా కూటమి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసి సుమారు 136 కోట్లతో ఈ సమగ్ర త్రాగునీటి పథకం పనులు సాగేలా ఎమ్మెల్యే ప్రత్యేక కృషితో ఉత్తర్వులు తీసుకొచ్చారన్నారు. ఎమ్మెల్యే పట్టుదల చిత్తశుద్ధితో మాజీ మంత్రి నిరంతర ప్రయత్నాల ఫలితంగా ఇప్పుడు పుట్టపర్తి ప్రజల దాహార్తి కోసం రూ.136 కోట్లతో బృహత్తరమైన సమగ్ర త్రాగునీటి ప్రాజెక్టు మంజూర అయిందని తెలిపారు. ఈ ప్రాజెక్టు పనులు జిందాల్ కంపెనీ ఆధ్వర్యంలో అతి త్వరలో పనులు ప్రారంభించి వేగంగా నిర్మాణ పనులు చేపట్టే విధంగా ఎమ్మెల్యే ఒక లక్ష్యంగా పనిచేస్తున్నారన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే పుట్టపర్తి మున్సిపాలిటీలో సుమారు 15 వేల కుటుంబాలకు శాశ్వత త్రాగునీటి సౌకర్యం అందుబాటులోకి రానందన్నారు. ఎమ్మెల్యే కృషిని స్థానిక ప్రజలు అభినందిస్తూ, ఈ ప్రాజెక్టు త్వరగా పూర్తవాలని పుట్టపర్తి ప్రజలు ఆశాభావం వ్యక్తం చేశారు.

# సినీ హీరో నుంచి సీఎం వరకు..

తమిళనాడు ప్రజలు తాజా ఎన్నికల్లో సంచలన తీర్పు ఇచ్చి వారసత్వ రాజకీయా లను తిరస్కరించారు. అందుకే దేశ వ్యాప్తంగా 4 రాష్ట్రాల్లో, ఒక కేంద్రపాలిత ప్రాంతంలో ఎన్నికలు జరిగితే అందులో తమిళనాడు ఎన్నికల ఫలితాలు దేశంలోనే ప్రతిష్టాత్మకంగా నిలిచాయి. దళపతి విజయ్ సినీ రంగంలో ఎంతో ఫ్యాన్ ఫాలోయింగ్ ఉన్న నటుడు. తాను రాజ కీయాల్లోకి ప్రవేశించి రాజకీయ పార్టీని పెట్టి కేవలం రెండేళ్లలో ఏ పార్టీతో పొత్తు పెట్టుకోకుండా ఒంటరిగా పోటీ చేసి అధి కారంలోకి వచ్చి దక్షిణ భారత రాజకీయాల్లో కొత్త మార్పుకు నాంది పలికారు. తమిళనాడులో గతంలో ఎంతో మంది రాజకీయం గా అరగేంట్రం చేయడానికి ప్రయత్నించినా వారికి ఆశించినంతగా ప్రజల మద్దతు లభించలేదు. కానీ విజయ్ తన పార్టీ స్థాపించిన కేవలం రెండేళ్లలో అధి కారాన్ని చేపట్టి దక్షిణ భారతదేశ రాజకీయాలను ఒకేసారి తనవైపుకు తిప్పుకున్నారు.

### పార్టీ స్థాపించిన రెండేళ్లలోనే..

దేశంలో జాతీయ పార్టీలు, వారసత్వ రాజకీయాల మధ్య విజయ్ 2024 ఫిబ్రవరిలో తన పార్టీని స్థాపించారు. ఎలాంటి రాజకీయ అనుభవం లేక పోయినా సామాజిక సేవా కార్యక్రమాలు, సందేశాత్మక సినిమాల ద్వారా ప్రజల్లో విశ్వాసం సంపాదించారు. ఫ్యాన్ ఫాలోయింగ్‌తో ప్రజాసేవను విస్తరించి, తక్కువ సమయంలోనే పెద్ద ఎత్తున మద్దతు పొందారు. దక్షిణ భారతదేశంలో ఎన్టీఆర్ తర్వాత విజయ్ మాత్రమే ఇంత తొందరగా సినీ ఫేమ్ నుంచి రాజకీయాలలో ఎదిగారు. అంతే స్థాయిలో ప్రజల సంపూర్ణ మద్దతును కూడగట్టడంలో సఫలం చెందారు. అయితే తన పార్టీ టీవీకే తమిళగ వెట్రి కళగం స్థాపించిన 2024 ఫిబ్రవరి 2న పార్టీ విధి విధానాలను తెలిపిన నాడే ఆయన జెండా ఎజెండాను వివరించారు. జాతీయ పార్టీలతో కలిసి పని చేసేది లేదని ఒంటరిగానే బరిలో ఉంటామని ప్రకటించి, "ప్రజల కోసం, ప్రజలతో, ప్రజల్లో ఒకరిగా" ప్రజాస్వామ్య, లౌకికవాద విధానాలతో తమిళనాడు అభివృద్ధి కోసం పనిచేస్తామన్నారు. అవినీతి రహితం ధ్యేయంగా పారదర్శక పాలన ప్రధాన ఎజెండా అని వివరించారు.



### 'ఉచితం' హామీలతో..

ఎన్నికలు సమీపిస్తున్న కొద్ది విజయ్ ప్రజల్లో భారీ బహిరంగ సభలు, రోడ్ షోలతో మరింత దగ్గరయ్యారు. ఓ దశలో ఆయనను రాజకీయంగా ఎదుర్కోవడానికి అనేక కుట్రలు చేశారు. ఐటీ దాడులు చేయించడం, విజయ్ పాల్గొన్న బహిరంగ సభలో తొక్కిసలాట జరిగితే దానిని రాజకీయ విమర్శలు చేస్తూ కుట్ర చేసే ప్రయత్నం చేశారు. అయినప్పటికీ ఆయన ఆస్పత్రికి వెళ్లి బాధిత కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. ఇక ఎన్నికల ప్రచారంలో భాగంగా విజయ్ పెద్దగా ఉచిత పథకాలు ప్రకటించలేదు. అతి స్వల్ప హామీలను ప్రధానంగా చేర్చారు. ప్రతి మహిళకు నెలకు రూ. 2,500, ఏడాదికి 6 ఉచిత గ్యాస్ సిలిండర్లు. వివాహ కానుక కింద ఆడపిల్లల పెళ్లికి 8 గ్రాముల బంగారం పట్టుచీర, ఐదు ఎకరాల లోపు వ్యవసాయ భూమి ఉన్న రైతుల పిల్లలకు, కుటుం బంలో ఎవరికీ ప్రభుత్వ ఉద్యోగం లేని పేద విద్యార్థులకు ఉన్నత విద్య ఉచితం. డిగ్రీ పూర్తి చేసి ఉద్యోగం లేని వారికి నిరుద్యోగ భృతి, విద్యార్థుల తల్లులకు ఏడాదికి రూ. 15,000. రైతులకు రుణమాఫీ, మత్స్యకారుల కుటుంబాలకు రక్షణ కల్పిస్తామన్న హామీతో పాటు నేత కార్మికులకు రూ. 10 లక్షల బీమా లాంటి ప్రధాన అంశాలను మేనిఫెస్టోలో ఉంచారు. ఇక అభ్యర్థుల ఎంపికలోనూ తనదైన శైలిలో చాటుకుని తన కారు డ్రైవర్ కొడుకుకు ఎమ్మెల్యే టికెట్ ఇచ్చి ఎన్నికల్లో పోటీకి దింపారు. ఇటువంటి అనేక కొత్త విభిన్న ఆలోచనలకు గాను తమిళనాడు విజయ్‌ను ఆదరించింది.

### వారసత్వ రాజకీయాలు చెల్లవంటూ..

వారసత్వం, జాతీయ రాజకీయాల పొత్తుల ముసుగులు చెల్లవంటూ తమిళ గడ్డ నిఖార్సుగా నిల బడ్డది. సినీ రంగం నుంచి వచ్చిన విజయ్ పార్టీని ఇతర సినీ రాజకీయ నేపథ్యం ఉన్న వారితో పోల్చి హేళనగా మాట్లాడారు. నిజానికి ఎంత గొప్ప ఫ్యాన్ ఫాలోయింగ్ ఉన్నా.. ఓటు రూపంలో ఆ అభిమానం మలచడం చాలా కష్టం. కానీ తమిళనాడు ప్రజలు రీల్ హీరో విజయ్‌లో ఉన్న గొప్ప మానవీయ కోణం, మనస్తత్వం, నిబద్ధతలకు కొండంత అండగా నిలిచారు. అందుకే జాతీయ అధికార పార్టీల నడుమ సింగిల్‌గా భారీ విజయాన్ని నమోదు చేసి తమిళనాడు చరిత్రలో మరో కొత్త అధ్యాయానికి నాంది పలికింది. ఇది కేవలం విజయ్ విజయం మాత్రమే కాదు తమిళనాడు ప్రజల విజయం. ఇటువంటి గుణాత్మక మార్పు దక్షిణ భారతదేశంలోనూ మరింత చైతన్యవంతంగా రావాల్సిన అవసరం ఉంది.

# గిర గిరగిర గింగిరాగిరే..

# పాతాళంలోకి రూపాయి

ఇంట్రాడేలో 95కు పడిపోయిన విలువ

చివర్లో 15 పైసలు పెరిగి 94.70 వద్ద ముగింపు



రూపాయి పాతాళంలోకి పడిపోయింది. పశ్చిమాసియాలో ఉద్రిక్తలు మొదలైనప్పటి నుంచి వేగంగా క్షీణిస్తున్న రూపాయి మారకం విలువ సోమవారం భారీగా పతనం చెందింది. డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ తొలిసారిగా 95 మార్క్‌ను అధిగమించింది. ఇంట్రాడేలో 95.22 కనిష్ఠాన్ని తాకిన రూపాయి విలువ ఈ పతనాన్ని అడ్డుకట్ట వేయడానికి రిజర్వ్‌బ్యాంక్‌రంగంలోకి దిగడంతో చివర్లో 15 పైసలు ఎగబాకి 94.70 వద్ద ముగిసింది. 165 పైసల శ్రేణిలో కదలాడిన డాలర్-రూపీ ఎక్స్చేంజ్ రేటు వరుసగా 31 రోజులుగా పతనం చెందుతూనే ఉన్నది. రిజర్వ్‌బ్యాంక్ ప్రతీరోజూ ట్రేడింగ్ ముగింపు నాటికి ఆన్‌షోర్ మార్కెట్లో బ్యాంకులు 100 మిలియన్ డాలర్ల వరకే ఓపెన్ పొజిషన్లు ఉంచుకునేలా కొత్త నిబంధనలు తీసుకొచ్చింది. ఫారెక్స్ మార్కెట్ ప్రారంభంలో 128 పైసలు లాభపడి 93.57కి చేరుకున్నది. పశ్చిమాసియాలో యుద్ధం మొదలైనప్పటి నుంచి ఇప్పటి వరకు రూపాయి విలువ 4 శాతానికి పైగా పతనం చెందింది. మార్చి 27న 94.82 వద్ద కనిష్ఠాన్ని తాకింది. ఆ తర్వాత అంతర్జాతీయ మార్కెట్ల నుంచి వచ్చిన ప్రతికూల అంశాలు రూపాయి పతనాన్ని ఎగదోశాయి. గ్లోబల్ మార్కెట్లో బ్యారెల్ బ్రెంట్ క్రూడాయిల్ ధర 115 డాలర్ల వద్దకు చేరుకోవడం రూపాయి పతనానికి ఆజ్యంపోశాయని ఫారెక్స్ డీలర్ వెల్లడించారు. ముడి చమురు పెరగడంతో దిగుమతుల భారం మరింత పెరుగుతున్నదన్న అంచనాతో మదుపరులు ఆందోళనకు గురయ్యారు.

**2025-26లో 10 శాతం డౌన్**

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రూపాయికి అచ్చిరాలేదు. ఈ ఏడాది ఏకంగా రూపాయి విలువ 10 శాతం వరకు నష్టపోయింది. గడిచిన 14 ఏండ్లలో ఇదే అతిపెద్ద పతనం కావడం విశేషం. 2011-12లో అత్యధికంగా 12.4 శాతం పడిపోయిన విషయం తెలిసిందే. అంతర్జాతీయ ఆర్థిక మార్కెట్లు తీవ్ర ఆటుపోట్లకు గురికావడం, ద్రవ్య లభ్యత పరిస్థితులు మరింత కఠినతరం కావడం రూపాయి పతనానికి ఆజ్యంపోసింది. కరెన్సీ పతనానికి అడ్డుకట్ట వేయడానికి రిజర్వ్‌బ్యాంక్ గత మూడు నెలల్లో 55.073 బిలియన్ డాలర్లను విక్రయించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది.

## భగ్గుమన్న పుత్తడి, వెండి..

# రూ.3,700 పెరిగిన తులం ధర

రూ.7 వేలు అధికమైన కిలో వెండి





పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల కారణంగా గత కొన్ని రోజులుగా తగ్గుతూ వచ్చిన బంగారం, వెండి ధరలు మళ్లీ పుంజుకున్నాయి. దేశ రాజధాని న్యూఢిల్లీ బులియన్ మార్కెట్లో ఈ రెండు లోహాల ధరలు 3 శాతం వరకు ఎగబాకాయని ఆల్ ఇండియా సరఫా అసోసియేషన్ వెల్లడించింది. కిలో వెండి ఏకంగా రూ.2.37 లక్షలకు చేరుకోగా, బంగారం రూ.1.51 లక్షలు అధిగమించింది. బులియన్ మార్కెట్ ముగిసే సమయానికి కిలో వెండి రూ.7 వేలు లేదా 3.04 శాతం అందుకొని రూ.2,37,000కు చేరుకున్నది. గత శుక్రవారం ఈ ధర రూ.2.30 లక్షలుగా ఉన్నది. అలాగే 99.9 శాతం స్వచ్ఛత కలిగిన పదిగ్రాముల గోల్డ్ ధర రూ.3,700 లేదా 2.5 శాతం అధికమై రూ.1,51,500 పలికింది. అంతకుముందు ఇది రూ.1,47,800గా ఉన్నది. పెండ్లిళ్ల సీజన్ ప్రారంభంకావడంతోపాటు అంతర్జాతీయ మార్కెట్ల నుంచి వచ్చిన సానుకూల అంశాలు పసిడి కొనుగోళ్లు ఊపందుకున్నాయని, తద్వారా ధరలు భారీగా పెరిగాయని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ సీనియర్ కమోడిటీస్ సౌమిల్ గాంధీ తెలిపారు. రూపాయి పతనం కూడా ధరలు పెరగడానికి పరోక్షంగా కారణమైందన్నారు. ఈ నెల 2 నుంచి ఇప్పటి వరకు బంగారం ధర రూ.21,300 లేదా 12.3 శాతం తగ్గగా, వెండి రూ.63 వేలు లేదా 21 శాతం చొప్పున పతనం చెందాయి. అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ గోల్డ్ ధర 38.68 డాలర్లు లేదా ఒక్క శాతం బలపడి 4,531.67 డాలర్లకు చేరుకోగా, వెండి 1.35 శాతం అందుకొని 70.72 డాలర్ల వద్ద ట్రేడవుతున్నది.

## సెమాగ్లుటైడ్ ఎగుమతులు ఆరంభించిన హెటిరో

HETERO

ప్రముఖ ఫార్మా దిగ్గజం హెటిరో మరో ఔషధాల ఎగుమతులను ప్రారంభించింది. మధుమేహం, ఊబకాయం చికిత్సలో వాడే జనరిక్ ఔషధం సెమాగ్లుటైడ్ ఇంజెక్షన్ల ఇతర దేశాలకు ఎగుమతులను ప్రారంభించినట్టు కంపెనీ ప్రకటించింది. ఈ మందులను ట్రూగ్లిక్స్, రోల్మోడ్ల్, మోటో జీ బాండ్ల పేరుతో విక్రయించనున్న ఈ ఔషధాలను ఆఫ్రికా, ఆసియా, మధ్యతూర్పు దేశాలకు ఎగుమతి చేస్తున్నట్టు కంపెనీ ఎండీ వంశీకృష్ణ బండి తెలిపారు. ప్రస్తుతం కొన్ని దేశాలకు మాత్రమే ఎగుమతి చేస్తున్న సంస్థ.. దశల వారీగా వీటిని 75 దేశాలకు ఎగుమతి చేయనున్నట్టు ప్రకటించారు.

# 18.60 లక్షల కోట్ల సంపద ఆవిరి.. రెండురోజుల్లో నష్టపోయిన మదుపరులు



ముంబై, మార్చి 30 : దేశీయ స్టాక్ మార్కెట్ల నష్టాల పరంపర కొనసాగుతున్నది. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులకు తోడు దేశీయ కరెన్సీ విలువ పాతాళానికి పడిపోవడంతో 2025-26 ఆర్థిక సంవత్సరం చివరి రోజు కూడా నష్టాలనే చవిచూశాయి సూచీలు. క్రూడాయిల్ భగ్గుమంటుండటం పతనానికి ఆజ్యంపోసింది. ఆసియా మార్కెట్లు బలహీనంగా ట్రేడవుతుండటం, విదేశీ పెట్టుబడిదారులు భారీగా నిధులను తరలించుకుపోవడం మదుపరుల్లో సెంటిమెంట్‌ను నీరుగార్చిందని దలాల్‌స్ట్రీట్ వర్గాలు వెల్లడించాయి. ఇంట్రాడేలో 1,800 పాయింట్లకు పైగా నష్టపోయిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ 72 వేల పాయింట్ల కిందకు పడిపోయింది. చివరకు మార్కెట్ ముగిసే సమయానికి 1,635.67 పాయింట్లు లేదా 2.22 శాతం నష్టపోయి 71,947.55 వద్ద ముగిసింది. సూచీల్లో 3,563 షేర్లు పతనం కాగా, 876 షేర్లు మాత్రమే లాభపడ్డాయి. మరో సూచీ ఎన్‌ఎస్ఈ నిఫ్టీ 488.20 పాయింట్లు లేదా 2.14 శాతం కోల్పోయి 22,331.40 వద్ద స్థిరపడింది. స్టాక్ మార్కెట్ల భారీ పతనంతో లక్షల కోట్ల మదుపరుల సంపద హారతి కర్పూరంలా కరిగిపోయింది. వరుసగా రెండు రోజుల్లో సెన్సెక్స్ 3,325.9 పాయింట్లు లేదా 4.44 శాతం నష్టపోవడంతో మదుపరులు రూ.18.60 లక్షల కోట్ల సంపదను కోల్పోయారు. బీఎస్ఈలో లైస్టెన కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ విలువ రూ.18,60,662.29 కోట్లు కరిగిపోయి రూ.4,12,41,172.45 కోట్ల(4.36 ట్రిలియన్ డాలర్ల)కు పడిపోయింది. అమెరికా-ఇజ్రాయిల్, ఇరాన్ దేశాల మధ్య యుద్ధం ప్రారంభమైన నాటి నుంచి ఇప్పటి వరకు సెన్సెక్స్ 9,339.64 పాయింట్లు లేదా 11.48 శాతం నష్టపోయింది. పశ్చిమాసియాలో రాజకీయ ఉద్రిక్త పరిస్థితులు నెలకొనడంతో క్రూడాయిల్ ధరలు భగ్గుమనడం, దీంతో ద్రవ్యోల్బణం మరింత పెరిగే అవకాశాలుండటం మదుపరుల్లో సెంటిమెంట్‌ను నీరుగార్చిందని జియోజిట్ ఫైనాన్షియల్ రిసెర్చ్ అధినేత వినోద్ నాయర్ తెలిపారు.

**బజాజ్ ఫైనాన్స్ షేరు 5.09 శాతం పతనం చెంది టాప్ లూజర్‌గా నిలిచింది.**

వీటితోపాటు ఎస్బీఐ, ఇండిగో, బజాజ్‌ఫిన్‌సర్వ్, యాక్సిస్ బ్యాంక్, కొటక్ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్, ట్రెంట్, మహీంద్రా అండ్ మహీంద్రా, అల్ట్రాటెక్ సిమెంట్, ఐటీసీ, ఐసీఐసీఐ బ్యాంక్, సన్‌ఫార్మా, ఏషియన్ పెయింట్, అదానీపోర్ట్స్, ఎటర్నల్, ఎల్‌అండ్‌టీ, హెచ్‌సీఎల్ టెక్నాలజీ, ఇన్ఫోసిస్ షేర్లు ఒక్క శాతానికి పైగా కోల్పోయాయి.

హెచ్‌యూఎల్, టాటా స్టీల్, టైటాన్, మారుతి, టెక్ మహీంద్రా, రిలయన్స్ షేర్లు పతనం చెందాయి.

**పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ షేరు లాభపడింది.**

2025-26 ఆర్థిక సంవత్సరంలో బీఎస్ఈ సెన్సెక్స్ 5,467.37 పాయింట్లు లేదా 7 శాతం నష్టపోగా, నిఫ్టీ కూడా 1,187.95 పాయింట్లు లేదా 5 శాతం కోల్పోయింది.

**నేడు మార్కెట్లకు సెలవు**

మంగళవారం దేశీయ స్టాక్ మార్కెట్లు మూసివేసివుంచనున్నారు. మహావీర్ జయంతి సందర్భంగా బీఎస్ఈ, అటు ఎన్‌ఎస్ఈలు సెలవు పాటించనున్నాయి. అలాగే ఈ శుక్రవారం(ఏప్రిల్ 3) గుడ్‌ఫ్రైడే సందర్భంగా సూచీలు సెలవుపాటించనున్నాయి. దీంతో ఈవారంలో సూచీల ట్రేడింగ్ మూడు రోజులకు పరిమితం కానున్నది.

# MSME । పేరుకే ఎంఎస్ఎంఈ పాలసీ!.. జీవోల ఊసెత్తని రాష్ట్ర సర్కార్..

## రెండు సంవత్సరాలు గడిచినా అమలుకు నోచని వైనం

రెండు సంవత్సరాలు గడిచినా అమలుకు నోచని వైనం

త్వరలోనే ఉత్తర్వులిస్తామని అసెంబ్లీలో ప్రభుత్వ వివరణ



హైదరాబాద్, మార్చి 28 (నమస్తే తెలంగాణ) : ఎంఎస్ఎంఈ రంగం అభివృద్ధి విషయంలో ప్రభుత్వ వైఖరి ఆరంభశూరత్వంగా మారింది. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల(ఎంఎస్ఎంఈ) రంగాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం నూతన పాలసీని ప్రవేశపెట్టి రెండేండ్లు కావాస్తున్నా ఇంతవరకు ఉత్తర్వులు విడుదల చేయకపోవడమే ఇందుకు నిదర్శనం. చిన్నతరహా యూనిట్లు నెలకొల్పాలనుకునేవారు ప్రభుత్వ ఉత్తర్వులకోసం వేయి కళ్లతో ఎదురుచూస్తున్నారు.South Asians & Diaspora రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఎంఎస్ఎంఈ రంగాన్ని అభివృద్ధి చేసేందుకు కొత్త పాలసీని ప్రవేశపెడతామని ప్రకటించింది. సెప్టెంబర్ 2024లో ఎంఎస్ఎంఈ పాలసీ ప్రవేశపెట్టింది. ఇందులో భాగంగా రాబోయే ఐదేండ్లలో రూ.4వేల కోట్ల పెట్టుబడితో 25వేల కొత్త యూనిట్లు, 5 లక్షల ఉద్యోగాలు సృష్టించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు ప్రకటించింది. పరిశ్రమలకు అవసరమైన భూములు, రుణాలు, ముడి సరుకు, సాంకేతికత, నైపుణ్యం, మారెటింగ్ తదితర ఆరు ప్రధాన సవాళ్లను పరిషరించడంపై ఈ పాలసీ దృష్టి సారిస్తున్నట్టు తెలిపారు.తెలంగాణ పర్యాటకం ఇందులో ముఖ్యంగా బీఆర్ఎస్ ప్రభుత్వం అమలుచేసిన టీ-ఐడియా, టీ-ప్రైడ్ పథకాల్లోని ప్రోత్సహకాలనే కాస్త అటుఇటుగా మార్చి అమలుచేయాలని నిర్ణయించారు. మూలధన పెట్టుబడిపై 25శాతం వరకు సబ్సిడీలు, ప్రత్యేక ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటు, ప్రైవేట్ ఫ్లాటెడ్ ఫ్యాక్టరీల ఏర్పాటు, సిడ్బీతో కలిసి మౌలిక సదుపాయాల కల్పన తదితర అంశాలను చేర్చారు. అంతేకాకుండా ఎస్సీ, ఎస్టీలకు కేటాయించే భూములకు సంబంధించి గతంలో 33శాతం రాయితీ ఉండగా, కొత్త పాలసీలో దాన్ని 50 శాతానికి పెంచారు. జీఎస్‌డీపీలో ఎంఎస్ఎంఈల వాటాను 10 శాతం పెంచాలని, స్థానిక ఉత్పత్తులను ప్రోత్సహించాలని, ఈ-కామర్స్ ద్వారా మార్కెట్ అవకాశాలను విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. టాటా టెక్నాలజీస్ సౌజన్యంతో రాష్ట్రంలోని 65 ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు(ఏటీసీ)గా మార్చడం ద్వారా పరిశ్రమలకు నైపుణ్యం గల సిబ్బందిని అందించాలని నిశ్చయించారు. స్కిల్ యూనివర్శిటీ ఏర్పాటుచేసి పరిశ్రమలకు నైపుణ్యాలను వృద్ధి చేయాలని నిర్ణయించారు.

**కేంద్ర పథకాలు తమవిగా చెప్పుకుంటున్న సర్కార్**

అయితే, పాలసీకి సంబంధించి ఘనంగా మార్గదర్శకాలు రూపొందించిన ప్రభుత్వం, ఇంతవరకు ఉత్తర్వులు జారీ చేయలేదు. ఇటీవల అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు ఎంఎస్ఎంఈల ప్రోత్సాహానికి తీసుకుంటున్న చర్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. దీనిపై ప్రభుత్వం స్పందిస్తూ.. నూతన ఎంఎస్ఎంఈ పాలసీని తెచ్చినట్టు, మార్గదర్శకాలు కూడా రూపొందించినట్టు, త్వరలోనే ఉత్తర్వులు జారీచేస్తామని వెల్లడించింది. అంతేకాకుండా పీఎంఈజీపీ, పీఎంఎఫ్ఎంఈ, పీఎం విశ్వకర్మ తదితర కేంద్ర ప్రభుత్వ పథకాలతో ఎంఎస్ఎంఈలకు సహకారం అందిస్తున్నట్టు తెలిపింది. పాలసీ ప్రవేశపెట్టి రెండేండ్లు కావస్తున్నా ఇంతవరకు ఉత్తర్వులు జారీచేయకపోగా, కేంద్ర ప్రభుత్వ పథకాలను తాము అమలు చేస్తున్నట్టు చెప్పడం విమర్శలకు తావిస్తున్నది. కొత్త పాలసీ అమల్లోకి వస్తే అదనపు ప్రయోజనాలు పొందవచ్చనే ఉద్దేశంతో చాలామంది పారిశ్రామికవేత్తలు ఎదురుచూస్తున్నారు.

**ఎంఎస్ఎంఈ పాలసీ-2024 ప్రధానాంశాలు..**

ఆర్థిక ప్రోత్సాహకాలు, స్థిర మూలధన పెట్టుబడిపై 25శాతం సబ్సిడీ.

మహిళలు, ఎస్సీ/ఎస్టీ పారిశ్రామికవేత్తలకు 20శాతం అదనపు సబ్సిడీ.

మౌలిక సదుపాయాలు, ఎంఎస్ఎంఈ పార్‌లు, ప్రైవేట్ ఫ్లాటెడ్ ఫ్యాక్టరీలు.

నిధుల లభ్యత, కష్టాల్లో ఉన్న పరిశ్రమలకు మద్దతుగా ప్రత్యేక 'నిధి' ఏర్పాటు.

సిడ్బీతో కలిసి ప్రత్యేక సదుపాయాలు

65 ఐటీఐలను టాటా గ్రూప్‌తో కలిసి అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు

పరిశ్రమల శాఖలో ప్రత్యేక విభాగం(డెడికేటెడ్ వింగ్), 40 కీలక పారామీటర్లతో నిరంతర పర్యవేక్షణ.

ముఖ్య లక్ష్యాలు..

రాష్ట్ర జీఎస్డీపీలో ఎంఎస్ఎంఈల వాటా10 శాతం పెంచడం.

స్థానిక తయారీని ప్రోత్సహించడం, ఈ-కామర్స్ ద్వారా మారెట్ అవకాశాలు విస్తరించడం.

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సీఎఫ్‌సీ మరియు సీబీటీఎఫ్‌ల బలోపేతం.

# FII । ఎఫ్ఐఐలకు యుద్ధ భయాలు..

# మార్చి నెలలో లక్ష కోట్ల రూపాయలకు పైగా వెనుకకు



న్యూఢిల్లీ, మార్చి 28: విదేశీ సంస్థాగత పెట్టుబడిదారుల(ఎఫ్ఐఐ)పై యుద్ధమేఘాలు కమ్ముకున్నాయి. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు రోజురోజుకు పెరుగుతుండటం వీరిలో ఆందోళన నెలకొన్నది. దీంతో దేశీయ ఈక్విటీ మార్కెట్లో లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టిన వీరు ప్రస్తుతం వీటిని వెనక్కి తీసుకునే పనిలో పడ్డారు. అమెరికా-ఇజ్రాయెల్, ఇరాన్ దేశాల మధ్య యుద్ధం ప్రారంభమైన నాటి నుంచి ఇప్పటి వరకు అంటే నెల రోజుల్లో దేశీయ ఈక్విటీ మార్కెట్ల నుంచి లక్ష కోట్ల రూపాయల పెట్టుబడులను తరలించుకుపోయారు. మార్చి నెలలో ఏకంగా రూ.1,12,244 కోట్ల పెట్టుబడులను ఉపసంహరించుకున్నట్టు నేషనల్ సెక్యూరిటీస్ అండ్ డిపోజిటరీర్స్ లిమిటెడ్(ఎన్ఎస్‌డీఎల్) తాజా గా విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. ఒక నెలలో రికార్డు స్థాయిలో నిధులను వెనక్కి తీసుకోవడం ఇదే తొలిసారి. గతంలో అక్టోబర్ 2024లో రూ.94,017 కోట్ల తరలింపు తర్వాత ఇదే గరిష్ఠ స్థాయి కావడం విశేషం. ఈక్విటీలతోపాటు డెబిట్, క్రెడిట్ మార్కెట్ల నుంచి ఎఫ్ఐఐలు రూ.1,23,688 కోట్ల విక్రయాలు జరిపారు. అలాగే జనవరి నుంచి మార్చి మధ్యకాలంలో రూ.1,15, 124 కోట్ల పెట్టుబడులను వెనక్కి తీసుకున్నారు. ఫిబ్రవరిలో రూ.22,615 కోట్ల పెట్టుబడులు పెట్టిన ఎఫ్ఐఐలు.. ఆ మరుసటి నెలలో రివర్స్‌గేర్‌ను వేశారు. ఇదే సమయంలో ఎఫ్ఐఐలు మ్యూచువల్ ఫండ్లలో రూ.1,398 కోట్ల పెట్టుబడులు పెట్టడం విశేషం.

**చమురు ధరలు కూడా..**

ఉద్రిక్త పరిస్థితుల కారణంగా చమురు ధరలు భగ్గుమంటున్నాయి. దీంతో చమురును అత్యధికంగా దిగుమతి చేసుకుంటున్న దేశాల్లో ముందు వరుసలో భారత్ ఉండటంతో విదేశీ మదుపరులు ఆందోళనకు గురవుతున్నారు. ఫలితంగా భవిష్యత్తులో ఈక్విటీలు కుప్పకూలే ప్రమాదం ఉన్నదని గుర్తించిన ఎఫ్ఐఐలు..ముందుగానే తమ పెట్టుబడులను వెనక్కి తీసుకుంటున్నారని దలాల్‌స్ట్రీట్ వర్గాలు వెల్లడించాయి. రంగాలవారీగా చూస్తే ఆర్థిక సేవల రంగాల్లో పెట్టుబడుల్లో రూ.31,831 కోట్లను వెనక్కి తీసుకున్న ఎఫ్ఐఐలు..ఆటోమొబైల్ రంగం నుంచి రూ. 4,807 కోట్లను ఉపసంహరించుకున్నట్టు నివేదిక వెల్లడించింది. ఇదే సమయంలో క్యాపిటల్ గూడ్స్‌లో రూ.3,897 కోట్ల పెట్టుబడులు పెట్టిన విదేశీ మదుపరులు..కెమికల్స్, కన్స్యూమర్ సర్వీసెస్, మెటల్, మైనింగ్ రంగాల్లో రూ.1,000 కోట్ల నిధులను చొప్పించారు. దేశ ఆర్థిక పరిస్థితులు, కార్పొరేట్ల ఫలితాల ఆధారంగా విదేశీ మదుపరులు దృష్టి సారిస్తున్నారని, వీటికి తోడు పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు కూడా పెట్టుబడుల ఉపసంహరణకు కారణాలని బీఎన్‌పీ పరిబాస్ వెల్లడించింది.

## ఎండాకాలంలో పెరుగు తినేటప్పుడు

## ఈ తప్పులు అస్సలు చేయొద్దు.. అమృతం కాస్త విషంగా మారుతుంది..



ఎండలు మండిపోతున్నాయి. భానుడి భగభగలకు ఉపశమనం పొందడానికి ప్రతి ఒక్కరూ పెరుగు, మజ్జిగ, లస్సీలను ఆశ్రయిస్తుంటారు. అయితే చల్లదనాన్ని ఇస్తుందని మనం నమ్మే పెరుగు, అందరికీ అన్ని సమయాల్లోనూ మేలు చేయదు. పెరుగును తీసుకునే విధానంలో చిన్న పొరపాటు చేసినా కడుపు ఉబ్బరం, మొటిమలు, ఒళ్లు వేడెక్కడం వంటి సమస్యలు తలెత్తుతాయని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. అసలు పెరుగును వేసవిలో ఎలా తీసుకోవాలో తెలుసుకుందాం..

అందరికీ పెరుగు సరిపడదా:

పెరుగులో ప్రోబయోటిక్స్, కాల్షియం, ప్రోటీన్ వంటి అద్భుతమైన పోషకాలు ఉంటాయి. ఇది జీర్ణక్రియకు మేలు చేస్తుందనేది వాస్తవమే అయినా శరీర తత్వాలను బట్టి ఫలితాలు మారుతుంటాయి. చాలా మంది ఫ్రిజ్ నుండి తీసిన వెంటనే చల్లచల్లని పెరుగును ఆరగిస్తారు. ఇది జీర్ణవ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. రాత్రి వేళల్లో పెరుగు తీసుకోవడం వల్ల జలుబు, గొంతు సంబంధిత సమస్యలు లేదా అజీర్ణం వచ్చే అవకాశం ఉంది. పెరుగు తిన్న తర్వాత మొటిమలు లేదా దద్దుర్లు వస్తుంటే మీ శరీరానికి పెరుగు పడటం లేదని అర్థం.

అందరికీ పెరుగు సరిపడదా:

పెరుగులో ప్రోబయోటిక్స్, కాల్షియం, ప్రోటీన్ వంటి అద్భుతమైన పోషకాలు ఉంటాయి. ఇది జీర్ణక్రియకు మేలు చేస్తుందనేది వాస్తవమే అయినా శరీర తత్వాలను బట్టి ఫలితాలు మారుతుంటాయి. చాలా మంది ఫ్రిజ్ నుండి తీసిన వెంటనే చల్లచల్లని పెరుగును ఆరగిస్తారు. ఇది జీర్ణవ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. రాత్రి వేళల్లో పెరుగు తీసుకోవడం వల్ల జలుబు, గొంతు సంబంధిత సమస్యలు లేదా అజీర్ణం వచ్చే అవకాశం ఉంది. పెరుగు తిన్న తర్వాత మొటిమలు లేదా దద్దుర్లు వస్తుంటే మీ శరీరానికి పెరుగు పడటం లేదని అర్థం.

ఆయుర్వేదం ఏం చెబుతోంది?:

ఆయుర్వేద శాస్త్రం ప్రకారం పెరుగును బరువైన ఆహారంగా పరిగణిస్తారు. ముఖ్యంగా ఎండలు ఎక్కువగా ఉన్నప్పుడు చిక్కటి పెరుగును నేరుగా తీసుకోవడం వల్ల శరీరంలో వేడి పెరగడం, అలసట లేదా వడదెబ్బ తగిలే అవకాశం ఉంటుంది. అందుకే అనాది కాలం నుండి మన పెద్దలు పెరుగును నేరుగా తినడం కంటే మజ్జిగ రూపంలో తీసుకోవాలని సూచించేవారు.

ఆయుర్వేదం ఏం చెబుతోంది?:

ఆయుర్వేద శాస్త్రం ప్రకారం పెరుగును బరువైన ఆహారంగా పరిగణిస్తారు. ముఖ్యంగా ఎండలు ఎక్కువగా ఉన్నప్పుడు చిక్కటి పెరుగును నేరుగా తీసుకోవడం వల్ల శరీరంలో వేడి పెరగడం, అలసట లేదా వడదెబ్బ తగిలే అవకాశం ఉంటుంది. అందుకే అనాది కాలం నుండి మన పెద్దలు పెరుగును నేరుగా తినడం కంటే మజ్జిగ రూపంలో తీసుకోవాలని సూచించేవారు.

మజ్జిగకు ప్రాధాన్యత ఇవ్వండి:

రుగులో తగినన్ని నీళ్లు పోసి బాగా చిలకాలి. అందులో చిటికెడు ఉప్పు, వేయించిన జీలకర్ర పొడి కలపాలి. ఇలా చేయడం వల్ల మజ్జిగ తేలికగా మారి, త్వరగా జీర్ణమవుతుంది. ఇది శరీరానికి అసలైన చల్లదనాన్ని ఇస్తుంది. ఫ్రిజ్ లోని చల్లటి పెరుగును నేరుగా తినకుండా, కనీసం అరగంట ముందే బయట ఉంచి అది సాధారణ ఉష్ణోగ్రతకు వచ్చాకే ఉపయోగించాలి. తీపి లస్సీ ఇష్టపడే వారు చక్కెర మోతాదును తగ్గించాలి. అతిగా తీపి ఉండే లస్సీ బరువు పెరగడానికి, నిద్రకు ఆటంకం కలిగించడానికి కారణమవుతుంది.

మజ్జిగకు ప్రాధాన్యత ఇవ్వండి:

రుగులో తగినన్ని నీళ్లు పోసి బాగా చిలకాలి. అందులో చిటికెడు ఉప్పు, వేయించిన జీలకర్ర పొడి కలపాలి. ఇలా చేయడం వల్ల మజ్జిగ తేలికగా మారి, త్వరగా జీర్ణమవుతుంది. ఇది శరీరానికి అసలైన చల్లదనాన్ని ఇస్తుంది. ఫ్రిజ్ లోని చల్లటి పెరుగును నేరుగా తినకుండా, కనీసం అరగంట ముందే బయట ఉంచి అది సాధారణ ఉష్ణోగ్రతకు వచ్చాకే ఉపయోగించాలి. తీపి లస్సీ ఇష్టపడే వారు చక్కెర మోతాదును తగ్గించాలి. అతిగా తీపి ఉండే లస్సీ బరువు పెరగడానికి, నిద్రకు ఆటంకం కలిగించడానికి కారణమవుతుంది.

ఎవరు జాగ్రత్తగా ఉండాలి? :

తరచుగా గ్యాస్, ఎసిడిటీ లేదా కడుపు ఉబ్బరంతో బాధపడేవారు చిక్కటి పెరుగుకు దూరంగా ఉండి, పల్చని మజ్జిగను ఎంచుకోవాలి. చర్మ అలెర్జీలు లేదా దురద ఉన్నవారు పెరుగు మోతాదు తగ్గించి వైద్యుడిని సంప్రదించాలి. షుగర్ లేని లేదా తక్కువ కొవ్వు ఉన్న పెరుగును మాత్రమే తీసుకోవడం ఉత్తమం.

ఎవరు జాగ్రత్తగా ఉండాలి? :

తరచుగా గ్యాస్, ఎసిడిటీ లేదా కడుపు ఉబ్బరంతో బాధపడేవారు చిక్కటి పెరుగుకు దూరంగా ఉండి, పల్చని మజ్జిగను ఎంచుకోవాలి. చర్మ అలెర్జీలు లేదా దురద ఉన్నవారు పెరుగు మోతాదు తగ్గించి వైద్యుడిని సంప్రదించాలి. షుగర్ లేని లేదా తక్కువ కొవ్వు ఉన్న పెరుగును మాత్రమే తీసుకోవడం ఉత్తమం.

పల్లెటూరి పద్ధతే మేలు:

మధ్యాహ్న భోజనంతో పాటు జీలకర్ర మజ్జిగను సేవించే సంప్రదాయం ఇప్పటికీ మన పల్లెల్లో కనిపిస్తుంది. ఇది కేవలం ఆచారం మాత్రమే కాదు, డీహైడ్రేషన్ నుండి మనల్ని కాపాడే గొప్ప వైద్యం. కాబట్టి, పెరుగును అమృతంలా మార్చుకోవాలా లేదా సమస్యగా మార్చుకోవాలా అనేది మనం తీసుకునే పద్ధతిపైనే ఆధారపడి ఉంటుంది.

పల్లెటూరి పద్ధతే మేలు:

మధ్యాహ్న భోజనంతో పాటు జీలకర్ర మజ్జిగను సేవించే సంప్రదాయం ఇప్పటికీ మన పల్లెల్లో కనిపిస్తుంది. ఇది కేవలం ఆచారం మాత్రమే కాదు, డీహైడ్రేషన్ నుండి మనల్ని కాపాడే గొప్ప వైద్యం. కాబట్టి, పెరుగును అమృతంలా మార్చుకోవాలా లేదా సమస్యగా మార్చుకోవాలా అనేది మనం తీసుకునే పద్ధతిపైనే ఆధారపడి ఉంటుంది.

## ఎండ వల్ల ముఖం నల్లబడిందా?..

## ఇంట్లోనే ఇలా క్షణాల్లో మెరిసే చర్మాన్ని పొందండి!



బయట ఎండలు మండిపోతున్నాయి. ముఖ్యంగా తెలుగురాష్ట్రాల్లో రికార్డ్ స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఈ ఎండల కారణంగా చర్మం నిర్జీవంగా మారే అవకాశం ఉంది. కాబట్టి సమ్మర్‌లో చర్మంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం చాలా ముఖ్యం. కాదని లైట్ తీసుకుంటే తక్కువ వయస్సులోనే చర్మం సాగిపోవడం, ముడతలు రావడం వంటి సమస్యలు ఎదురవుతాయి. కాబట్టి సమ్మర్‌లో చర్మం ఆరోగ్యంగా, మెరుస్తా ఉండేందుకు ఎం చేయాలో తెలుసుకుందాం. సమ్మర్‌లో చాలా మంది ఎదుర్కొనే ప్రధాన సమస్య ముఖం నల్లగా మారడం. ఎండవల్ల చర్మం త్వరగా నల్లగా మారుతుంది. ఇలా ఎండ వల్ల మీరు కోల్పోయిన కాంతిని తిరిగి పొందాలన్నా, చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవాలన్నా ఇంట్లో ఉండే రైస్ వాటర్ అద్భుతంగా పనిచేస్తుంది. రైస్ వాటర్‌లో చర్మ సౌందర్యానికి అనుకూలమైన అనేక పోషకాలు ఉంటాయి. ఇవి చర్మానికి తేమను అందించి, మచ్చలను తొలగించి, చర్మాన్ని మృదువుగా చేస్తాయి. కాబట్టి రైస్ వాటర్ ఫేస్ ప్యాక్ ముఖాన్ని ఎలా మెరిపించుకోవాలో చూద్దాం. సమ్మర్‌లో చాలా మంది ఎదుర్కొనే ప్రధాన సమస్య ముఖం నల్లగా మారడం. ఎండవల్ల చర్మం త్వరగా నల్లగా మారుతుంది. ఇలా ఎండ వల్ల మీరు కోల్పోయిన కాంతిని తిరిగి పొందాలన్నా, చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవాలన్నా ఇంట్లో ఉండే రైస్ వాటర్ అద్భుతంగా పనిచేస్తుంది. రైస్ వాటర్‌లో చర్మ సౌందర్యానికి అనుకూలమైన అనేక పోషకాలు ఉంటాయి. ఇవి చర్మానికి తేమను అందించి, మచ్చలను తొలగించి, చర్మాన్ని మృదువుగా చేస్తాయి. కాబట్టి రైస్ వాటర్ ఫేస్ ప్యాక్ ముఖాన్ని ఎలా మెరిపించుకోవాలో చూద్దాం. రైస్ వాటర్‌లో కొన్ని పదార్థాలను కలిపి జల్‌లా తయారు చేసి వాడితే చర్మాన్ని మెరిసేలా చేసుకోవచ్చు. ఈ ఫేస్ ప్యాక్ కోసం మనకు కావాల్సిన పదార్థాలు ్వా కప్పు పచ్చి తెల్ల బియ్యం,1 టేబుల్ స్పూన్ అలోవెరా జెల్, గ్రీన్ టీ: 2 టేబుల్ స్పూన్లు, తేనె: 1 టీస్పూన్, విటమిన్ ఌ క్యాప్సూల్: 1, గ్లిజరిన్:్వా టీస్పూన్ , ఫర్మెంటెడ్ రైస్ వాటర్: 1 టేబుల్ స్పూన్ , కీరదోస రసం: 1 టేబుల్ స్పూన్ రైస్ వాటర్‌లో కొన్ని పదార్థాలను కలిపి జల్‌లా తయారు చేసి వాడితే చర్మాన్ని మెరిసేలా చేసుకోవచ్చు. ఈ ఫేస్ ప్యాక్ కోసం మనకు కావాల్సిన పదార్థాల్ు్వా కప్పు పచ్చి తెల్ల బియ్యం,1 టేబుల్ స్పూన్ అలోవెరా జెల్, గ్రీన్ టీ: 2 టేబుల్ స్పూన్లు, తేనె: 1 టీస్పూన్, విటమిన్ ఌ క్యాప్సూల్: 1, గ్లిజరిన్:్వా టీస్పూన్ , ఫర్మెంటెడ్ రైస్ వాటర్: 1 టేబుల్ స్పూన్ , కీరదోస రసం: 1 టేబుల్ స్పూన్ రైస్ జెల్ తయారీ విధానం: రైస్ వాటర్ జెల్ తయారు చేసుకునేందుకు ముందుగా బియ్యాన్ని రెండుసార్లు శుభ్రంగా కడగాలి. తర్వాత రెండు కప్పుల నీటిలో 15 నిమిషాల పాటు ఉడికించాలి. నీరు తెల్లగా పాల రంగులో మారే వరకు ఉడికించాలి. ఉడికిన మిశ్రమాన్ని చల్లార్చిన తర్వాత మిక్సీలో వేసి మెత్తగా బ్లెండ్ చేయాలి. ఈ పేస్ట్‌ను ఒక పలచని వస్త్రం లేదా జల్లెడ సహాయంతో వడకట్టాలి. ఆ తర్వాత వచ్చిన మిశ్రమాన్ని 30 నిమిషాల పాటు ఫ్రిజ్‌లో ఉంచాలి. రైస్ జెల్ తయారీ విధానం: రైస్ వాటర్ జెల్ తయారు చేసుకునేందుకు ముందుగా బియ్యాన్ని రెండుసార్లు శుభ్రంగా కడగాలి. తర్వాత రెండు కప్పుల నీటిలో 15 నిమిషాల పాటు ఉడికించాలి. నీరు తెల్లగా పాల రంగులో మారే వరకు ఉడికించాలి. ఉడికిన మిశ్రమాన్ని చల్లార్చిన తర్వాత మిక్సీలో వేసి మెత్తగా బ్లెండ్ చేయాలి. ఈ పేస్ట్‌ను ఒక పలచని వస్త్రం లేదా జల్లెడ సహాయంతో వడకట్టాలి. ఆ తర్వాత వచ్చిన మిశ్రమాన్ని 30 నిమిషాల పాటు ఫ్రిజ్‌లో ఉంచాలి. ఈ పేస్ట్ చిక్కబడిన తర్వాత, అందులో అలోవెరా జెల్, గ్రీన్ టీ, తేనె, విటమిన్ ఌ ఆయిల్, గ్లిజరిన్, రైస్ వాటర్, కీరదోస రసం వేసి బాగా కలపాలి. ఇలా తయారైన రైస్ జెల్‌ను ఒక శుభ్రమైన గాజు సీసాలో భద్రపరుచుకోండి.

## 'ఉప్పు' తక్కువగా తీసుకుంటున్నారా? - మీ శరీరంలో జరిగే మార్పులివే!

### ఉప్పు అన్నింటికీ ముప్పే - గుండె, కిడ్నీల

### ఆరోగ్యం మెరుగుపడుతుందంటున్న నిపుణులు!



"వంటల్లో అన్నీ వేసి చూడండి, నన్ను వేసి చూడండి" అంటుందట ఉప్పు. వంటల రుచిలో ఉప్పుదే సింహభాగం. కానీ, అది కాస్త తక్కువైతే పర్లేదు కానీ, ఏ మాత్రం ఎక్కువైనా ఆ పదార్థాలు పక్కన పెట్టేయాల్సిందే. ఉప్పు శరీరంలోని ద్రవ స్థాయిలను నియంత్రిస్తుంది. నరాల సంకేతాలను ప్రసారం చేస్తుంది. కండరాల సంకోచం, సడలింపులో సహాయపడుతుంది. రక్తపోటు, ప్లాస్మా పరిమాణాన్ని నిర్వహించడానికి కూడా ఉప్పు చాలా అవసరం. కానీ, ఉప్పు మితిమిరితే మాత్రం ఆరోగ్యానికి ముప్పు తప్పదంటున్నారు నిపుణులు. అందుకే, ఉప్పు తీసుకునే పరిమాణంలో నియంత్రణ కలిగి ఉండాలని చెబుతున్నారు. ఈ క్రమంలో ఉప్పు తక్కువగా తీసుకుంటే మనం ఆరోగ్యం ఎలా మెరుగుపడుతుందో? వ్యాధుల ముప్పు ఎలా తగ్గుతుందో? ఇప్పుడు తెలుసుకుందాం! ప్రతి ఒక్కరూ ఉప్పు విషయంలో నియంత్రణ కలిగి ఉండాలి. కానీ, చాలామంది సిఫార్సు చేసిన దానికంటే ఎక్కువగానే తీసుకుంటున్నారు. ఫలితంగా అనేక రకాల ఆరోగ్య సమస్యలను కొనితెచ్చుకుంటున్నారు. ఈ క్రమంలో పెద్దలు రోజుకు 2000 మిల్లీగ్రాముల కంటే తక్కువ సోడియం (రోజుకు 5 గ్రాముల కంటే తక్కువ ఉప్పుతో సమానం) లేదా ఒక టీస్పూన్ కంటే కొంచెం తక్కువ తీసుకోవాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ (ఔనూ) సిఫార్సు చేస్తోంది. ఎందుకంటే, ఉప్పు వినియోగం పెరిగినప్పుడు, అది గుండె, రక్తపోటు, మూత్రపిండాలు, ఇతర అవయవాలపై ప్రభావం చూపుతుందంటున్నారు నిపుణులు. అందుకే, ఉప్పు తీసుకోవడం తగ్గించడం చాలా ముఖ్యం.

రక్తపోటును తగ్గిస్తుంది :

అధిక ఉప్పు వల్ల శరీరం నీటిని నిలుపుకుంటుంది. దీనివల్ల రక్త పరిమాణం పెరిగి గుండెపై అదనపు భారం పడుతుందంటున్నారు నిపుణులు. ఇది రక్తపోటును పెంచి, ధమనులపై ఒత్తిడి కలిగించి హైపర్ టెన్షన్‌కు దారితీస్తుందని హెచ్చరిస్తున్నారు. ఈ క్రమంలో ఉప్పును తక్కువగా తీసుకోవడం వల్ల రక్త నాళాలు సడలి, రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. రక్తపోటు స్థిరంగా ఉంటుంది. ఉప్పును కొద్దిగా తగ్గించినా త్వరగా ఫలితాలు కనిపిస్తాయట. తలనొప్పి తగ్గడం, మంచి నిద్ర, మైకం తగ్గడాన్ని మీరు గమనించవచ్చు. దీర్ఘకాలంలో ఇది స్ట్రోక్ ప్రమాదాన్ని తగ్గిస్తుందని, రక్త నాళాల దెబ్బతినకుండా కాపాడుతుందని ంఉఅవఅఉవసఅతీవవ్ఞ పేర్కొంది.

తక్కువ ఉప్పు గుండెను రక్షిస్తుంది :

ఉప్పు ఎక్కువగా తీసుకుంటే, అది రక్త నాళాల పొరలను దెబ్బతీస్తుందంటున్నారు నిపుణులు. ఇది ధమనులలో కొవ్వు పేరుకుపోవడానికి దారితీస్తుందని చెబుతున్నారు. దీనివల్ల ధమనులు మూసుకుపోయి గుండెకు ఆక్సిజన్ అందదు. ఇది కాలక్రమేణా గుండె కండరాలను బలహీనపరుస్తుంది. ఈ క్రమంలో తక్కువ ఉప్పు ఉన్న ఆహారం గుండెపై ఒత్తిడిని తగ్గించి, రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. గుండె లయను స్థిరీకరిస్తుంది. వంటల్లో ఉప్పును తక్కువగా వాడే వారిలో గుండెపోటు వచ్చే అవకాశాలు తక్కువగా ఉన్నట్లు పలు అధ్యయనాల్లో వెల్లడైంది. దీనివల్ల గుండె మరింత సమర్థవంతంగా పనిచేస్తుంది. హృదయ సంబంధ ఆరోగ్యానికి మాత్రమే కాకుండా మూత్రపిండాల వ్యాధిని నివారించడానికి, నిర్వహించడానికి కూడా ఉప్పు తగ్గించాలని పేర్కొంది.

మూత్రపిండాల పనిభారాన్ని తగ్గిస్తుంది :

ఉప్పు ఎక్కువైతే శరీరంలో ద్రవాలు పేరుకుపోవడం, వాపులు రావడం, మూత్రం ద్వారా ప్రోటీన్ బయటకు పోవడం వంటివి జరుగుతాయి. దీర్ఘకాలికంగా ఉప్పును అధికంగా తీసుకోవడం వల్ల మూత్రపిండాలు దెబ్బతినే ప్రమాదం పెరుగుతుందంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో ఉప్పు తగ్గించడం వల్ల ఈ భారం తగ్గుతుందని చెబుతున్నారు.

ద్రవ సమతుల్యత :

అధిక ఉప్పు హైడ్రేషన్‌కు అంతరాయం కలిగిస్తుంది. దీనివల్ల ముఖం ఉబ్బడం, దాహం, నీటి నిలుపుదల వల్ల అలసట కలుగుతుందంటున్నారు నిపుణులు. మీరు తగినంత నీరు తాగినప్పటికీ, కణాలు వాపునకు గురై డీహైడ్రేషన్ లక్షణాలు కనిపిస్తాయని చెబుతున్నారు. ఉప్పు తగ్గించడం వల్ల ఈ సమతుల్యతను తగ్గిపోతుందని తెలియజేస్తున్నారు. ముఖం, అవయవాల వాపు తగ్గుతుందట. శక్తి స్థాయిలు పెరగడంతో పాటు చర్మం మెరుస్తూ, మైగ్రేన్ వంటి సమస్యలు తగ్గుతాయి.

మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది :

ఉప్పు తగ్గించడం వల్ల సంపూర్ణ ఆరోగ్యం మెరుగుపడుతుందంటున్నారు నిపుణులు. ఇది కడుపు అల్సర్లు లేదా కాలేయ ఒత్తిడి వంటి సమస్యలకు కారణమయ్యే శరీర వాపులను తగ్గిస్తుందని చెబుతున్నారు. రక్తపోటు మందులు వంటి ఔషధాల పనితీరును ఇది మెరుగుపరుస్తుంది. జీర్ణక్రియ మెరుగుపడుతుంది. మానసిక పరంగా చూస్తే, మెదడుకు స్థిరమైన రక్త ప్రసరణ జరగడం వల్ల జ్ఞాపకశక్తి పెరుగుతుంది. ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

## ఎవరు, ఎటువైపు తిరిగి పడుకోవాలో తెలుసా? - గర్భిణులు, గురక సమస్య ఉంటే ఇలా చేయండి!

### ఎటు వైపు తిరిగి పడుకుంటే మంచిది? - అసలు

### ఎలా నిద్రపోవాలో మీకు తెలుసా?



ఆరోగ్యానికి ప్రశాంతమైన నిద్ర చాలా అవసరం. ఈ నిద్ర విషయంలోనే చాలామందికి అనేక రకాల ప్రశ్నలు తలెత్తుతుంటాయి. ముఖ్యంగా బోర్లా పడుకోవాలా, వెల్లకిల్లా పడుకోవాలా? లేదంటే ఎడమ, కుడి ఈ రెండింట్లో ఎటు వైపు తిరిగి పడుకుంటే మంచిది? లాంటి సందేహాలు వస్తుంటాయి. ఈ క్రమంలో ఎలా పడుకుంటే ఆరోగ్యానికి మంచిదో ఇప్పుడు తెలుసుకుందాం. మనలో చాలామందికి బోర్లా, వెల్లకిలా పడుకోవడం అలవాటు ఉంటుంది. కానీ, ఈ రెండూ కాకుండా ఎడమవైపు తిరిగి పడుకోవడం చాలా మంచిదంటున్నారు నిపుణులు. ఇలా నిద్రపోవడం వల్ల దీర్ఘకాలంలో మెదడు సంబంధిత సమస్యలు తలెత్తకుండా జాగ్రత్త పడవచ్చుట. చిన్నా పెద్ద అనే తేడా లేకుండా అందరూ ఎడమ వైపు తిరిగి పడుకోవడమే మేలు. దీనివల్ల ఆరోగ్యకరంగా అనేక ప్రయోజనాలు ఉన్నాయి.

జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా :

మన శరీరంలో మెటాబాలిజం సజావుగా జరగాలంటే జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉండాలి. ఈ క్రమంలో ఎడమ వైపు తిరిగి పడుకోవడం వల్ల జీర్ణ వ్యవస్థ ఆరోగ్యం మెరుగుపడుతుందంటున్నారు నిపుణులు. మనం తిన్న ఆహారం జీర్ణం కాగా, మిగిలిన వ్యర్థాలు, టాక్సిన్లు అనేవి మొదట పెద్ద పేగు ప్రారంభ భాగంలోకి చేరుతుంది. ఇది మన శరీరంలో కుడి భాగాన ఉంటుంది. ఆ తర్వాత ఇవి క్రమంగా శరీరానికి ఎడమ వైపు ఉన్న పెద్ద పేగు చివరి భాగమైన పురీష నాళంలోకి వస్తాయట. అయితే, ఎడమ వైపు తిరిగి పడుకున్నప్పుడు గురుత్వాకర్షణ శక్తి కారణంగా కుడి నుంచి ఎడమ వైపు వ్యర్థాలన్నీ సులభంగా కిందకు వెళ్లిపోతాయి. ఫలితంగా, ఉదయాన్నే వ్యర్థాలన్నీ మలం రూపంలో బయటకు వెళ్లిపోతాయి. ఇలా పెద్ద పేగు ఎప్పటికప్పుడు పూర్తిగా ఖాళీ అవ్వడం వల్ల పేగుల ఆరోగ్య మెరుగుపడుతుంది. ఇది పొట్ట ఆరోగ్యానికి, జీర్ణ వ్యవస్థ పనితీరును మెరుగు పరచడానికి దోహదం చేస్తుంది. ఎడమ వైపు తిరిగి పడుకోవడం వల్ల రాత్రిపూట రిఫ్లక్స్ తగ్గి, సంబంధిత జీవన నాణ్యత మెరుగుపడుతుందని పేర్కొంది.

గుండె ఆరోగ్యంగా :

రాత్రి పడుకునేటప్పుడైనా, కాస్త విశ్రాంతి తీసుకునేటప్పుడైనా ఎడమ వైపు తిరిగి పడుకోవడమే మేలంట. ఇలా పడుకోవడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. మనకు గుండె ఎడమ వైపునకు ఉంటుందని అందరికి తెలిసిందే. అదే దిశలో పడుకుంటే గురుత్వాకర్షణ కారణంగా రక్తం సరఫరా బాగా అవుతుంది. ఫలితంగా, గుండెపై ఒత్తిడి తగ్గి, ఆరోగ్యం మెరుగుపడుతుంది.

ప్రెగ్నెన్సీ టైంలో :

గర్భిణులు ఎడమ వైపు తిరిగి పడుకోవడం మంచిదని పేర్కొంది. ఇలా పడుకోవడం వల్ల వీపు, నడుము, వెన్నుముకపై ఒత్తిడి తగ్గి నిద్ర చక్కగా పడుతుంది. ఇంకా గర్భాశయానికి, పిండానికి రక్త ప్రసరణ మెరుగు అవుతుంది.

గురక సమస్యలకు :

ఒక్కోసారి మనకు తెలియకుండానే అతిగా తినేసి, ఆ తర్వాత ఆయాస పడుతుంటాం. అయితే, ఇలాంటప్పుడు ఓ పది నిమిషాలు ఎడమ వైపునకు తిరిగి పడుకోవడం వల్ల ఈ సమస్య నుంచి ఉపశమనం పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు. ఎడమ వైపు తిరిగి పడుకోవడం వల్ల శ్వాస తీసుకోవడం సులభం అవుతుంది. తద్వారా గురక సమస్యకు చెక్ పెట్టవచ్చుట. బోర్లా పడుకుంటే గురకను నివారించడంలో సహాయపడవచ్చు, కానీ మెడ, నడుముపై ఒత్తిడిని కలిగించవచ్చని పేర్కొంది. ఎడమ వైపునకు తిరిగి పడుకోవడం ఆరోగ్యానికి మంచిదే అయినా, ఎప్పుడూ ఒకే భంగిమలో పడుకోలేమంటున్నారు నిపుణులు. అందుకే కాసేపు కుడి వైపు, వెల్లకిలా పడుకున్నా, వీలైనంత ఎక్కువ సమయం ఎడమ వైపునకు పడుకోవాలని చెబుతున్నారు. ఇలా అప్పుడప్పుడూ అన్ని రకాల భంగిమల్లో పడుకోవడం వల్ల శారీరక నొప్పులు రాకుండా చూసుకోవచ్చు. ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. కానీ, వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

## ఖర్జూరం తింటున్నారా? అయితే ఈ విషయాలు తెలుసుకోవాల్సిందే.. అప్పుడే పూర్తి ఆరోగ్యం!

**ఖర్జూరాలు కేవలం రుచికరమైన పండ్లు మాత్రమే కాదు, ఇవి ఆరోగ్యానికి మేలు చేసే పోషకాల గని. ప్రతిరోజూ రెండు ఖర్జూరాలను ఆహారంలో చేర్చుకోవడం వల్ల అనేక ఆరోగ్య సమస్యల నుండి ఉపశమనం పొందవచ్చు. అయితే, వీటిని తినడానికి ఒక సరైన పద్ధతి ఉందని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. ఖర్జూరాలను తినడం వల్ల కలిగే ప్రయోజనాలు, వాటిని తీసుకునే సరైన విధానం గురించి ఇప్పుడు తెలుసుకుందాం...**



ఖర్జూరాలను ఎలా తినాలి?:

చాలామంది ఖర్జూరాలను నేరుగా తింటారు. కానీ, వాటిని రాత్రిపూట నీటిలో నానబెట్టి, మరుసటి రోజు ఉదయం ఖాళీ కడుపుతో తినడం వల్ల అవి సులభంగా జీర్ణమవుతాయి. శరీరానికి పోషకాలు త్వరగా అందుతాయి. అలాగే, రాత్రి పడుకునే ముందు గోరువెచ్చని పాలతో కలిపి తీసుకోవడం వల్ల గాఢ నిద్ర పట్టడమే కాకుండా, శరీరానికి బలం చేకూరుతుంది.

ఖర్జూరాలను ఎలా తినాలి?:

చాలామంది ఖర్జూరాలను నేరుగా తింటారు. కానీ, వాటిని రాత్రిపూట నీటిలో నానబెట్టి, మరుసటి రోజు ఉదయం ఖాళీ కడుపుతో తినడం వల్ల అవి సులభంగా జీర్ణమవుతాయి. శరీరానికి పోషకాలు త్వరగా అందుతాయి. అలాగే, రాత్రి పడుకునే ముందు గోరువెచ్చని పాలతో కలిపి తీసుకోవడం వల్ల గాఢ నిద్ర పట్టడమే కాకుండా, శరీరానికి బలం చేకూరుతుంది.

ఖర్జూరం వల్ల కలిగే ప్రధాన ప్రయోజనాలు:

ఖర్జూరాల్లో ఉండే అధిక ఫైబర్ కంటెంట్ మలబద్ధకం సమస్యను నివారిస్తుంది. ఇది పేగుల ఆరోగ్యాన్ని మెరుగుపరిచి, జీర్ణక్రియ సజావుగా సాగేలా చేస్తుంది. ఇందులో ఐరన్ సమృద్ధిగా ఉంటుంది. ప్రతిరోజూ ఖర్జూరాలు తినడం వల్ల శరీరంలో హిమోగ్లోబిన్ శాతం పెరిగి, రక్తహీనత సమస్య తగ్గుతుంది.

ఖర్జూరం వల్ల కలిగే ప్రధాన ప్రయోజనాలు:

ఖర్జూరాల్లో ఉండే అధిక ఫైబర్ కంటెంట్ మలబద్ధకం సమస్యను నివారిస్తుంది. ఇది పేగుల ఆరోగ్యాన్ని మెరుగుపరిచి, జీర్ణక్రియ సజావుగా సాగేలా చేస్తుంది. ఇందులో ఐరన్ సమృద్ధిగా ఉంటుంది. ప్రతిరోజూ ఖర్జూరాలు తినడం వల్ల శరీరంలో హిమోగ్లోబిన్ శాతం పెరిగి, రక్తహీనత సమస్య తగ్గుతుంది. నీరసంగా ఉన్నప్పుడు రెండు ఖర్జూరాలు తింటే అందులోని సహజమైన గ్లూకోజ్, ఫ్రక్టోజ్ వల్ల శరీరానికి వెంటనే శక్తి లభిస్తుంది. ఖర్జూరాల్లో ఉండే మెగ్నీషియం, సెలీనియం, మాంగనీస్ ఎముకలను దృఢంగా ఉంచడంలో సహాయపడతాయి. వీటిలోని యాంటీ ఆక్సిడెంట్లు మెదడులోని వాపును తగ్గించి, జ్ఞాపకశక్తిని మెరుగుపరచడంలో తోడ్పడతాయి. నీరసంగా ఉన్నప్పుడు రెండు ఖర్జూరాలు తింటే అందులోని సహజమైన గ్లూకోజ్, ఫ్రక్టోజ్ వల్ల శరీరానికి వెంటనే శక్తి లభిస్తుంది. ఖర్జూరాల్లో ఉండే మెగ్నీషియం, సెలీనియం, మాంగనీస్ ఎముకలను దృఢంగా ఉంచడంలో సహాయపడతాయి. వీటిలోని యాంటీ ఆక్సిడెంట్లు మెదడులోని వాపును తగ్గించి, జ్ఞాపకశక్తిని మెరుగుపరచడంలో తోడ్పడతాయి. ఖర్జూరాలు ప్రకృతి ప్రసాదించిన అద్భుతమైన శక్తి నిధులు. వీటిలో ఫైబర్, పొటాషియం, మెగ్నీషియం, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. అయితే ఖర్జూరాలను ఎలా పడితే అలా కాకుండా, సరైన పద్ధతిలో తిన్నప్పుడే పూర్తి ఫలితాలు అందుతాయి. ముఖ్యంగా ఉదయాన్నే ఖాళీ కడుపుతో లేదా రాత్రిపూట పాలతో కలిపి తీసుకోవడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. శరీరానికి తక్షణ శక్తి లభిస్తుంది. ఖర్జూరాలు ప్రకృతి ప్రసాదించిన అద్భుతమైన శక్తి నిధులు. వీటిలో ఫైబర్, పొటాషియం, మెగ్నీషియం, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. అయితే ఖర్జూరాలను ఎలా పడితే అలా కాకుండా, సరైన పద్ధతిలో తిన్నప్పుడే పూర్తి ఫలితాలు అందుతాయి. ముఖ్యంగా ఉదయాన్నే ఖాళీ కడుపుతో లేదా రాత్రిపూట పాలతో కలిపి తీసుకోవడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. శరీరానికి తక్షణ శక్తి లభిస్తుంది.

ఎంత మోతాదులో తినాలి?:

ఆరోగ్యంగా ఉన్నవారు రోజుకు 3 నుండి 5 ఖర్జూరాలను తీసుకోవచ్చు. అయితే, మధుమేహం ఉన్నవారు లేదా బరువు తగ్గాలనుకునే వారు వైద్యుల సలహా మేరకు వీటిని తీసుకోవడం మంచిది. ఖర్జూరాలు ప్రకృతి ఇచ్చిన పౌష్టికాహారం. పైన పేర్కొన్న విధంగా సరైన పద్ధతిలో వీటిని తీసుకోవడం ద్వారా శారీరక మరియు మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. ఈ చిన్న మార్పుతో మీ జీవనశైలిని మరింత ఆరోగ్యవంతంగా మార్చుకోండి.

ఎంత మోతాదులో తినాలి?:

ఆరోగ్యంగా ఉన్నవారు రోజుకు 3 నుండి 5 ఖర్జూరాలను తీసుకోవచ్చు. అయితే, మధుమేహం ఉన్నవారు లేదా బరువు తగ్గాలనుకునే వారు వైద్యుల సలహా మేరకు వీటిని తీసుకోవడం మంచిది. ఖర్జూరాలు ప్రకృతి ఇచ్చిన పౌష్టికాహారం. పైన పేర్కొన్న విధంగా సరైన పద్ధతిలో వీటిని తీసుకోవడం ద్వారా శారీరక మరియు మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు.

# లేడీ బాస్ లుక్.. అదుర్స్ అంటున్న నెటిజన్స్!






బాలీవుడ్ లో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చు కుంటున్న యువ నటి అనీత్ పడ్డా ఇప్పుడు సోషల్ మీడియాలో సెన్సేషన్‌గా మారింది. 'సలామ్ వెంకీ'లో చిన్న పాత్రతో కెరీర్ మొదలుపెట్టి, 'బిగ్ గర్ల్స్ డోంట్ క్రై' సిరీస్‌తో తన నటనతో మెప్పించిన ఈ బ్యూటీ, ఇప్పుడు గ్లామర్ పరంగా కూడా అదరగొడుతోంది. ముఖ్యంగా మోహిత్ సూరి 'సైయారా' చిత్రంతో దేశవ్యాప్తంగా క్రేజ్ సంపాదించుకున్న అనీత్, తాజాగా బ్లాక్ సూట్‌లో పోస్ట్ చేసిన ఫోటోలు నెట్టింట వైరల్ అవుతూ ఫ్యాన్స్‌ను కట్టిపడేస్తున్నాయి. ఆ గ్లామర్ బ్యూటీ గురించి మనము చూద్దాం.. లేడీ బాస్ లుక్: బ్లాక్ సూట్‌లో: సాధారణంగా నటీమణులు చీరలు లేదా వెస్ట్రన్ గౌన్లలో కనిపించడం అలవాటు. కానీ అనీత్ పడ్డా తన స్టైల్ మార్చి ఒక పవర్‌ఫుల్ 'లేడీ బాస్' లుక్‌లో దర్శన మిచ్చింది. బ్లాక్ కలర్ కోట్ ధరించి ఆమె ఇచ్చిన ఫోజులు చూస్తుంటే, బాలీవుడ్‌లో ఒక కొత్త ఫ్యాషన్ ఐకాన్ తయారైంద నిపిస్తోంది. ఇక ఆ డ్రెస్ ఫిట్టింగ్, ఆమె చూపుల్లో ఉన్న కాన్ఫిడెన్స్ నెటిజన్లను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. ఇప్పటివరకు తెరపై ఒక రకమైన పాత్రల్లో చూసిన ప్రేక్షకులు, ఆమెలోని ఈ మోడ్రన్ అండ్ స్టైలిష్ యాంగిల్‌ను చూసి "అదుర్స్" అంటూ కామెంట్లతో ముంచెత్తుతున్నారు. వెంకీ నుండి సైయారా వరకు: అనీత్ పడ్డా ప్రయాణం అంత సులభంగా ఏమీ సాగలేదు. మొదట్లో 'సలామ్ వెంకీ' లాంటి సినిమాల్లో చిన్న చిన్న పాత్రలు చేస్తూ తన అదృష్టాన్ని పరీక్షించుకుంది. అయితే అమెజాన్ ప్రైమ్ వీడియోలో వచ్చిన 'బిగ్ గర్ల్స్ డోంట్ క్రై' సిరీస్ ఆమె కెరీర్‌ను మలుపు తిప్పింది. ఇక ఆ తర్వాత రొమాంటిక్ సినిమాల స్పెషలిస్ట్ మోహిత్ సూరి దర్శకత్వంలో వచ్చిన 'సైయారా' ఆమెకు విపరీతమైన పాపులారిటీని తెచ్చిపెట్టింది. కేవలం గ్లామర్ మాత్రమే కాదు, నటనలోనూ మంచి ఫ్యూచర్ ఉన్న నటిగా ఆమె పేరు తెచ్చుకుంది. ఇప్పుడు ఈ లేటెస్ట్ ఫోటోషూట్‌తో తన గ్లామర్ డోస్‌ను కూడా పెంచేసింది. ఇన్‌స్టాగ్రామ్‌లో అనీత్ పోస్ట్ చేసిన ఈ బ్లాక్ సూట్ ఫోటోలు ఇప్పుడు ట్రెండింగ్‌లో ఉన్నాయి. ఆ ఫోటోలకు వస్తున్న లైకులు, షేర్లు చూస్తుంటే ఆమె క్రేజ్ ఏ రేంజ్‌లో ఉందో అర్థమవుతోంది. ఇక నటనతో పాటు తన పర్సనాలిటీని, డ్రెస్సింగ్ సెన్స్‌ను కూడా మెరుగు పరుచుకుంటూ ముందుకు సాగుతున్న అనీత్‌పై ఇప్పుడు మేకర్ల దృష్టి పడింది. ఇక మరిన్ని భారీ ప్రాజెక్టులు ఆమె చేతికి వచ్చే అవకాశం ఉందని ఇండస్ట్రీ టాక్. ఈ లేడీ బాస్ లుక్ చూశాక, రాబోయే సినిమాల్లో ఆమె ఎలాంటి పాత్రలు చేయబో తోందో



## టాప్ ప్లేస్ లో సంజయ్.. ఇది మామూలు రికార్డు కాదేమో!

భారతీయ సినీ చరిత్రలో ఒకప్పుడు రూ.100 కోట్ల క్లబ్ చేరడం అంటే గొప్ప విజయంగా భావించేవారు. అమీర్ ఖాన్ నటించిన గజినితో ట్రెండ్ మొదలై చాలా కాలం కొనసాగింది. అయితే రాజమౌళి తెరకెక్కించిన బాహుబలి 2 తర్వాత ఇండియన్ బాక్సాఫీస్ లెక్కలు పూర్తిగా మారిపోయాయి. రూ.1000 కోట్ల క్లబ్ అనే మైల్ స్టోన్ ఏర్పడి, ప్రపంచానికి ఇండియన్ సినిమాల స్థాయి చాటి చెప్పింది. ప్రస్తుతం ఆ రూ.1000 కోట్ల క్లబ్ లో పలు సినిమాలు చేరుతున్నాయి. ఈ నేపథ్యంలో ఒక ఆసక్తికరమైన విషయం వెలుగులోకి వచ్చింది. ఆ క్లబ్ లో అత్యధిక సార్లు భాగమైన నటుడు ఎవరో తెలుసా? సీనియర్ యాక్టర్ సంజయ్ దత్. హీరోగా మాత్రమే కాకుండా విలన్, సహాయ పాత్రలు, గెస్ట్ రోల్స్ తో ఆయన సాధించిన ఆ ఘనత విశేషంగా నిలిచింది. ఇటీవల విడుదలైన భారీ సినిమాల్లో సంజయ్ దత్ కీలక పాత్రలు పోషిస్తూ వరుస విజయాలు అందుకుంటున్నారు. ముఖ్యంగా కేజీఎఫ్: చాప్టర్ 2 సినిమాలో అధీర పాత్రతో ఆయన మొదటిసారి రూ.1000 కోట్ల క్లబ్ లో అడుగుపెట్టారు. ఆ రోల్ లో ఆయన యాక్టింగ్ విపరీతంగా ఆకట్టుకుంది. లంగ్ క్యాన్సర్ తో పోరాడుతున్న సమయంలో కూడా డబ్బింగ్ పూర్తి చేయడం ఆయన డెడికేషన్ ను చూపించింది. తర్వాత షారుక్ ఖాన్ నటించిన జవాన్ సినిమాలో చిన్న పాత్రలో కనిపించినప్పటికీ, సంజయ్ దత్ తన స్క్రీన్ ప్రెజెన్స్ తో గుర్తింపు పొందారు. కొద్దిసేపు మాత్రమే కనిపించినా.. కథలో మంచి ప్రభావం చూపించారు. ఇక రణవీర్ సింగ్ ప్రధాన పాత్రలో వచ్చిన ధురంధర్ సిరీస్ సినిమాలు సంజయ్ దత్ కెరీర్ లో మరో మైలురాయిగా నిలిచాయి. ఆ రెండు భాగాల్లోనూ ఆయన అస్లాం చౌదరి అనే ఎన్ కౌంటర్ స్పెషలిస్ట్ పాత్రలో కనిపించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ గా ఆయన యాక్టింగ్ సినిమాల విజయానికి ప్రధాన బలంగా మారింది. ఆ రెండు సినిమాలు కూడా రూ.1000 కోట్ల మార్క్ ను దాటడంతో, సంజయ్ దత్ నాలుగు సార్లు ఆ క్లబ్ లో చోటు సంపాదించారు. ఈ నేపథ్యంలో సంజయ్ దత్ సాధించిన ఘనత ప్రత్యేకంగా నిలుస్తోంది. ప్రస్తుతం రూ.1000 కోట్ల క్లబ్ లో ఉన్న సినిమాల్లో దాదాపు 40 శాతం చిత్రాల్లో ఆయన భాగమవడం విశేషం. హీరోలు కాకుండా ఒక నటుడు ఈ రేంజ్ లో ప్రభావం చూపడం అరుదైన విషయం. ఇక ఆ జాబితాలో దీపికా పదుకొణె మూడు సినిమాలతో రెండో స్థానంలో నిలిచారు. అలాగే ప్రభాస్, షారుక్ ఖాన్, రణవీర్ సింగ్ వంటి స్టార్ హీరోలు కూడా రెండేసి రూ.1000 కోట్ల సినిమాలతో కొనసాగుతున్నారు. సంజయ్ కూడా వారి సరసన ఉండగా.. ధురంధర్ సిరీస్ చిత్రాలతో టాప్ ప్లేస్ సంపాదించుకున్నారు.

## చీరకట్టులో గ్లామర్ డోస్ పెంచేసిన ప్రభాస్ బ్యూటీ!






బాలీవుడ్ సెన్సేషన్, నేషనల్ క్రష్ త్రిప్తి డిమ్రి తన అంద చందాలతో మరోసారి ఇంటర్నెట్‌ను ఊపేస్తోంది. తాజాగా తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఇవి పాత జ్ఞాపకాలుగా మారకముందే అప్‌లోడ్ చేస్తున్నాను అంటూ షేర్ చేసిన చీరకట్టు ఫోటోలు ఇప్పుడు వైరల్‌గా మారాయి. సంప్రదాయబద్ధమైన లుక్‌లో కనిపిస్తూనే, తనదైన స్టైల్‌లో కుర్రాళ్ల హార్ట్ బీట్ పెంచేస్తోంది ఈ భామ. 'యానిమల్' సినిమాతో ఓవర్‌నైట్ స్టార్‌గా మారిన ఈ బ్యూటీ, ఇప్పుడు తన గ్లామర్‌తో సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. త్రిప్తి సక్సెస్ జర్నీ: త్రిప్తి డిమ్రి సినీ ప్రయాణం 2017లో 'పోస్టర్ బాయ్' చిత్రంతో మొదలైంది. ఆ తర్వాత వచ్చిన రొమాంటిక్ డ్రామా 'లైలా మజ్ను'లో తన నటనతో విమర్శకుల ప్రశంసలు అందుకుంది. కేవలం అందానికే పరిమితం కాకుండా, ప్రతిభావంతురాలైన నటిగా గుర్తింపు తెచ్చుకుంది.ఇక 2021లో ఫోర్బ్స్ ఆసియా '30 అండర్ 30' జాబితాలో చోటు సంపాదించుకోవడం ఆమె కెరీర్‌లో ఒక పెద్ద మైలురాయి. ఇక కష్టపడి పైకి వచ్చిన త్రిప్తి, ఇప్పుడు బాలీవుడ్‌లో మోస్ట్ వాంటెడ్ హీరోయిన్లలో ఒకరిగా నిలిచింది. ఆమె ఎంపిక చేసుకునే కథలు, నటనలోని వైవిధ్యం ఫాన్స్ ను అలరిస్తున్నాయి. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న లేటెస్ట్ ఫోటోషూట్: సినిమాలతో ఎంత బిజీగా ఉన్నా, సోషల్ మీడియాలో తన అభిమానులను పలకరించడం త్రిప్తి మర్చిపోదు. తాజాగా ఆమె పోస్ట్ చేసిన చీరకట్టు ఫోటోలు ఇప్పుడు టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారాయి. ఫ్యాషన్ డ్రెస్ లో ఎంత బోల్డ్‌గా కనిపిస్తుందో, చీరలో అంతటి హొయలు ఒలికిస్తూ కుందనపు బొమ్మలా మెరిసిపోతోంది. ఇక ఈ ఫోటోలు చూసిన నెటిజన్లు స్టన్నింగ్ బ్యూటీ అంటూ కామెంట్లతో ముంచెత్తుతున్నారు. పాత జ్ఞాపకాలుగా మారకముందే తన అందాలను ఫ్యాన్స్‌కు షేర్ చేసి, మరోసారి అందరి దృష్టిని తనవైపు తిప్పుకుంది ఈ స్పిరిట్ బ్యూటీ. ప్రభాస్ 'స్పిరిట్'లో త్రిప్తి: రెబల్ స్టార్ ప్రభాస్, సంచలన దర్శకుడు సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్‌లో వస్తున్న 'స్పిరిట్' సినిమాపై అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. ఈ భారీ ప్రాజెక్ట్‌లో త్రిప్తి డిమ్రి హీరోయిన్‌గా నటిస్తుండటం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. సందీప్ రెడ్డి వంగా సినిమాలంటేనే హీరో-హీరోయిన్ల మధ్య ఘాటు రొమాన్స్, బోల్డ్ సీన్స్ మరియు ఇంటెన్స్ లిప్ కిస్సులు ఉంటాయని ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఇక 'యానిమల్'లో తన గ్లామర్‌తో



## కాంతార మూడో పార్ట్ ఉంటుందా? అసలేం జరుగుతోంది?






సంచలన విజయాన్ని నమోదు చేసిన కాంతార పేరు వినగానే ప్రేక్షకులకు బాక్సాఫీస్ రికార్డులు దాదాపు అందరికీ గుర్తుకొస్తాయి. చిన్న సినిమాగా 2022లో విడుదలైన ఆ చిత్రం భారీ విజయాన్ని అందుకుని దేశవ్యాప్తంగా గుర్తింపు పొందింది. హీరోగా నటించిన రిషబ్ శెట్టి.. దర్శకత్వం వహించిన ఆ మూవీ దాదాపు రూ.400 కోట్లకు పైగా వసూళ్లు సాధించి ఒక్కసారిగా అందరినీ ఆశ్చర్యపరిచింది. ఆ విజయాన్ని కొనసాగిస్తూ ప్రీక్వెల్ గా వచ్చిన కాంతార: చాప్టర్ 1 (కాంతార 2) కూడా ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఆ చిత్రం కాంతారకు మించి భారీ స్థాయిలో కలెక్షన్లు సాధించి రూ.850 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లు నమోదు చేసినట్లు తెలుస్తోంది. దీంతో కాంతార సిరీస్ కు మంచి క్రేజ్ ఏర్పడింది. ఇక ఇప్పుడు ప్రేక్షకులందరూ కాంతార మూడో పార్ట్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే పార్ట్ 3 వస్తుందా లేదా అనే సందేహాలు గత కొంతకాలంగా వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో గత ఏడాది డిసెంబర్ లో రిషబ్ శెట్టి తన చిత్ర బృందంతో కలిసి మంగళూరుకు వెళ్లి హరకె నేమోత్సవంలో పాల్గొన్నారు. అక్కడే దైవాన్ని ప్రార్థిస్తూ తదుపరి భాగం గురించి సంకేతం కోరినట్లు సమాచారం. ఆ సమయంలో దైవం నుంచి పాజిటివ్ సిగ్నల్ లభించిందని, ముందుకు సాగాలని సూచన వచ్చినట్టు ప్రచారం జరిగింది. దీంతో పార్ట్ 3పై ఆశలు మరింత పెరిగాయి. దైవం ఆశీర్వాదం లభించిందనే నమ్మకంతో రిషబ్ శెట్టి.నిర్మాత విజయ్ కిరగందూర్ ఆనందంగా తిరిగి వెళ్లినట్లు తెలుస్తోంది. దీంతో కాంతార మూవీ మూడో పార్ట్ తప్పకుండా వస్తుందనే అభిప్రాయం ఏర్పడింది. అయితే తాజా పరిణామాలు ఆ ప్రాజెక్టుపై మరోసారి సందేహాలను రేకెత్తిస్తున్నాయి. ప్రస్తుతం సోషల్ మీడియాలో, సినీ వర్గాల్లో వస్తున్న సమాచారం ప్రకారం పార్ట్ 3పై ఇంకా స్పష్టత లేదని టాక్ వినిపిస్తోంది. రిషబ్ శెట్టి వరుస విజయాలతో తన మార్కెట్ పెంచుకుంటున్న నేపథ్యంలో తన భవిష్యత్ ప్రాజెక్టులపై మరింత జాగ్రత్తగా వ్యవహరిస్తున్నారని తెలుస్తోంది. ముఖ్యంగా తన తదుపరి సినిమాల్లో తన భార్యను సహ నిర్మాతగా తీసుకోవాలని ప్లాన్ చేస్తున్నారనే వార్తలు వస్తున్నాయి. ఇదే విషయమే ఇప్పుడు కాంతార మూడో పార్ట్ ఆలస్యానికి కారణమవుతుందనే చర్చ జరుగుతోంది. కాంతార సిరీస్ చిత్రాలను హోంబలే ఫిల్మ్స్ బ్యానర్ పై విజయ్ కిరగందూర్ నిర్మించిన సంగతి తెలిసిందే. పార్ట్ 3 కూడా అదే బ్యానర్ లో నిర్మితమవుతుందని ముందుగా వార్తలు వచ్చాయి. రిషబ్ శెట్టితో అగ్రిమెంట్ కూడా పూర్తయ్యిందని సమాచారం. అయితే రిషబ్ శెట్టి తన భార్యను సహ నిర్మాతగా చేర్చాలనే ఆలోచనతో ఉన్నారని, దీనిపై హోంబలే ఫిల్మ్స్ ఇంకా నిర్ణయం తీసుకోలేదని ప్రచారం సాగుతోంది. ఆ అంశంపై ఇరు వర్గాల మధ్య చర్చలు కొనసాగుతున్నాయని, ఇంకా తుది నిర్ణయం వెలువడలేదని తెలుస్తోంది. మరేం జరుగుతుందో వేచి చూడాలి.



PRINTER,PUBLISHER AND OWNED BY M. A. NAVEEN KUMAR AND PRINTED AT M /S VANAMALI PUBLICATIONS , # 2-5-B , Revenue Ward No :2, Rudrampeta, Anantapur Rural & Mandal, Anantapur -515004, Ananthapuramu District, Andhra Pradesh PUBLISHED AT D. No 1-493 B, INDIRA GANDHI NAGAR , Anantapur -515001, Ananthapuramu District, Andhra Pradesh Editor : M. A .NAVEEN KUMAR Email : kumarmanaveen @gmail.com cell: 8919517176